వాసుల్ గత వారం రోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-5-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 119 పేజీలు: 8+4 వెల: 6.50

భారత్‌లో ఇక ప్లాస్టిక్ కరెన్సీ!

5లో

అన్ని అత్యవసర సేవలకు ఒకే నంబర్..112

సిద్ధరామయ్య రాజీనామాకు గవర్నర్ ఆమోదం

5లో

ఢిల్లీకి మారిన కర్ణాటక రాజకీయం

1 లేదా 4న కొత్త సిఎంగా డికె ప్రమాణం

తీర్పులపై జాప్యం చేయొద్దు

రిజర్వ్ చేసిన కేసులపై 3 నెలల్లో వెలువరించాలి

బెయిలు ఉత్తర్వులపై అదే రోజు నిర్ణయించాలి

హైకోర్టులకు సుప్రీం మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, మే 29: సకాలంలో న్యాయం జరిగేలా చూడటానికి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం వేగవంతమైన విచారణ పొందే ప్రాథమిక హక్కును పరిరక్షించడానికి ఒక ముఖ్యమైన చర్యగా, తీర్పు కోసం రిజర్వ్ చేసిన మూడు నెలల్లోగా తీర్పులను వెలువరించాలని అన్ని హైకోర్టులను ఆదేశిస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం సమగ్రమైన, తప్పనిసరి మార్గదర్శకాలను జారీ చేసింది. తీర్పులు వెలువరించడంలో ఆలస్యాన్ని అరికట్టడానికి అన్నిహైకోర్టులకు ఈ తప్పనిసరి ఆదేశాలను జారీ చేయడా >>2

గోదావరిని కాపాడుదాం

కాలుష్యరహిత గోదావరి పుష్కర నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక

6 జిల్లాల్లో 262 పుష్కర పంచాయతీల గుర్తింపు

పిసిబి నిధులు రూ.100 కోట్లు కూడా

గోదావరి శుద్ధికే వినియోగం: డి.సిఎం పవన్

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఏపీ డీసీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'స్వచ్ఛగోదావరి -పవిత్ర పుష్కరాలు' పేరిట రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. పుష్కరాల నిర్వహణ నిమిత్తం ఆరు జిల్లాల పరిధిలో గుర్తించిన 262 పంచాయతీలను మురుగు రహితంగా తీర్చిదిద్దడంతోపాటు గోదావరి నదిలో కాలుష్య కారక వ్యర్థాల విడుదలను నిలువరించేందుకు నిరంతర పర్యవేక్షణా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో మురుగు నిర్వహణతోపాటు పారిశ్రామిక కాలుష్య పర్యవేక్షణకు ఆర్టీజీఎస్ తరహా కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ బాధ్యతను ప్రధాన నదుల కాలుష్య నివారణకు ఏర్పాటుచేసిన అత్యున్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌కి అప్పగించనున్నట్టు స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాల్లో చేపట్టాల్సిన మురుగు నివారణా చర్యలపై అధికారులకు పవన్ కళ్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అందుకోసం అవసరం అయితే వీబీజీ రాంజీ, స్వచ్ఛాంధ్ర, కాలుష్య నియంత్రణ మండలి నిధులను కూడా వినియోగించుకోవాలని తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతంలోని ఆరు జిల్లాల పరిధిలో పుష్కరాల నిర్వహణ నిమిత్తం 262 పుష్కర పంచాయతీలను గుర్తించారు. వీటిని పుష్కరాల నాటికి మురుగు విడుదల రహిత పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ప్రతి రోజూ గోదావరిలో గ్రామీణ ప్రాంతాల మురుగు 8.38మిలియన్ లీటర్లు కలస్తున్నట్లు గుర్తించారు. ఈ మురుగు నిర్వహణకు అవసరమైన ప్రణాళిక సిద్ధంచేయాలని ఉపముఖ్యమంత్రి స్పష్టంచేశారు. గృహ వినియోగమురుగు నీటి నియంత్రణ, నిర్వహణ కోసం వీబీజీ రాంజీ పథకం కింద మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. బ్లాక్ వాటర్ నిర్వహణ కోసం సామాజిక ఇంకుడు >>2

ప్రత్యేక గ్రీన్ ఎనర్జీ కారిడార్

18 గిగావాట్ల విద్యుత్ ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానం

ప్రభుత్వ భవనాలపై సోలార్ పరికరాలు

'పిఎం సూర్యఘర్' పెద్దఎత్తున అమలు

విద్యుత్‌శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు

శుక్రవారం అధికారులతో విద్యుత్‌శాఖపై సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి,ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్3లో భాగంగా సుమారు రూ.22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరునెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈడ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్‌ను, అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలోమీటర్ల మేర కొత్తట్రాన్స్ మిషన్ లైన్లు వేయనున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500మెగా వాట్ల సామర్థ్యంతో 5భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు ఈ నెట్‌వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ >>2

అమరావతిలో 'నిఫ్ట్' ఏర్పాటు చేయండి

కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరిన సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వేర్వేరు ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్ కు ప్రోత్సహం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి స్పష్టం చేశారు. ఈ మేరకు సచివాలయంలో శుక్రవారం తనను కలిసిన కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో సీఎం ఈ ప్రతిపాదనలు సమర్పించారు. రాయలసీమ సహా కోస్తాంధ్ర ప్రాంతాల్లో సాగు చేస్తున్న వివిధ పంటల ద్వారా పీచు, నార, ఫైబర్ ఉత్పత్తి అవుతుందని, దీనిని వాణిజ్య స్థాయిలో విలువ జోడించేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సీఎం కోరారు. పీచు వెలికితీతతో పాటు వస్త్ర పరిశ్రమకు ఉపయోగపడే ఉద్యానవన పంటల నివేదికను సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రికి సమర్పించారు. కడప, అనంతపురం, నంద్యాల, పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి లాంటి అరటి >>2

జౌళి రంగంలోఎపి కీలకం

రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి పెంచేందుకు చర్యలు

మొత్తం రూ.11వేల కోట్ల ప్రోత్సాహకాల్లో ఎపికి అధిక భాగస్వామ్యం

ఎగుమతులు, మౌలిక వసతుల్లో పురోగతి: కేంద్ర జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్

శుక్రవారం గోశాలను పరిశీలిస్తున్నకేంద్ర చేనేత జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్

విజయవాడ, మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జౌళి రంగంలో ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని కేంద్ర చేనేత జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి కృష్ణాజిల్లా గన్నవరంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకొని అటు నుంచి నేరుగా బాపులపాడు మండలంలోని మల్లవల్లి పారిశ్రామికవాడలో ఉన్న స్పిన్ టెక్స్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమం చేనేత జౌళిమంత్రి సవిత, స్పిన్ టెక్స్ ఇండియా లిమిటెడ్ ఎండి వల్లభనేని సుధాకర్ చౌదరి మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు అనంతరం కేంద్రమంత్రి స్పిన్ టెక్స్ ప్రాంగణంలో పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి పట్టు పరిశ్రమ తదితర పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు.గోశాలలను పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండురోజుల పర్యటనకు వచ్చానని అందులో మొదటిరోజు విజయవాడలోనూ రెండవ రోజు విశాఖపట్నంలో పర్యటిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రినీ కలిసి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను ఒక జౌళిరంగ ప్రముఖ రాష్ట్రంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే విషయంపై చర్చిస్తామన్నారు. ముఖ్యంగా పత్తి (కాటన్) విషయంలో ప్రపంచవ్యాప్తంగా హెక్టారుకు 2000 కిలోల దిగుబడి వస్తుండగా, భారతదేశంలో మాత్రంసగటు 450కిలోల మాత్రమే వస్తోందన్నారు. ఈ పరిస్థితిని ఎలా మార్చాలి? విత్తనాల (సీడ్స్)విషయంలో ప్రత్యేక విధానం అవసరమా? రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి >>2

జూన్ 1 నుంచి విశాఖ జోన్

దక్షిణ మధ్య రైల్వే కుదింపు

ప్రభాతవార్త విశాఖపట్నం: దేశ రైల్వే వ్యవస్థలో తెలుగు రాష్ట్రాలకు కీలక ప్రాధాన్యం కల్పిస్తూ కేంద్ర రైల్వేశాఖ సంచలన నిర్ణయాలు తీసుకుంది. విశాఖపట్నం కేంద్రంగా కొత్త దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు జూన్ 1నుంచి శ్రీకారం చుట్టనుండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధి భారీగా కుదించబడుతోంది. ఈ మేరకు రైల్వే శాఖ అధికారికంగా కీలక ప్రతిపాదనలను ఖరారు చేసింది. ఇప్పటి వరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు కొత్తగా ఏర్పడుతున్న దక్షి ణ కోస్తా రైల్వే జోన్‌లోకి మారనున్నాయి. అలాగే వాల్తేరు డివిజన్ స్థానంలో విశాఖపట్నం డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో కొత్త జోన్ పరిధిలో మొత్తం నాలుగు డివిజన్లు ఉండనున్నాయి.ఇకపై దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్లకే పరిమితం కానుంది. జోన్ పరిధి 6,637 ట్రాక్ కిలోమీటర్ల నుంచి 3,589 ట్రాక్ కిలోమీటర్లకు తగ్గిపోనుంది. దీంతో దక్షి ణ మధ్య రైల్వే పరిపాలనలో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి.కొత్త జోన్ ఏర్పాటుతో రైల్వే డివిజన్ల సరిహద్దులు, రైళ్ల నిర్వహణ, ఆదాయం పంపకం, సిగ్నలింగ్ వ్యవస్థలలో >>2

రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు

శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు, విజయవాడకు 100 చొప్పున, మంగళగిరికి 50 బస్సులు మంజూరు

ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ ద్వారా కేటాయింపులు : కేంద్ర మంత్రి పెమ్మసాని

గుంటూరు, మే 29 ప్రభాత వార్త ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించే దిశగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఎలక్ట్రిక్ బస్సుల ప్రవేశానికి కీలక అడుగులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ, ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం పెమ్మసాని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ప్రధానమంత్రి ఎలక్ట్రిక్ బస్సు సేవ పథకం ద్వారా అందనున్న ఈ ఎలక్ట్రిక్ బస్సులకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిధులను అందిస్తున్నాయి. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని 11నగరాలకు ఈ ఎలక్ట్రిక్ >>2

నైరుతి 10 రోజులు లేటు!

జూన్ 4,5 తేదీల్లో కేరళ తీరానికి

మరో రెండు రోజులు వడగాడ్పులు

హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త: నైరుతి రుతుపవనాలు ఈ యేడాది పదిరోజులు ఆలస్యం కానున్నాయి. నైరుతి రాక ఇంకాస్త ఆలస్యం అవుతుందని తాజాగా ఐఎండి ప్రకటించింది. జూన్ 4, 5 తేదీల్లో నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని, జూన్ రెండో వారంలో అంటే జూన్ 10 నాటికి తెలంగాణను తాకనున్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాల రాక గతంలో కంటే పదిరోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. గతేడాది మే 31 నుండి జూన్ 1 మధ్య రుతుపవనాలు తెలంగాణను తాకాయి. దేశంలో నైరుతి రుతుపవనాల గమనం రెండు, మూడు రోజుల్లో మరింత ముందుకు సాగడానికి >>2

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూత

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు తీరని లోటు

గాదె వెంకటరెడ్డి (ఫైల్)

చీరాల, మే 29, ప్రభాతవార్త : మాజీ మంత్రివర్యులు, సీనియర్ రాజకీయ నాయకులు గాదె వెంకటరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. ఆయన మరణవార్త ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయవర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. గాదె వెంకటరెడ్డి (1940) ఉమ్మడి ప్రకాశంజిల్లా ఇంకొల్లు మండలం పావులూరు గ్రామంలోని సాధారణ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో >>2

ఎపి పిజి సెట్‌లో 91.55% ఉత్తీర్ణత

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ పీజీసెట్ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు 91.55 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం మన యువత కృషి, పట్టుదలకు నిదర్శనమన్నారు. ఉన్నత విద్య, పరిశోధన రంగాల్లో ప్రతివిద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఆకాంక్షించారు. పరీక్షలను విజయవంతంగా, పారదర్శకంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. వెబ్‌సైట్‌లో ర్యాంకు కార్డులు పొందవచ్చని అలానే వాట్సప్‌నంబర్ 9552300009ద్వారా కూడా పొందే వీలుందని తెలిపారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఎపి సైబర్ గార్డ్'

శుక్రవారం సైబర్ నేరాలపై పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి

సైబర్ పెట్రోలింగ్ జరగాలి

మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్‌రూంలో జీరో ఎఫ్ఐఆర్

పోలీసుశాఖ కార్యాచరణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

విజయవాడ, మే 29, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో సైబర్ నేరాల అడ్డుకట్టకు జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బ్యాంకులను అప్రమత్తంచేసి గోల్డెన్ అవర్ టైంను వినియోగించుకుని అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ కాకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకులూ సహరించాలన్నారు. సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని, అవగాహనా కార్యక్రమాలు పెంచాలని సీఎం సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ తరహాలోనే సైబర్ పెట్రోలింగ్ జరగాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా చూడాలని సీఎం సూచించారు. నేరం జరిగిన తరువాత ఫిర్యాదు రావడం, పోలీసులు విచారణ జరపడం కంటే అసలు నేరమే జరిగే అవకాశం లేకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులను టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న నేరాలపట్ల వారికి >>2

పెట్టుబడుల ఆకర్షణలో తమిళనాడుకు ఎపి పోటీ

మంత్రి లోకేష్

విజయవాడ మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ కచ్చితంగా తమిళనాడుకు ఆరోగ్యకరమైన పోటీ ఇస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పెట్టుబడిదారులను ఉద్దేశించి తమిళనాడు పరిశ్రమలశాఖ మంత్రి కీర్తన మాట్లాడిన వీడియోను ట్యాగ్ చేశారు. పెట్టుబడులను రాబట్టడంలో చొరవ చూపుతున్న మిమ్మల్ని అభినందిస్తున్నా. ప్రతి మంత్రి తమ రాష్ట్రాన్ని మార్కెటింగ్ చేసుకోవడంపై దృష్టి పెట్టాలి. పెట్టుబడిదారులతో చర్చలు జరపడం, ఉపాధి కల్పించే వారిలో >>2

సీఎం చంద్రబాబును కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్‌ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవెల్యూషన్ సీ4ఐఆర్ అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. సీ4ఐఆర్ ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కోవరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై సీ4ఐఆర్ అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సీ4ఐఆర్ కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో సీ4ఐఆర్ పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని సీ4ఐఆర్‌కు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక గ్రీన్‌ఎనర్జీ కారిడార్

>> మౌలిక సదు పాయాలు పెరిగితే ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో భాగంగా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధి కారులతో చర్చించారు. అలాగే ప్రభుత్వ భవనాల సొలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సొలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠ శాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పా రు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లల్లో గుర్తిం చినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన ప్రవాహ్ సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్-మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48శాతం నుంచి 16.77శాతానికి విద్యుత్ వినియోగంపెరిగిందని అధికారులు చెప్పారు.

రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

శుక్రవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల

రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల భేటీ

విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీతో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భేటీ అయ్యారు. కర్ణాటకలో త్వరలో రాజ్యసభ ఎన్నికలు జరుగనున్నాయి.ఇలాంటి సమయంలో ఆమె పార్టీ అగ్రనాయకుడితో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఈ భేటీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉన్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ సీటును షర్మిల కోరుతున్నట్లు మీడియాలో ప్రచారం సాగుతోంది.

వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన సమయంలో షర్మిలకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాజ్యసభ సీటును హామీ ఇచ్చిందని తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాట కలో రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో, ఏపీలో పార్టీని బలోపేతం చేయడానికి, రాజ్య సభలో కాంగ్రెస్ తరఫున ఏపీ గొంతును విని పించడానికి తనకు రాజ్యసభ సీటును ఇవ్వాలని ఆమె కోరుతున్నారని తెలుస్తోంది.

అమరావతిలో 'నిఫ్ట్' ఏర్పాటు చేయండి

>> పండించే జిల్లాలలో పోస్ట్‌హార్వెస్ట్ విలువ ఆధారిత ప్రక్రియగా అరటి కాండం పీచు వెలికితీత కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యాన శాఖ సమన్వయంతో స్వయం సహాయక సంఘాల కోసం క్లస్టర్ ఆధారిత మెకానికల్ డెకోర్టికేటర్ యూనిట్లను ప్రోత్సహించేలా సహకారం అందించాలని సీఎం కోరారు. ప్రస్తుతం ఏపీలో 1,29,931 హెక్టార్లలో అరటి సాగవుతోందనీ. పంట కోత తర్వాత కాండం పూర్తిగా వృథాగా పోకుండా. సెల్యులోజిక్ పీచు ద్వారా పర్యావరణ అనుకూల ఫైబర్ తయారు అవుతుందనివివరించారు. వస్త్ర పరిశ్రమలో జనపనారతో సమానంగా ఇది ఉపకరిస్తుందని తెలిపారు. హస్తకళలు, జియో టెక్స్‌టైల్స్, ప్రత్యేక పేపర్, ఎగుమతి రకం దుస్తుల తయారీకి వనరుల లభ్యత ఉందని వివరించారు. వస్త్ర పరిశ్రమతో పీపీపీ భాగస్వామ్యాల ద్వారా వెదురుకు సంబంధించిన మెకానికల్ ఫైబర్ ప్రాసెసింగ్ యూనిట్లనుఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. తద్వారా గిరిజన, మెట్ట ప్రాంత రైతులకు 30 ఏళ్ల పాటు నిరంతర ఆదాయం లభిస్తుందనీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

కుప్పంలో పీఎం మిత్రా పార్కు,అమరావతిలో నిఫ్ట్ ఏర్పా టుకు సహకారం: ఏపీతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వస్త్ర పరిశ్రమ క్లస్టర్లకు సమీపంలో ఉన్న కుప్పంలో పీఎం మిత్రా పార్కును ఏర్పాటు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. 35 వేల పవర్ లూమ్ లు, 100కు పైగా స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయని తెలిపారు. ఫైబర్ టు ఫ్యాషన్ కు అనుకూలించేలా ఈ పీఎం మిత్రా పార్కు 2.0 ఏర్పాటు చేయాలని కోరారు. అమరావతిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి అవసరమైన రూ.280 కోట్ల నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. నిఫ్ట్ కోసం అమరావతిలో 10 ఎకరాల భూమిని కేటాయించినట్టు వివరించారు. అలాగే ఏపీలోని వివిధ వస్త్ర పరిశ్రమ క్లస్టర్లలో ఇంటిగ్రేటెడ్ వెట్ ప్రాసెసింగ్ పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పార్కుల ద్వారా ఎండ్ టూ ఎండ్ ప్రాసెసింగ్ పెరిగి రవాణా ఖర్చులు తగ్గుతాయని వివరించారు. నేషనల్ న్యూ ఏజ్ ఫైబర్ మిషన్ కింద ఏపీని ప్రాధాన్యతా రాష్ట్రంగా గుర్తించాలని కోరారు. తద్వారా అరటి పీచు లాంటి ఫైబర్ కు విలువ జోడించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. వివిధ చేనేత క్లస్టర్లలో అరటి ఫైబర్ తో బ్లెండ్ చేసిన నూలు వినియోగించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద మంగళగిరి లో 22.36 కోట్ల తో చేనేత పార్కు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు కోరారు.

అలాగే అమరావతిలో చేనేత హస్త కళల మ్యూజియం ఏర్పాటుకు సహకారం ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఏపీకి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

శుక్రవారం సీఎం చంద్రబాబుతో భేటీ అయిన కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్

గోదావరిని కాపాడుదాం

>> గుంతల తరహా నిర్మాణాలు, ఇండివిడ్యువల్ హౌస్ హోల్డ్ ట్విన్ పిట్స్ చేపట్టాలని తెలిపారు. మున్సిపాలిటీలు, పారిశ్రామిక, గ్రామీణ ప్రాంతాలతో పాటు గోదావరి నదిలో కలుపుతున్న ఆక్వా కాలుష్యం ప్రమాదకర స్థితికి చేరినట్టు పీసీబీ అధికారుల పరిశీలనలో తేలింది. ఆరు జిల్లాల పరిధిలోని మున్సిపాలిటీల నుంచి సుమారు రోజుకి 104మిలియన్ లీటర్ల మురుగునీరు జీవ నదిని కలుషితం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజు మరో 8.38 మిలియన్ లీటర్ల మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు కూడా పెద్ద ఎత్తున నదిలో కలిపేస్తున్నారు. అందులో ఒక్క ఆంధ్రపేపర్ మిల్స్ నుంచే రోజుకి 32మిలియన్ లీటర్ల వరకు వ్యర్థాలు విడుదల అవుతున్నాయి. కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి నిత్యం విడుదల అవుతున్న 13.24 మిలియన్ లీటర్ల ఆక్వా కాలుష్యం వీటికి అదనం. ప్రజారోగ్యం, భద్రత దృష్ట్యా గోదావరి జలాలను కలుషితం చేస్తున్న మురుగు, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాల రూపంలో వెదజల్లే కాలుష్య నివారణకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం కార్పోరేషన్ నుంచి రోజుకి 75 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుండగా అందులో 50 మిలియన్ లీటర్లు నేరుగా గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నారు. తణుకు మున్సిపాలిటీల నుంచి రోజుకి సుమారు 11.1 మిలియన్ లీటర్లు, భీమవరం నుంచి 14 మిలియన్ లీటర్లు, నరసాపురం నుంచి 8.5 మిలియన్ లీటర్లు, కొవ్వూరు నుంచి 6 మిలియన్ లీటర్ల వ్యర్థ జలాలు యనమదుర్రు, గోస్తనీ తదితర డ్రెయిన్ల ద్వారా గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఇతర మున్సిపాలిటీల నుంచి కూడా గోదావరి నదిలోకి నిత్యం మురుగునీటి విడుదల కొనసాగుతోంది. పట్టణ ప్రాంతాల నుంచి విడుదలయ్యే మురుగునీటిని శుద్ధి చేసిన అనంతరం మాత్రమే గోదావరిలోకి విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారు. ఇందుకోసం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే గోదావరి కాలుష్య నియంత్రణ నిమిత్తం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా మంజూరు చేసిన రూ. 100 కోట్ల నిధులతోపాటు అవసరం అయితే స్వచ్ఛాంధ్ర నిధులు కూడా వినియోగించుకుంటూ దశల వారి ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై దశలవారీ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని గోదావరి పరివాహక మున్సిపాలిటీలన్నింటిలో ఆదేశాలు జారీచేశారు. కంట్రోల్ రూంలో ప్రాంతాలవారీగా స్క్రీన్లు ఏర్పాటు చేసి, వాటిని సీసీ కెమెరాలతో అనుసంధానించాలని తెలిపారు. ఎక్కడెక్కడ మురుగు శుద్ధిచేస్తున్నారు. ఎక్కడైనా నేరుగా గోదావరి నదిలోకి మురుగుని వదులుతున్నారా తెలుసుకుని, ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇచ్చేవ్యవస్థలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్రానికి 750 ఎలక్ట్రిక్ బస్సులు

>> బస్సులు మంజూరయ్యాయి.మొత్తం వెరసి 750 బస్సులను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురాబోతున్నారు. ఈ సమీక్షలో ఎలక్ట్రిక్ బస్సుల వివరాలు, మౌలిక వసతుల ఏర్పాటు, ఛార్జింగ్ స్టేషన్లు, విద్యుత్ సరఫరా అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ఈ ఎలక్ట్రిక్ బస్సులు ఉపయోగపడనున్నాయని అధికారులు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా బస్సుల నిర్వహణకు అవసరమైన డిపోలు, ఛార్జింగ్ మౌలిక వసతులు, విద్యుత్ లోడ్ సామర్థ్యంపై ట్రాన్స్కో అధికారులు వివరాలు సమర్పించారు. త్వరితగతిన అన్ని ప్రక్రియలు పూర్తి చేసి, 2026 ఏడాది చివరికల్లా ఈ బస్సులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను పెమ్మసాని చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ బస్సులకుగానూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించబోవు నిధులలో గుంటూరుకు సంబంధించిన సివిల్ వర్క్ లకు రూ. 16.3 కోట్లు, ఎలక్ట్రికల్ కు సంబంధించి రూ. 11.19 కోట్లు వెరసి గుంటూరుకు రూ. 27.49 కోట్లు, మంగళగిరికి కేటాయించిన బస్సులలో సివిల్ వర్కులకు రూ. 9.24 కోట్లు, అలాగే ఎలక్ట్రికల్ వరకులకుగానూ రూ. 7.01 కోట్లు వెరసి రూ. 10.98 కోట్లు నిధులు అందనున్నాయి. విశాఖపట్నం , విజయవాడల,గుంటూరు, నెల్లూరు నగరాలకు 100 చొప్పున. కర్నూలు, కాకినాడ, రాజమహేంద్రవరం, కడప, అమరావతి, తిరుపతి, అనంతపురం పట్టణాలకు 50 చొప్పున మొత్తం 750 బస్సులు మంజూరు అయ్యాయి. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్ మురళీకృష్ణ యాదవ్ , ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వి రవివర్మ , చీఫ్ ఇంజనీర్ వెంకటరమణ, గుంటూరు ఎలక్ట్రికల్ ఎస్ఈ రమేష్ , ఏపీ ట్రాన్స్‌కో ఎస్ ఈ సి.హెచ్.ఎన్. వెంకట్రావు , ఏపీసీపీడీసీఎల్ ఎస్ ఈ ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల అడ్డుకట్టకు 'ఏపి సైబర్ గార్డ్'

>> అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు తీసుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షి ంచారు. 6 పిల్లర్ రెస్పాన్స్ టీమ్స్‌తో వివిధ రకాల సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు తాము సిద్ధం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 రీజనల్ హబ్‌లు : ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ "సైబర్ నేరాలను అరికట్టేందుకు సిక్స్ పిల్లర్ వ్యవస్థలతో ఏపీ సైబర్ గార్డ్ అనే సమగ్ర సైబర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. 6 పిల్లర్ సైబర్ భద్రతా వ్యవస్థలో సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్ బోర్డ్, టెక్నాలజీ ఏఐ, కెపాసిటీ బిల్డింగ్, 3టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. 6 పిల్లర్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఒక సైబర్ వార్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్‌లో ఇప్పటికే భవనాన్ని ఎంపిక చేశాం. 1930 హెల్ప్‌లైన్‌తో సమగ్ర డ్యాష్‌బోర్డ్ తీసుకువస్తున్నాం. ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో బ్యాంకును సంప్రదించి నిందితుని అకౌంట్లో డబ్బులు ఫ్రీజ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాలపై టెక్నాలజీ ఏఐ ఉపయోగించుకునేందుకు ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి మూల్‌హంటర్ ఏఐ అమలు దిశగా చర్యలు తీసుకువస్తున్నామన్నారు. కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా ఏడాది కాలంలో 500 మంది పోలీసు అధికారులకు సైబర్ క్రైంపై ట్రైనింగ్ ఇస్తాం. 3 టైర్ ఆర్కిటెక్చర్ ద్వారా 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లతో పాటు 4 చోట్ల రీజనల్ హబ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులు ఇచ్చిన సమాచారంపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సైబర్ నేరాల రహిత రాష్ట్రంగా మార్చాలి. దీని కోసం అన్ని బ్యాంకర్లు,పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు విషయంలో విద్యావంతులు సైతం మోసపోతున్నారని డిజిటల్ అరెస్టులేదనే విషయాన్ని ప్రజల్లో నాటుకుపోయేలా చేయాలి. డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్ల అరెస్టు తీరాలన్నారు.

సచివాలయంలో జరిగిన సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జౌళి రంగంలో ఏపి కీలకం

>> అత్యధికంగా ఎలా పెంచాలి? అనే అంశాలపై చర్చించామన్నారు. ఆం ధ్రప్రదేశ్ చేనేత రంగానికి ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇటీవల ఒక క్లస్టర్‌ను తాము ఆమోదిం చామన్నారు. మరో క్లస్టర్‌ను కూడా అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటివరకు చేనేత రంగానికి పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్, ఇకపై జౌళి రంగంలో కూడా ప్రముఖ కేంద్రంగా ఎదగాలన్నది తమ లక్ష్యమన్నారు. ముఖ్యంగా సాంకేతిక పరంగా జౌళి రంగం ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. రేపు తాను విశాఖపట్నంలో గ్లాస్ ఫైబర్ యూనిట్‌ను ప్రారంభించబోతున్నానన్నారు. గ్లాస్ ఫైబర్, కార్బన్ ఫైబర్, గ్రాఫీన్ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం జౌళి రంగానికి రూ.10,860 కోట్ల పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) ప్రకటించిందన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ వాటా పొందాలని ముఖ్యమంత్రినీ కోరబోతున్నామన్నారు. మొత్తం రూ.11 వేల కోట్ల ప్రోత్సాహకాల్లో రాష్ట్రం అధిక భాగస్వామ్యం పొందడం అవసరమన్నారు. ఈ విషయాన్ని చెప్పేందుకే తాను వచ్చానని. ఇంకా కొన్ని చిన్న చిన్న అంశాలపై కూడా చర్చిస్తామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో ప్రజల్లో ఆశను నింపారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి ఆగిపోయిందనీ, మోదీజీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిని కొనసాగించిందన్నారు. మోదీజీ 2047 లక్ష్యంగా పని చేస్తున్నారనీ. అనాటికి భారత్ ప్రపంచంలో అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలుస్తుందనే నమ్మకం తనకు ఉందన్నారు.

తదుపరి స్పిన్టెక్స్ పరిశ్రమ ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కలు నాటి, పుంగనూరు ఆవులను, దూడలను ఎంతో ఆప్యాయంగా నిమురుతూ ప్రతి ఇంట్లోనూ చిన్న పాటి పరిమాణంలో ఉన్న ఇటువంటి పుంగనూరు ఆవులను పెంచుకోవాలన్నారు. అనంతరం పుంగనూరు ఎద్దులను, ఒంగోలు గిత్తలను పరిశీలించారు. తదనంతరం కేంద్ర మంత్రి ప్రాంగణంలోని జౌళి పరిశ్రమ యూనిట్ సందర్శించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రిని అనుసరించి రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కేంద్ర సిల్క్ బోర్డ్ సభ్య కార్యదర్శి సిఈఓశివకుమార్, డైరెక్టర్ గిరీష , కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి నీరజ్ కుమార్, కేంద్ర జౌళి కార్పొరేషన్ గుంటూరు డివిజనల్ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ ధనశేఖరన్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, సాయిప్రసాద్, డిఐసి జిఎం వెంకటరావు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జ్యోతి, డి ఎల్ డి ఓ సునీత శర్మ , డిఎల్ పి ఓ సంపత్ కుమారి, గన్నవరం డిఎస్పి శ్రీనివాస్, స్పెంటెక్స్ డైరెక్టర్ రవికుమార్, స్పిన్నింగ్ మిల్ అసోసియేషన్ మాజీ చైర్మన్ పున్నయ్య చౌదరి తదితర అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

తీర్పులపై జాప్యం చేయొద్దు

>> నికి సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను ఉపయోగించుకుంది. జార్ఖండ్ హైకోర్టు క్రిమినల్ అప్పీళ్లలో తీర్పులు వెలువరించడంలో చూపుతున్న విపరీతమైన ఆలస్యానికి సంబంధించిన రిట్ పిటిషన్‌పై విచారణ జరుపుతున్నప్పుడు, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ విపిన్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేసింది. రిజర్వ్ చేసిన తీర్పులను వెలువరించడంలో ఆలస్యం వ్యాజ్యదారులకు, ముఖ్యంగా వ్యక్తిగత స్వేచ్ఛ ప్రమాదంలో ఉన్నవారికి నష్టం కలిగిస్తుందని కోర్టు నొక్కి చెప్పింది. ఒక విషయాన్ని తీర్పు కోసం రిజర్వ్ చేసిన తర్వాత, హైకోర్టు రిజర్వేషన్ తేదీ నుండి మూడు నెలలలోపు తీర్పును వెలువరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

తమిళనాడుకు ఎపి పోటీ

>> నమ్మకాన్ని పెంపొందించడం చాలా అవసరం దేశ అభివృద్ధిని వేగవంతం చేయడంలో రాష్ట్రాలు చొరవ చూపడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ కూడా ప్రోత్సహిస్తారు అని లోకేశ్ పేర్కొన్నారు. లోకేశ్ పోస్టుకు కీర్తన స్పందించారు. తమిళనాడు ప్రజలకు ముఖ్యంగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న యువతకు అవకాశాలు కల్పించడానికి చిత్తశుద్ధి వినయం పట్టుదలతో కష్టపడి పనిచేస్తూనే ఉంటాను అని పేర్కొన్నారు.

నైరుతి పది రోజులు లేటు

>> పరిస్థితులు పూర్తిగా అనుకూలంగా ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, లక్షద్వీప్ పరిసరాలు, అలాగే నైరుతి, తూర్పుమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంతో పాటు ఆగ్నేయ బంగాళాఖాతంలోని మిగిలిన భాగాలు, ఈశాన్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు మరింత విస్తరించేందుకు మార్గం సుగమమైంది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడాది వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. జూన్‌లోనూ యుపి, హరియాణా, పంజాబ్, బిహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు వచ్చే లోపు తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

జూన్ 1 నుంచి విశాఖ జోన్

>> మార్పులు అమలులోకి రానున్నాయి. గుంటూరు డివిజన్‌లోని పగిడిపల్లి- విష్ణుపురం- జాన్‌పహాడ్ సెక్షన్, గుంతకల్ డివిజన్ పరిధిలోని రాయచూరు-వాడి సెక్షన్‌ను సికింద్రాబాద్ డివిజన్‌లో విలీనం చేయాలని అధికారులు నిర్ణయించారు.తాజా మార్పులతో సికింద్రాబాద్ డివిజన్ పరిధి మరో 204 కిలోమీటర్ల మేర పెరగనుంది. దీంతో రైళ్ల రాకపోకలు, సిగ్నలింగ్ సమన్వయం వంటి అంశాల్లో అదనపు ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని రైల్వే వర్గాలు భావిస్తున్నాయి.ఇప్పటికే దక్షి ణ కోస్తా రైల్వే జోన్‌కు జనరల్ మేనేజర్‌తో పాటు వివిధ విభాగాధిపతుల నియామకాలు పూర్తయ్యాయి. 128 గెజిటెడ్, 1100 నాన్‌గెజిటెడ్ పోస్టులను రైల్వే బోర్డు మంజూరుచేయగా, ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తయింది. దీంతో జూన్ 1నుంచి కార్యకలాపాలు ప్రారంభించనుంది.

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూత

>> జన్మించారు. న్యాయశాస్త్ర పట్టా పొందిన అనంతరం ఒంగోలు కేంద్రంగా కొంతకాలం న్యాయవాద వృత్తిని నిర్వహించారు. రాజకీయాలపై ఆసక్తితో కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజాసేవలో అడుగుపెట్టారు. 1967లో పర్చూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం మరో రెండుసార్లు పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. 2004లో రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు పర్చూరు కాంగ్రెస్ టికెట్ కేటాయించడంతో, బాపట్ల నియోజకవర్గం నుండి 2004 మరియు 2009 అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసి వరుస విజయాలు సాధించారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాలలో ఎక్సైజ్, దేవాదాయ ధర్మాదాయ, స్టాంపులు తదితర శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. వీరాంజనేయమ్మతో కలిసి కుటుంబ జీవితాన్ని కొనసాగించిన గాదె వెంకటరెడ్డి దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. దీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన గాదె వెంకటరెడ్డి రాష్ట్ర విభజన అనంతర రాజకీయ పరిణామాలతో మనస్తాపానికి గురయ్యారు. ఆ సమయంలో నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానంమేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం కొన్ని రాజకీయ కారణాలవల్ల 2020లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఏ పార్టీలో ఉన్నా మానవతా విలువలు, ఇచ్చిన మాట నిలబెట్టుకునే నిబద్ధత ఆయన ప్రత్యేకతగా నిలిచాయి. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో క్యాబినెట్ సమావేశాల మధ్యలో కూడా గాదె వెంకటరెడ్డి వచ్చిన విషయం తెలిసిన వెంటనే వారిని ప్రత్యేకంగా లోపలకు ఆహ్వానించి, తన పక్కనే కూర్చోబెట్టి మాట్లాడేవారని ఆయనకు ఉన్న ప్రత్యేక గౌరవాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. సాధారణంగా క్యాబినెట్‌సమావేశాలకు ఎమ్మెల్యేలను కూడా అనుమతించని పరిస్థితుల్లో గాదె వెంకటరెడ్డికి దక్కిన ఆత్మీయత ఆయన రాజకీయ ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొంటున్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచి రాజకీయంగా ఎదిగిన నాయకులు నేడు సమాజంలో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఉమ్మడి ప్రకాశంజిల్లా, ప్రస్తుత బాపట్ల జిల్లాలో అనేక మంది ప్రముఖ నాయకులు ఉన్నప్పటికీ, సామాన్య ప్రజలను ఆప్యాయంగా పలకరించి దగ్గరికి తీసుకునే వ్యక్తిత్వం గాదె వెంకటరెడ్డి ప్రత్యేకతగా నిలిచిందని ప్రజలు భావోద్వేగంతో స్మరించుకుంటున్నారు. గాదెవెంకటరెడ్డి మరణం ఉమ్మడి ప్రకాశంజిల్లా రాజకీయాలకు తీరని లోటని పలువురు నేతలు, అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

మద్యం కేసులో శివశంకర్‌రెడ్డిని విచారించిన సిట్

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం కేసులో శివశంకర్‌రెడ్డిని సిట్ విచారించింది. శివశంకర్‌రెడ్డిని 8 గంటలపాటు సిట్ అధికారులు విచారించగా, శివశంకర్‌రెడ్డి పేరుతో కేఎన్ఆర్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ భావిస్తుంది. మద్యం ముడుపుల సొమ్ముతో కేఎన్ఆర్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు సిట్ భావించింది. ఆస్తుల వివరాలు, డబ్బు ఎలా తెచ్చారంటూ శివశంకర్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం.

ఉచ్చులు, ట్రాప్‌లను తొలగించిన సిబ్బందికి అభినందనలు తెలిపిన డి.సిఎం పవన్

విజయవాడ,మే 29,ప్రభాతవార్తప్రతినిధి: రంపచోడవరం అడవుల్లో ఉచ్చులు, ట్రాప్‌లను తొలగించిన సిబ్బందికి డిప్యూటీ సీఎం పవన్ అభినందనలను తెలియజేశారు. వన్యప్రాణి సంరక్షణలో అటవీ సిబ్బంది పని తీరు ప్రశంసనీయమని కొనియాడారు పవన్ కల్యాణ్ కొనియాడారు. హనుమాన్ ఫౌండేషన్ స్ఫూర్తితో క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. రంపచోడవరం అడవుల్లో దుండగులు ఉచ్చులు, ట్రాప్‌లను ఏర్పాటు చేశార న్నారు. ఉచ్చులు, ట్రాప్‌లు నిర్వీర్యం చేసి వన్యప్రాణాలకు రక్షణ కల్పించారన్నారు. మూడురోజుల పాటు కఠినమైన పరిస్థితుల మధ్య శ్రమిం చారని వివరించారు. మొత్తంగా 242 ఉచ్చులు, 10 ఫుట్ ట్రాప్‌లను నిర్వీర్యం చేశారన్నారు. 10 కిలోమీటర్ల పొడవు ఉన్న కరెంటు తీగలు తొలగించారని ప్రశంసించారు. అయితే అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ పట్ల సిబ్బంది అప్రమత్తతో ఉండాలని పవన్ సూచించారు. ఒక రెస్క్యూ ఆపరేషన్ అని ఈ సందర్భంగా పవన్ అభిప్రాయపడ్డారు.

వారం - వర్జ్యం

30-05-2026, అధికజ్యేష్ఠ శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
చతుర్దశి ఉ.11.59
విశాఖ మ.1.21
వర్జ్యం : సా.5.49-రా.7.37
దు.తె.5.33-ఉ.7.13
రాహుకాలం - ఉ.9.00-10.30

వార్తాఫలం

మేషం: కొన్ని అవినీతి కాండలకు సంబంధించిన విషయముల సెగ మిమ్ములను ఇబ్బంది పెడుతుంది.

వృషభం: కుటుంబము నందు ముఖ్య అనుబంధము కలిగిన వారి ఆరోగ్యము కుదుట పడుతుంది. వస్త్రలాభం.

మిథునం: ఆలోచనలతో మీ మనస్సును ఆందోళనకు గురిచేయకండి. పెద్దలతో సంభాషించునప్పుడు సంయమును పాటించండి.

కర్కాటకం: ఉద్యోగము నందు బదిలీకి పెట్టుకున్న అభ్యర్థన అనుకూలిస్తుంది. ఆర్థికముగా పరిస్థితి మెరుగు పడుతుంది.

సింహం: ఆహారమును స్వీకరించుట యందు తగిన జాగ్రత్తలను పాటించండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహము.

కన్య : గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగము తిరిగి పొందుగలుగుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

తుల: చాలా కాలముగా పరిష్కారము గాని ఆర్థిక సమస్య ఈ రోజు నెరవేరుతుంది. సేవా కార్యక్రమములో పాల్గొంటారు.

వృశ్చికం: మీ మాటకు మంచితనమునకు బంధువులో మంచి పేరు లభిస్తుంది. స్థిరాస్తి విషయములో ఒక నిర్ణయమునకు వస్తారు.

ధనుస్సు: వ్యాపార సంబంధమైన కాగితములు, డాక్యుమెంట్లు మొదలగు నవి అందుతాయి. జీవిత భాగస్వామ్య నుండి ధనలాభం.

మకరం: సభలకు, సమావేశములకు, ఆహ్వానములకు అందుకుంటారు. స్త్రీల ఆభరణములను గురించి శ్రద్ధను వహిస్తారు.

కుంభం: వ్యక్తిగత సంభాషణల ద్వారా, ప్రత్యర్థుల రహస్య కార్యకలాపములను బయటపడతాయి. భూములు కొనుగోలు.

మీనం: మనస్సుకు ఇష్టము లేకపోయినా వృత్తిపరమైన బాధ్యతలను అశ్రద్ధ చేయవలసి ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

Ref B1/74/2026 dt.29.05.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం: VI (ఎ)

(2013,భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమికప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పోలవరం జిల్లా , అడ్డతీగల మండలం, **పేటమామిడి, మెట్లపాలెం, నిమ్మలపాలెం, మల్లవరంమామిళ్ళు,చినమునకనగడ్డ మరియు భీముడుపాకలు** గ్రామము నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద వి.ఆర్.పురం మండలం, గుండుగూడెం గ్రామం లోని గిరిజన రైతుల నుండి సేకరించిన భూమికి బదులుగా, పునరావాస, పునస్థాపనల క్రింద, వారికి భూమిని కేటాయించు నిమిత్తము భూమి అవసరమైనట్లు ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ, చింతూరు, ఆర్&ఆర్ అధికారి చింతూరు యూనిట్, చింతూరు, పోలవరం జిల్లా వారు భావించినందున 2013, భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది.25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43 (1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి. ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం, వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : పేటమామిడి

క్రమ సంఖ్య	ఎల్.పి.ఎమ్. నెం.	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణంయ. సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణం యసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					పేటమామిడి గ్రామం					
1	20	పుంజ	2.696	2.696	మద్దికొండ సత్య కీర్తి	ఎల్.పి.ఎం. నెం. 469	ఎల్.పి.ఎం. నెం. 28	ఎల్.పి.ఎం. నెం. 18	రిజర్వ్ ఫారెస్ట్	జీడిమామిడి తోట
2	100	పుంజ	2.615	2.615	అనంతపల్లి వీర్రాజు (తండ్రి) చిన్న భద్రరావు	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 105, 407	ఎల్.పి.ఎం. నెం. 421	ఎల్.పి.ఎం . నెం. 94, 394	పంట లేదు
3	108	పుంజ	1.009	1.009	జక్కుల కాశీ ప్రసన్న (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 136	ఎల్.పి.ఎం. నెం. 397	ఎల్.పి.ఎం . నెం. 107	పంట లేదు
4	120	పుంజ	1.788	1.788	మద్దికొండ లక్ష్మి (భర్త) ఆనంద్	ఎల్.పి.ఎం. నెం. 378	ఎల్.పి.ఎం. నెం. 127	ఎల్.పి.ఎం. నెం. 132, 406	ఎల్.పి.ఎం . నెం. 114	పంట లేదు
5	366 భాగం	పుంజ	9.71	3.00	మద్దికొండ శ్రీమతి (తండ్రి) జగపతి	ఎల్.పి.ఎం. నెం. 360, 363	ఎల్.పి.ఎం. నెం. 370, 372	ఎల్.పి.ఎం. నెం. 365	పినుకు రాతి పాలెం గ్రామం	జీడిమామిడి తోట
6	397	పుంజ	1.004	1.004	జక్కుల ఉమాప్రియ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 139	ఎల్.పి.ఎం. నెం. 398	ఎల్.పి.ఎం . నెం. 108	జీడిమామిడి తోట
7	398	పుంజ	1.002	1.002	జక్కుల సుబ్బారావు (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 139, 128	ఎల్.పి.ఎం. నెం. 399	ఎల్.పి.ఎం . నెం. 397	పంట లేదు
8	399	పుంజ	1.007	1.007	జక్కుల విద్యాసాగర్ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 128	ఎల్.పి.ఎం. నెం. 404	ఎల్.పి.ఎం . నెం. 398	పంట లేదు
9	404	పుంజ	1.00	1.00	జక్కుల రవీంద్రనాథ్ (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం నెం. 126	ఎల్.పి.ఎం. నెం. 405	ఎల్.పి.ఎం . నెం. 399	పంట లేదు
10	405	పుంజ	1.005	1.005	జక్కుల సూర్యలలిత కుమారి (తండ్రి) సత్యనారాయణ	ఎల్.పి.ఎం నెం. 394	ఎల్.పి.ఎం నెం. 128	బంద కొండ	ఎల్.పి.ఎం . నెం. 404	పంట లేదు
11	406	పుంజ	1.367	1.367	మద్దికొండ గురునాధం (తండ్రి) అబ్బాయి	ఎల్.పి.ఎం. నెం. 79, 110	ఎల్.పి.ఎం. నెం. 132	ఎల్.పి.ఎం. నెం. 110	ఎల్.పి.ఎం . నెం. 120, 378	జీడిమామిడి తోట
12	421	పుంజ	4.039	4.039	అనంతపల్లి నాగేశ్వరరావు (తండ్రి) చిన భద్రరావు	ఎల్.పి.ఎం. నెం. 394	ఎల్.పి.ఎం. నెం. 386, 379	ఎల్.పి.ఎం. నెం. 102	ఎల్.పి.ఎం . నెం. 100	జీడిమామిడి తోట
			మొత్తం	21.532						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : మెట్లపాలెం

క్రమ సంఖ్య	సర్వే నెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణంయ.సెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయ. సెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					మెట్లపాలెం					
1	5 భాగం	పుంజ	7.02	2.00	మడకం లక్ష్మమ్మ (తండ్రి) భద్రరావు	ఆర్.ఎస్ నెం.5 భాగం	ఆర్.ఎస్ నెం.3	ఆర్.ఎస్ నెం.5 భాగం	ఆర్.ఎస్ నెం.3	జీడిమామిడి-53 వేప-1 టేకు-4 తాడి23
2	26/1	పుంజ	2.03	2.03	చిక్కం పెద్ద అబ్బాయి దొర (తండ్రి) బాలు దొర	ఆర్.ఎస్ నెం. 24	ఆర్.ఎస్ నెం. 26/2	గ్రామ సరిహద్దు	ఆర్.ఎస్ నెం. 1	జీడిమామిడి -35 తాడి-60
3	26/6	పుంజ	1.28	1.26	చిక్కం బాపిరాజు (తండ్రి) బాలుదొర	ఆర్.ఎస్ నెం. 26/5	పెద్దేరు వాగు	పెద్దేరు వాగు	ఆర్.ఎస్ నెం. 1	పంట లేదు
4	46భాగం	పుంజ	10.72	3.00	మడకం బుల్లి దొర (తండ్రి) బాలుదొర	ఆర్.ఎస్ నెం. 61	ఆర్.ఎస్ నెం. 46 భాగం	ఆర్.ఎస్ నెం. 61	ఆర్.ఎస్ నెం. 46 భాగం	జీడిమామిడి -100 తాడి-30 చేతి బోరు-1 మామిడి-6
5	51 భాగం	పుంజ	8.65	2.00	కుంజం సైమన్ దొర (తండ్రి) బుల్లిదొర	ఆర్.ఎస్ నెం. 51/2 భాగం	ఆర్.ఎస్ నెం. 51/1	కాలువ	ఆర్.ఎస్ నెం. 61	జీడిమామిడి -4 మామిడి-20
6	74 భాగం	పుంజ	13.31	1.00	చేదీ పెన్నాసమ్మ (భర్త) నాగన్న దొర	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	చింత-2 తాడి-20
7	74 భాగం	పుంజ	13.31	1.00	చిక్కం చిన్న అబ్బాయి దొర	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	జీడిమామిడి -5 చింత-4
8	74 భాగం	పుంజ	13.31	6.52	చిక్కం రామాయమ్మ	ఆర్.ఎస్ నెం. 74 భాగం	ఆర్.ఎస్ నెం. 72	ఆర్.ఎస్ నెం. 75	ఆర్.ఎస్ నెం. 74 భాగం	జీడిమామిడి-170
9	80/1 భాగం	పుంజ	12.40	3.00	చిక్కం రామన్నదొర (తండ్రి) సన్యాసి దొర	ఆర్.ఎస్ నెం. 80/1 భాగం	ఆర్.ఎస్ నెం. 67, 68	ఆర్.ఎస్ నెం. 81 భాగం	కాలువ	కొబ్బరి-1 మామిడి-10 జీడిమామిడి -30 తాడి -20
	మొత్తం			21.81						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : నిమ్మలపాలెం

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం యసెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					నిమ్మలపాలెం					
1	3	పుంజ	3.60	3.60	బొడ్డు సీతాయమ్మ(భర్త) సత్యనారాయణ (డి-పట్టా భూమి)	సర్వే నెం 4	సర్వే నెం 17	సర్వే నెం 15	సర్వే నెం 2	జీడిమామిడి-99
2	4	పుంజ	9.48	9.48	పాలదర్ల నారాయణరావు(తండ్రి) వీర్రాజు	సర్వే నెం. 5, 12	సర్వే నెం. 3	సర్వే నెం. 13	రిజర్వ్ ఫారెస్ట్	జీడిమామిడి-99
3	11-2	పుంజ	4.39	4.39	కామవరపు నాగశిరిష (భర్త) నాగేశ్వరరావు	సర్వే నెం. 11-1	సర్వే నెం. 10	సర్వే నెం. 10	సర్వే నెం. 12	జీడిమామిడి-200 మామిడి-3 కుంకుడు-1
4	13	పుంజ	3.73	3.73	కామవరపు నాగశిరిష (భర్త) నాగేశ్వరరావు	సర్వే నెం. 12	సర్వే నెం. 3	సర్వే నెం.15	సర్వే నెం.4	జీడిమామిడి-200
5	41-2	పుంజ	1.38	1.38	చెక్కా సూకరత్నం(తండ్రి) కన్నారావు (డి-పట్టా భూమి)	సర్వే నెం. 41-1	సర్వే నెం. 41-3	సర్వే నెం. 42	సర్వే నెం.40	జీడిమామిడి-42
6	92-2	పుంజ	2.00	2.00	కోడబాల దేవిరెడ్డి(తండ్రి) పెద్దబ్బాయి (డి-పట్టా భూమి)	రిజర్వ్ ఫారెస్ట్	సర్వే నెం 91	సర్వే నెం 93	సర్వే నెం. 92-1	ఖాళీ స్థలం
7	94-5	నంజ	3.71	3.71	కనిగిరిరమణ (తండ్రి) దుర్గాప్రసాద్ (డి-పట్టా భూమి)	సర్వే నెం94-3,4	సర్వే నెం 100	సర్వే నెం 95, 96	సర్వే నెం 91	వరి, చేతి పంపు
8	107-1	నంజ	0.96	0.96	నందాలక్ష్మణరావు(తండ్రి) ఫకీరు	సర్వే నెం. 105	సర్వే నెం.109	సర్వే నెం. 107-2	సర్వే నెం. 106, 84	జీడిమామిడి-30
9	130-2	పుంజ	3.50	3.50	నందాలక్ష్మణరావు(తండ్రి) ఫకీరు (డి-పట్టా భూమి)	సర్వే నెం. 134	సర్వే నెం. 129	సర్వే నెం. 156, 127	సర్వే నెం. 130-1, 131	జీడిమామిడి-105
10	144	పుంజ	1.24	1.24	చెక్కావీరమనోహరరావు (తండ్రి) కన్నారావు	సర్వే నెం. 145	సర్వే నెం. 150	సర్వే నెం. 143	సర్వే నెం. 150	జీడిమామిడి-35
11	150	పుంజ	1.75	1.75	ఇజ్జపురెడ్డి వినాయకమ్మ (తండ్రి) కన్నారావు	సర్వే నెం. 143	సర్వే నెం. 151	సర్వే నెం. 156	సర్వే నెం. 145, 149	జీడిమామిడి-39
	మొత్తం			35.74						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : మల్లవరంమామిళ్ళు

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం యసెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					మల్లవరంమామిళ్ళు					
1	12-2	పుంజ	4.27	4.27	బల్లులక్ష్మి (భర్త) గంగరాజు (D-Patta)	సర్వే నెం.13	సర్వే నెం.43	సర్వే నెం.14	సర్వే నెం.11	జీడిమామిడి -185
2	22	పుంజ	4.34	4.34	గేకినపద్మావతి (భర్త) వెంకటరావు	Reserve Forest	సర్వే నెం.23	సర్వే నెం.25	సర్వే నెం.21	జీడిమామిడి -162
3	22	పుంజ	4.35	4.35	పాలదర్లప్రభావతి(భర్త) నారాయణరావు	Reserve Forest	సర్వే నెం.23	సర్వే నెం.25	సర్వే నెం.21	జీడిమామిడి-192
4	34-2	పుంజ	4.19	4.19	రెడ్డిమంగిరెడ్డి (తండ్రి) బాలయ్య (D-Patta)	సర్వే నెం.33	సర్వే నెం.18	సర్వే నెం.35	సర్వే నెం.24,23, 19	జీడిమామిడి -210
5	19-1	పుంజ	2.72	2.72	పాలదర్లసత్యవతి(భర్త) నారాయణమూర్తి	సర్వే నెం. 23	సర్వే నెం.19-3	సర్వే నెం.19-2	సర్వే నెం.6	జీడిమామిడి-165
6	32	పుంజ	4.87	4.87	పడాలవిమలాదేవి (భర్త) సత్యశ్యామలవర ప్రసాద్	సర్వే నెం. 27	సర్వే నెం. 33	సర్వే నెం.30, 31	సర్వే నెం.27	జీడిమామిడి -194
	మొత్తం			24.74						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం: అడ్డతీగల గ్రామం : చిన్నమునకనగడ్డ

క్రమ సంఖ్య	సర్వే నెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం యసెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					చిన్నమునకనగడ్డ					
1	2	పుంజ	1.92	1.92	రెడీకి వెల్లాయమ్మ (భర్త) సత్తిబాబు	ధాన్యంపాలెం గ్రామం	స.నెం. 1, 3	స.నెం. 4	ధాన్యంపాలెం గ్రామం	జీడిమామిడి- 68
2	32-4	పుంజ	4.90	4.90	చేడి వెర్రమ్మ (భర్త) సుబ్బన్న దొర (డి-పట్టా)	స.నెం. 31	స.నెం. 32-3	స.నెం. 32-5	స.నెం. 32-2	జీడిమామిడి-146
3	34	పుంజ	5.00	5.00	చేడి చిన్నబ్బాయి (తండ్రి) కేసం దొర	స.నెం. 35	స.నెం. 33	స.నెం. 73	స.నెం. 17, 31, 32	జీడిమామిడి -148
4	38	పుంజ	3.00	3.00	నక్కా సాహెబ్ (తండ్రి) నాగయ్య	స.నెం. 39	స.నెం. 73	స.నెం. 73	స.నెం. 37	జీడిమామిడి -87
5	40	పుంజ	2.00	2.00	కుక్కల పొట్టమ్మ (భర్త) కోగిదొర	స.నెం. 66	స.నెం. 39	స.నెం. 67, 68	స.నెం. 54	జీడిమామిడి-60
	మొత్తం			16.82						

షెడ్యూలు

జిల్లా: పోలవరం మండలం : అడ్డతీగల గ్రామం : భీముడుపాకలు

క్రమ సంఖ్య	సర్వేనెం	వర్గీకరణ	మొత్తం విస్తీర్ణం యసెంట్లు	భూ సేకరణ క్రిందవిస్తీర్ణంయసెంట్లు	పట్టదారుని పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములువగైరా వివరాలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)
					భీముడుపాకలు					
1	21-3	పుంజ	2.50	2.50	గడపాల పెంటమ్మ (భర్త) పెంటయ్య	స.నెం.22	స.నెం.24 ,25	స.నెం.22 ,23	స.నెం.19, 20	జీడిమామిడి-30
2	29-2	పుంజ	3.00	3.00	పమ్మంగి లక్ష్మి (భర్త) బాలరాజు	స.నెం 28, 29-1	స.నెం.30	స.నెం.27	చిన అడ్డతీగల గ్రామం	జీడిమామిడి-30
3	69	పుంజ	2.30	2.30	మద్దులూరి లక్ష్మి (భర్త) కిష్ట	స.నెం 72, 70	స.నెం. 61	రిజర్వ్ ఫారెస్ట్	స.నెం. 68	జీడిమామిడి-35
	మొత్తం			7.80						
	మొత్తం			128.442						

ప్రదేశము : రాజమహేంద్రవరం
తేది : 20-05-2026.

జి.కనకరాజు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
ఎల్.ఎమ్.సి.యూనిట్-1, రాజమహేంద్రవరం.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

మహిళల భద్రతకు 'ఆపరేషన్ దండాయన'

- నేరస్థులకు త్వరితగతి శిక్షలే లక్ష్యం
- 60 రోజుల్లో ఛార్జిషీట్లు.. ప్రత్యేక నిఘా
- స్త్రీపై నేరాలకు జీరో టాలరెన్స్ పాలసీ
- స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్‌తో నిరంతర పర్యవేక్షణ
- బాధితులకు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ సేవలు
- 'నైబర్‌హుడ్ వాచ్'తో ప్రజల భాగస్వామ్యం
- అవగాహన కార్యక్రమాలతో నేరాల నివారణకు చర్యలు
- డిజిపి హరీష్‌కుమార్

ఆపరేషన్ దండాయన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలను పూర్తిగా అరికట్టేం దుకు, బాధితులకు వేగవంతమైన న్యాయం అందించేం దుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ దండాయన' పేరుతో ప్రత్యేక కార్యాచరణను ప్రారంభించింది. మహిళల భద్రతను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణిస్తూ డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో, మహిళా శిశు భద్రత విభాగం ఐజి బి. రాజకుమారి నేతృత్వంలో ఈ కార్యాచరణ అమల్లోకి వచ్చింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను డిజిపి హరీష్ కుమార్ గుప్తా శుక్రవారం ఎపి పోలీసు ప్రధాన కార్యా లయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరిం చారు. నేరాల నివారణలో భాగంగా సమాజంలో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. పాఠశాలలు, కళాశాలలు, యువ జన సంఘాలు, మహిళా సంఘాలతో కలిసి చట్టాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయను న్నారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా వేదికల ద్వారా మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, శిక్షల తీవ్రతపై విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. ఇటీవలి కేసుల్లో కోర్టులు విధించిన శిక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా నేరస్థుల్లో భయాన్ని, సమాజంలో చట్టంపై నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, 'మహిళలపై నేరాల విషయంలో ఏ మాత్రం ఉపేక్ష ఉండదు. ప్రతి బాధితు రాలికి న్యాయం జరిగే వరకు ఆపరేషన్ దండాయన నిరంతరంగా కొనసాగుతుంది. నిందితులు ఎంతటి శక్తివంతులైనా చట్టపరమైన చర్యల నుంచి తప్పించు కోలేరు' అని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించి నేరరహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని డిజిపి పిలుపునిచ్చారు.

మహిళలపై నేరాలకు ప్రత్యేక కార్యాచరణ: ఆపరేషన్ దండాయన కార్యక్రమంలో భాగంగా మహిళలపై జరిగే అత్యాచారాలు, లైంగిక వేధింపులు, పోక్సో కేసులు తదితర నేరాల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యే మహిళా సంబంధిత ప్రతి కేసును ప్రత్యేకంగా పర్యవేక్షించ నున్నారు. దర్యాప్తు ప్రక్రియలో జాప్యం లేకుండా చూసేందుకు 'స్పీడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్' అమలు చేయాలని నిర్ణయించారు. కేసుల పురోగతిని జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం సమీక్షి స్తూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయనున్నారు. ముఖ్యంగా ప్రతి కేసులో 60 రోజుల్లోగా ఛార్జిషీట్ దాఖలు చేయడం తప్పనిసరిగా పేర్కొన్నారు. సంచలనా త్మక కేసులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు బదిలీ చేసి, నింది తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోనున్నారు.

పునరావృత నేరస్థులపై ప్రత్యేక నిఘా: మహిళలపై పదేపదే నేరాలకు పాల్పడే నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తులపై జియో ట్యాగింగ్, ఎఫ్ఆర్ఎస్ (ముఖాధారిత గుర్తింపు) ద్వారా వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికా రులను డిజిపి ఆదేశించారు. లైంగిక నేరస్తులపై సెక్సు వల్ అఫెండర్స్ షీట్స్ తెరచి, వారి కదలికలను నిరంత రం పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను పునః సమీక్షించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు.

'నైబర్‌హుడ్ వాచ్'తో ప్రజల భాగస్వామ్యం: ప్రజల భాగస్వామ్యంతో మహిళల భద్రతను మరింత బలోపే తం చేయడానికి 'నైబర్‌హుడ్ వాచ్' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్థానిక ప్రజల సహకారంతో అనుమానాస్పద వ్యక్తుల కదలికల ను గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించే విధానాన్ని ప్రోత్స హించనున్నా రు. ఆధునిక సాంకేతి కతను వినియోగిస్తూ జియోట్యా గింగ్, డిజిటల్ మానిట రింగ్ వ్యవస్థల ద్వారా నేరస్థు లపై మరింత సమర్థ వంతమైన నిఘా కొనసాగించను న్నారు. ఈ కార్యక్ర మంలో డిజిపి రాజీవ్‌కుమార్ మీనా అదనపు డిజి శాంతిభద్రతలు ఎన్. మధుసూదన్‌రెడ్డి, నిఘా విభాగాది. పతి మహేష్ చంద్ర లడ్డా, ఐజిలు సిహెచ్. శ్రీకాంత్, రామకృష్ణ, బి.రాజకుమారి పాల్గొన్నారు.

భోగాపురం విమానాశ్రయం ప్రధానమంత్రిచే ప్రారంభిస్తాం

మంత్రి శ్రీనివాస్ వెల్లడి

విజయనగరం, మే 29 ప్రభాతవార్త: జూలై మొదటి వారంలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వస్తారని మంత్రి శ్రీనివాసరావు వెల్లడించారు. అక్కడ చిన్న చిన్న అప్రోచ్ రోడ్లు మించి అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం చేస్తామన్నారు. మహానాడు లాంటి పెద్ద పండగలో భాగస్వామ్యం కావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. మహానాడు వేదికగా స్త్రీ శక్తి నినాదంతో అనేక తీర్మానాలు చేయడం, మహిళలకు 33 రిజర్వేషన్లు, వుమెన్ సేఫ్టీ, వుమెన్ ఎంపవర్‌మెంట్ అన్నీ టీడీపీలో మహిళా సాధికారితకు నిదర్శనం. తెలంగాణ రాజధాని హైదరాబాద్ మైత్రీవనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి. గరివిడి ఫ్యాక్టరీని ఎవరు టేకోవర్ చేసినా ఫ్యాక్టరీ కొనసాగించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీనివాసరావు వెల్లడించారు. జూన్ 1 నుంచి విశాఖ రైల్వే జోన్ అమల్లోకి వస్తోంది. జోన్ కోసం అవిశ్రాంత కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, జోన్ ఇచ్చి ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్రమోడీలకు ధన్యవాదాలు. జూన్ 30 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ యాక్సెస్ రోడ్స్, రైతుల సమస్యలు పూర్తి చేస్తామని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో నిరుద్యోగిత తగ్గించాలంటే పరిశ్రమలు జిల్లాకు రావాలి. భూసేకరణ విషయంలో రైతులను ఒప్పించాలి. వారికి భరోసా కల్పించడంతో పాటు నష్టపోకుండా పరిహారం ఇవ్వాలి. రైతులకు కష్టం లేకుండా భూసేకరణ చేసేలానే ముందుకు వెళతాం. అని స్పష్టం చేసిన మంత్రి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టి ప్రతిపక్షం 200 కేసులు వేసినా విజయవంతంగా 16 వేలమందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారు. గ్రూప్ 1 పేపర్ల వాల్యూయేషన్ ప్రైవేటు రిసార్ట్స్‌లో చేసింది వైసీపీ ప్రభుత్వమే. ఇది ఎంత వరకు సమంజసమో ఆ పార్టీ నేతలే ఆలోచించుకోవాలి. ఐసీడీఎస్ అధికారుల చర్యలపై నా పాత్ర లేదు. తప్పుచేసిన వారి విషయంలో కలెక్టర్ చర్యలు తీసుకున్నారని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు.

మహానాడు సూపర్ సక్సెస్

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: మహానాడు2026 ఘన విజయంపై తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసారు. ఈ మహానాడు గిన్నిస్ రికార్డు స్థాయిలో విజయ వంతం అవుతుందని తాను ముందుగానే చెప్పానని, అయితే తన అంచనాలకు మించి కార్యకర్తలు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ సమావేశం కాదని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అంకితభావం, క్రమశిక్షణ, సాంకేతికత పట్ల ఉన్న అవగాహన, పార్టీపై ఉన్న ప్రేమకు ప్రతీకగా నిలిచిందన్నారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ప్రాంతీయ పార్టీ నిర్వహించిన అతిపెద్ద డిజిటల్ రాజకీయ మహాసభగా మహానాడు2026 నిలిచిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1,875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాదిమంది నాయకులు, కార్య కర్తలు పాల్గొనగా 24.50 లక్షల మంది వర్చు వల్‌గా భాగస్వామ్యం కావడం ద్వారా మహా నాడు సరికొత్త రికార్డులు సృష్టించింద న్నారు.

మహిళలకు 33శాతం రిజర్వేషన్: మహానాడు2026లో తీసుకున్న అత్యంత విప్లవాత్మక నిర్ణయాల్లో మహిళలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్ ఒకటని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళా సాధికారత కు ఎన్టీఆర్ పునాది వేయగా, చంద్రబాబు ఆర్థిక స్వావలంబన కల్పించారని, ఇప్పుడు నారా లోకేష్ మహిళలను నేరుగా రాజకీయ నిర్ణయాధికార కేంద్రంలోకి తీసుకు వచ్చే చారిత్రాత్మక నిర్ణయం ప్రతిపాదించారన్నారు. దేశ వ్యాప్తంగా మహిళా రిజర్వేషన్ల గురించి చర్చలు జరిగినా ఒక రాజకీయ పార్టీ తన సంస్థాగత నిర్మాణంలో, రాజకీయాల్లో 33శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించడం గొప్ప సంస్క రణ అని పేర్కొన్నారు. ఇది కేవలం రిజర్వేషన్ కాదని మహిళలకు రాజకీయ అధికారం పంచిపెట్టే నిర్ణయమని అభివర్ణించారు.

21 తీర్మానాలు: మహానాడు వేదికగా 21 కీలక తీర్మానాలు ఆమోదించామని, ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరడం నుంచి మహిళా సాధికారత, యువత ఉపాధి, బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సాంకేతిక అభివృద్ధి వరకు అన్ని అంశాలపై విస్తృత చర్చ జరిగిందన్నారు. 88మంది నాయకులు, కార్య కర్తలు వివిధ తీర్మానాలపై ప్రసంగించడం మహా నాడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.

మహానాడు విజయంతో ప్రయాణం ముగియ లేదని, ఇక్కడ తీసుకున్న తీర్మానాలు, ప్రభుత్వ విజయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసు కెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మహానాడు2026ను ఘన విజయవంతం చేసిన పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వార్త

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారు.

- ట్రోయ్‌గార్డెన్

సత్వర న్యాయం కోసమే!

కేసు ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే.. గెలిచిన వాడు కోర్టు బయట ఏడుస్తాడన్న లోకరీతి ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటుంది. దీని నడక మార్చేందుకు కోర్టులు ఎప్పుడూ సంస్కరణలు చేస్తూనే ఉంటాయి.కోర్టు న్యాయ ప్రక్రియ సజావుగా నడిపించే విషయంలో ఎప్పుడూ కింది కోర్టులకు దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సుప్రీం కోర్టు మార్గదర్శకాలు జారీ చేస్తూనే ఉంటుంది. అన్నీ తమ ముందుకొచ్చిన కేసుల విచారణ ప్రక్రియలో అనుసరించదగిన మార్పులను సూచించడం సర్వోన్నత న్యాయపీఠం ఎప్పటికప్పుడు సూచిస్తూనే ఉంటుంది. అలాగే సహజ న్యాయసూత్రాల నేపథ్యంలో సాటి మేధావి వర్గంతో సమాలోచన చేసి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక సర్క్యులర్ ఆదేశాల ద్వారా గాని, కోర్టు వ్యవహారశైలి, కేసుల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడంలో ఔచిత్యాలను మార్గదర్శకాల రూపంలో జారీ చేస్తుంది. ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం రెండు ప్రధాన అంశాలకు సంబంధించి జాప్యాన్ని నివారించి కక్షిదారులకు ఉపశమనం కలిగించే నియమావళిని పేర్కొంటూ తగు సూచనలు పాటించాలని ఆదేశాలను జారీ చేసింది. కోర్టులో పెండింగ్ కేసులు అపరిష్కృతంగా ఉండిపోవటం ఒక సమస్య అయితే కోర్టుల్లో అనుసరించాల్సి న విధి విధాన ప్రక్రియలో స్పష్టమైన మార్గదర్శకాలు లేక నాన్చుడు వైఖరిలో కూరుకుపోవడం మరోప్రధాన అంశం. కోర్టుల్లో విచారణ పూర్తయినా తీర్పు వెలువరించాల్సి న అంశాల్లో వ్యవహరించాల్సి న విధి విధానాలు, మానవ అక్రమ రవాణా నిరోధంపై కొన్ని చారిత్రాత్మక మార్గదర్శకాలను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మరో ఇద్దరు న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చీ, జస్టిస్ విపిన్ పంచోలితో కూడిన ధర్మాసనం మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న కేసుల్లో కక్షిదారులు జాప్యాన్ని భరించలేక సహనం కోల్పోతాడు. తీరావిచారణ తర్వాత సాగే ప్రక్రియల్లోనూ జాప్యం జరుగుతోంది. ఇలాంటి సందర్భాల్లో కక్షిదారు సరైన ఉపశమనం లభించక నిరుత్సాహంతో కృంగిపోతాడు. ఇలాంటి కేసులకు సంబంధించిన అంశాల పరిష్కారంలో సుప్రీం ధర్మాసనం పలు పరిష్కారాలు చూపింది. ఏదేని కేసులో విచారణ పూర్తయ్యాక వెలువరించాల్సి న తీర్పుకు మూడు నెలల్లోగానే కోర్టు తీర్పు వెలువరించాలి. తీర్పు వెలువరించిన మరుసటి రోజునే కోర్టు వెబ్‌సైట్‌లో ఆదేశాల కాపీ అప్‌లోడ్ చేయాలి. సాధారణంగానే తీర్పుల్లో కలిగే ఆలస్యం సామాన్యునికిఆవేదన కలిగిస్తుంది. న్యాయస్థానాలపై, వాటి తీరుతెన్నులపై ఆవేశాన్ని రగిలిస్తుంది. అయినా పేదవాని కోపం పెదవికి చేటు అన్న చందాన కోర్టుల్లో ఏమి జరిగినా నిస్సహాయంగా, మౌనంగా ఉండిపోవడమే తప్ప మరో మాట్లాడలేని పరిస్థితి ఉంటుంది. ఖైదీల విడుదలలో కూడా ఎలాంటి జాప్యం కలుగనీయ వద్దు. బెయిల్ ఉత్తర్వులు రద్దుచేస్తే వెంటనే ట్రయల్ కోర్టుకు తెలిపే బాధ్యత హైకోర్టులదేనని స్పష్టం చేసింది. ఇన్నాళ్లకైనా తీర్పులకు సంబంధించి ఎన్నో సందిగ్ధాలకు సమాధానలిచ్చినందున కనీసం కొన్ని కేసుల్లోనైనా కాస్త ఊరట లభిస్తుంది. ఇటీవల కాలంలో కారణం ఏదైతేనేం కోర్టులు తీర్పులను వెలువరించడం, తీర్పు పూర్తి పాఠాలను అప్‌లోడ్ చేయడంలో విపరీతమైన జాప్యం జరగడంపై కక్షిదారులకు న్యాయస్థానంపై నమ్మకం సన్నగిల్లుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తీర్పులు జాప్యానికి చెక్ పెట్టే దిశగా సర్వోన్నత న్యాయస్థానం తాజా నిర్ణయాలు తీసుకొంది. వాటిని హైకోర్టులకు, కింది కోర్టులకు పంపింది. తగు నిబంధనలు పాటించనట్లయితే సదరు కేసులను ఇతర బెంచ్‌లకు బదలీ చేసే అవకాశముందని పేర్కొంది. బెయిల్ ఉత్తర్వును మరుసటి రోజే ప్రకటించాలని, అదే రోజు జైలు అధికారులకు ఆ ఆదేశాలను పంపాలి. బెయిల్ పొందిన అండర్ ట్రయల్ ఖైదీలను ఏ మాత్రం అవకాశంలేకున్నా అదే రోజుకానీ మరుసటిరోజు కానీ విడుదల చేయాలని సూచించింది. తీర్పు రోజున కోర్టు తీర్పు ప్రధాన భాగాన్ని పూర్తయిన 7 రోజుల్లోగా తీర్పు పూర్తి పాఠాన్ని అప్‌లోడ్ చేయాలి. ఇవన్నీ పాటించేందుకు వీలుగా సహకరించే అన్ని అంశాలలో వెబ్‌సైట్‌లను మార్చవలసి వస్తే మార్చాలి.గత యేడాది జార్ఖండ్ హైకోర్టు వెలువరించిన ఒక తీర్పును వెబ్‌సైట్‌లోఅప్‌లోడ్ చేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహించింది. ఈ విషయమైదాఖలైన పిటిషన్‌ను పరిష్కరిస్తూ కోర్టులో న్యాయ ప్రక్రియ, ఆదేశాల అమలు నవ్వులు పాలు కాకుండా ఉండే దిశగా పలు నిర్ణయాలు ప్రకటించింది. సాధారణ పౌరులకుండే అన్నిహక్కులూ సెక్స్‌వర్కర్లకు ఉంటాయని వారి పట్ల గౌరవప్రదంగానే వ్యవహరించాలని పోలీసు శాఖను సుప్రీంకోర్టు ఆదేశించింది.వారికి ధృవపత్రాలున్నా లేకున్నా ఆధార్ కార్డులివ్వాలంది. వారికీ సంక్షేమ పథకాలందించడం విధియని పేర్కొంది. స్వచ్ఛందంగా సెక్స్ వర్కర్లుగా జీవనాన్ని గడుపుతున్నవారిపై కేసులుపెట్టడం, వారి ఫొటోలు, వీడియోలతో అల్లరి పెట్టడమో సమంజసం కాదని ప్రభోదించింది. మానవ అక్రమ రవాణా ద్వారా బలవంతంగా సెక్స్‌వర్కర్ల కూపంలోకిదింపబడిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు కీలకమార్గదర్శకాలను జారీ చేసింది.తాజాగా సుప్రీం జారీ చేసిన మార్గదర్శకాలు దగాపడిన మహిళలపై పోలీసు దాడులు లేకుండా ఊరట కలిగిస్తోంది. ఇకపై సెక్స్ వర్కర్లపై అనుచిత దాడులుండవని ఆశిద్దాం. కోర్టు కేసుల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న కక్షిదారులలో కొందరికైనా తీర్పు అనంతర పర్యవసాన ఫలితాలు త్వరితగతిన దక్కే అవకాశముంది.

ఏమీ చేయకుండానే చేశాననేవాడు అధముడు. కొద్దిగా చేసి కొండంత చేశానని చెప్పేవాడు గర్వపోతు. ఎంతో చేసి కొంచెమే చేశానని చెప్పేవాడు సజ్జనుడు.

ఆదిశంకరాచార్యులు

జ్ఞానం వంశపారంపర్య హక్కు కాదు. ఎవరికి వారు కష్టపడి ఆర్జించుకోవాల్సిందే.

స్వామి వివేకానంద

ప్రజావాక్కు

వడదెబ్బ ముప్పు

ఈ ఏడాది సూర్యుడి ప్రతాపం మునుపెన్నడూ లేనంత తీవ్రంగా ఉంది. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ వేసవి ఎండలు మండుతున్నాయి. ప్రస్తుత పరిస్థితి ఒక జాతీయ విపత్తును తలపిస్తోంది. ఈతీవ్రమైన వడగాల్పుల నుండి ప్రజలను రక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలతో కలిసి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి. వడదెబ్బపైఅవగాహన కల్పించడంతో పాటు చికిత్స సౌకర్యాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు,వీధివ్యాపారులు, వ్యవసాయ కూలీలు వంటి పేద వర్గాలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వీరికి సామాజిక భద్రతా చర్యలు కల్పించడం ప్రభుత్వాల తక్షణ బాధ్యత. ప్రతి చోటా సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలి. బహిరంగ ప్రదేశాలలో తాత్కాలిక నీడ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. చలివేంద్రాల ద్వారా మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం ద్వారా వడదెబ్బ ముప్పును తగ్గించవచ్చు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

అతి నిద్ర ప్రమాదకరం

మానవ జీవితంలో నీరు,ఆరోగ్యం, ఆహారం,నిద్ర చాలా విలువైనవి.ప్రధానంగా సాధారణ మనిషికి 8 నుండి 10 గంటల నిద్ర చాలు అయినప్పటికీ కొందరు వ్యక్తులు అతి నిద్ర పోతుంటారు. ఇలాంటి వ్యక్తుల ఆరోగ్యం సమతుల్యత లేకపోవడంతో భవిష్యత్తులో దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉంటాయి. అతి నిద్ర వల్ల ఉబకాయం, ఇతర ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ఒకసారి ఆరోగ్యపరంగా దెబ్బతింటే కోలుకోవడం కష్టం. కనుక ప్రతి రోజు సమంతరమైన నిద్ర సమయాన్ని పాటిస్తేనే ఆరోగ్యం బాగుంటుందనీ వైద్యులు సూచిస్తున్నారు. శరీరానికి వ్యాయామం కూడా చాలా అవసరం. కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

శేషన్‌కి ఎవరూ సాటిరారు

పశుసంవర్ధక ఇప్పటికిప్పుడు కాకపోయినా కొంత కాలం తరువాత ఎలక్షన్‌కమిషన్ జ్ఞానేష్‌కుమార్ తప్పుకోవలసిందే. ఆ పదవిలోకి మరొకరు రావలసిందే. అలా వచ్చిన వారు ఆరోపణలు ఎదుర్కొంటూ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌లా కాకూడదు. నిజాయితీగా, నిష్పక్షపాతంగా పని చేస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

ఉసురు తీస్తున్న అకాల వర్షాలు!

గత 5 సంవత్సరాలుగా వాతావరణం అదుపు తప్పి ఎండాకాలంలో సైతం అకాలవర్షాలు కురుస్తూ,మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో రైతన్నల కష్టానికి తూట్లు పొడుస్తూ చేతికొచ్చిన పంటను ఈ అకాల వర్షాలు చాలా తీవ్ర స్థాయిలో నష్టాలు చేకూరుస్తున్నాయి అనే మాట సత్య దూరం కాదు.దీంతో ఎండాకాలంలో మొక్కజొన్న,కొర్ర,వరి పంటలు వేసిన రైతుల పరిస్థితి దినదిన గండంగామారుతున్నది.ఎందుకంటే ఎప్పుడు ఎలా ఏరూపంలో దాపురిస్తాయో తెలియని ఈ అకాల వర్షాల మూలాన రైతన్నల కంటి మీద కునుకు లేకుండా పోతున్నది. ఒక్కొక్కసారి కొంతమంది రైతన్నల తలరాత బాగుండి నాలుగు ఐదురోజులు వర్షాలు కురువకపోతే తాము పండించిన పంటలను త్వరగా అరబెట్టి మిషన్‌లలో వేసి ధాన్యాన్ని వ్యాపారస్తులకు అమ్మడమోలేదా ఇంటికి చేర్చుకోవడమే జరిగి సురక్షి తంగా బయట పడుతూ వుంటారు.

- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రస్తుత ఏపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాల భవనాలు దాదాపుగా ఆధునీకరించబడినవి. ఏ ప్రభుత్వ కార్యాలయం అయినా మార్పులు చేసేటప్పుడు ప్రధానంగా పారిశుధ్యపు వసతి, నీటి సరఫరా, విద్యుత్ కలిపే చేస్తారు. మరి మహిళలకు ఒకటి వేరేగా వాష్‌రూమ్ ఉంటేనే సిబ్బంది, మహిళ విద్యార్థినీలకు ఇబ్బందిలేకుండా ఉంటుంది.ఇవి లేనందున కొందరు అమ్మాయిలు వేరే ప్రైవేట్ పాఠశాలకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. ఇది అతి సహజమైనది. కొందరు బడి మానివేయడం బాధాకరం. వీరు చెప్పే ధైర్యం లేక అలా చేస్తున్నారు. ఇది చిన్న సమస్య. విద్యాశాఖ ఈ వసతి కూడా లేని పాఠశాలల్లో వాష్‌రమ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

- బొల్లోజు మేఘానాదం, విశాఖపట్నం

బడిబాటకు వేళాయె..

మరికొద్ది రోజుల్లో స్కూళ్లు ప్రారంభమవుతాయి. వేసవి సెలవుల్లో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపిన బాల బాలికలు ఇక పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం ఆసన్నమయింది. మొదటిసారి బడికి వెళ్లే పిల్లలు మారం చేయడం సహజం. అలాగే అల్లరి కూడా. ప్రథమ గురువు తల్లి అంటారు. కీలక పాత్ర మాతృమూర్తిదే అంటే అతిశయోక్తి కాదు. పాఠశాలలో స్నేహితులకుకొరతలేదు.క్రమంతప్పకుండా సమయపాలన పాటిస్తూ బడికి వెళ్లి చదివేలా చేయాలి. బిడ్డ బంగారు భవిష్యత్తుకై అహర్నిశలు పోరాడే తల్లిదండ్రుల బాధ్యత వెలకట్టలేనిది.

- ఆర్. వెంకటేశ్ చరన్, బెంగళూరు

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

మాటల్లోనే వ్యవ'సాయం'

మనదేశంలో మొత్తం భూభాగంలోనలభైఐదు శాతం పైగా వ్యవసాయ యోగ్యమైనదని అంచనా. పొరుగునున్న చైనాలో పదిపన్నెండు శాతానికి మించి లేదు. కానీ అక్కడ వూహించిన రీతిలో దిగుబడులు సాధిస్తున్నది. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని,గ్రామస్వరాజ్యం సాధించిన నాడే నిజమైన స్వాతంత్ర ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికి ప్రామాణికమైనదే. మనదేశానికి వ్యవసాయమే జీవనాధారమన్న నిజాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఈ విషయం మొన్నటి కరోనాతో పాటు ఎన్నోసార్లు రుజువు అయింది. ఏదిఏమైనా రైతుల కష్టాలు రోజురోజు పెరుగుతున్నాయి. అందుకే ఒకనాడు వ్యవసాయం చేయడం గర్వంగా భావించే రైతులు నేడు ఏజన్మలో చేసుకొన్న పాపమో వ్యవసాయమే జీవనాధారంగా జీవించాల్సి వస్తున్నదని అన్నదాతలు వాపోయే దురదృష్టపరిస్థితులు దాపురించాయి.

దామెర్ల సాయిబాబ

ఉన్నత పదవులు అధిష్ఠించేకొద్దీ, బాధ్యతలు పెరిగే కొద్దీ, వారి మాటలకు విలువ పెరుగుతుంది. అందులోనూ కీలక పదవుల్లో ఉన్నవారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో విలువ ఉంటుంది. అందుకే బాధ్యత కలిగిన కీలకమైన మంత్రి పదవుల్లో ఉన్నవారు ఆచి తూచి ఆలోచించి మాట్లాడాలి. వారి నోట వెంట వెలువడే ప్రతి పలుకు ప్రభుత్వ ఉద్దేశ్యంగా ప్రజలు భావిస్తారు. ఆ మాటల వల్ల వచ్చే మంచి, చెడుల ప్రభావం పాలనపై పడుతుంది. ఎందుకోఏమోకానీ రైతుల విషయంలో పాలకులు ఇస్తున్న హామీలు, వాగ్దానాలకు, చేతలకు పొంతన లేకుండాపోతున్నది. విత్తన కొరత ఉండదు, సకాలంలో రుణాల పంపిణీ చేస్తాం,ఎరువుల సమస్య ఉండదు, అవసరం మేరకు అన్ని గోదాముల్లో నిల్వ ఉంచుతాం,అవసరమైతే అదనపు నిల్వలు తెప్పిస్తాం, ఏ రైతు విత్తనాలు, రుణాలకు, ఎరువులకు ఇబ్బంది పడకుండా చూస్తాం, నకిలీ, నాసిరకంపై ఉక్కుపాదం మోపి రైతులు మోసపోకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఖరీఫ్ ముందు పెద్దపెద్ద మాటలు చెప్తారు. ఇదేదో ప్రస్తుత ప్రభుత్వాలు వచ్చిన తర్వాత చెబుతున్నారని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. వ్యవసాయం,బ్యాంకు తదితర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులందరూ ఖరీఫ్ ఆరంభానికి ముందే ఒక ప్రణాళిక తయారు చేసి సుదీర్ఘంగా చర్చించి ముసాయిదాను రూపొందిస్తారు. ఎరువులు ఎంత కావాలి? విత్తనాలు ఎన్ని కావాలి? బ్యాంకు నుంచి రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ పొందుపరిచి పక్కా ప్రణాళికను తయారు చేసి ఆమోదముద్ర వేస్తారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే తంతే. అయితే ఈ ప్రణాళిక ఎవరికోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో ఆ అన్నదాతలకే తెలియదు. కనీసం ఆ రైతు ప్రతినిధులకు కూడా అందులో ప్రవేశం ఉండదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. అసలు నిజానికి రైతులకు తమపై ఒక ప్రణాళిక తయారు చేస్తున్నారనే విషయం కూడా తెలియదు. ఇకపోతే అధికారులు రాత్రింబవళ్ల కష్టపడి తయారు చేసిన ప్రణాళిక వాస్తవంగా రైతుల సాగుకు చాలా సందర్భాల్లో పొంతన ఉండడం లేదు. మనదేశంలో ఇప్పటికీ అధికశాతం సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. వర్షాలు, నీటి ఆధారాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడు వేయాలి? ఏయే విత్తనాలు వాడాలి? తదితర అంశాలు రైతులే ఆయా ప్రాంతాలను బట్టి నిర్ణయించుకుంటున్నారు. అందరు ఊహించినట్లుగానే రోహిణికార్తెలోనే వర్షాలు ఆరంభమై సకాలంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లోకి నీరు వస్తే విత్తే వంగడాలు వేరు. ఆ వర్షాలు ఆలస్యమైతే నీరు సమృద్ధిగా లేకపోతే విత్తే విత్తనాలు వేరు. ఇలా వర్షాలను బట్టి పరిస్థితులను బట్టి రైతులు సాగు చేసుకుంటున్నారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు. వారు జీతభత్యాలు తీసుకుంటున్నారు గనుక వారి పాటికి వారు రికార్డులేవో తయారు చేసి ప్రభుత్వానికి సమర్పిస్తుంటారు. ఈసారి ఖరీఫ్‌కు సంబంధించి రోహిణికార్తె సోమవారం ఆరంభమైంది. వర్షాల ఆగమనంతో రకరకాల అంచనాలు వెలువడుతున్నాయి.ఎల్‌నినో వల్ల ఈ యేడాది వర్షాలు తగ్గుముఖం పట్టొచ్చని కొన్ని అంచనాలు చెబుతుంటే లేదు సాధారణ వర్షపాతం నమోదవుతుందని మరికొందరు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇక పంటల విషయానికి వస్తే కూరగాయలు, పప్పుదినుసుల సాగు రాను రాను తగ్గిపోతున్నది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా

ఒక్క మాట

కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఏ పంటలు ఎప్పుడు వేసుకోవాలో రైతులకు కొత్తగా ఉద్బోధించాల్సి న అవసరం ఉండదు.వారికి ఎంతో అనుభవం ఉంది. కానీ నూతనంగా అందుబాటులోకి వచ్చిన, వస్తున్న సాంకేతికత రైతులకు చేర్చడంలో అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు.పత్తి పెట్టొద్దు ప్రాణంమీదకు తెచ్చుకోవద్దు అని ఎందరు ఎన్ని విధాలుగా చెబుతున్నా చావో,బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో పత్తి సాగు వైపే మొగ్గుచూపుతున్నారు. వరి పంట వేయాలని ఏ రైతూ కోరుకోడు. లాభసాటిగా ఉండి, ప్రకృతి ఆటుపోట్లను తట్టుకోగలిగితే ఏ సాగు అయినా చేయడానికి రైతు వెనుకంజ వేయడు. తెలుగురాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించడం లేదు. అయితే అనావృష్టి, లేకపోతే అతివృష్టి ఈరెండూ కాకపోతే అకాల వర్షాలతో ప్రకృతి రైతుపై పగబట్టినట్లుగా వ్యవహరిస్తున్నది. విత్తనాలు నాటి నుండి పంట చేతికి వచ్చేవరకు దేవుని మీదనే భారంవేసి గుండెలను అరచేతిలో పెట్టుకొని కాలం గడపాల్సి వస్తున్నది. చీడపీడలు ఆశిస్తేనో, నకిలీ విత్తనాలతో మోసపోతేనో,ఆరంభంలోనే ఆశలు అడుగంటిపోతాయి. ముఖ్యంగా నకిలీ, నాసిరకం విత్తనాలు, పురుగు మందులు వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. అన్నీ బాగుండి కాలం కలిసివచ్చి పంట చేతికంది మార్కెట్లోకి తీసుకువెళ్లితే తూకంలో మోసం, ధరల్లో దగా, ఒకటే మిటి ఎవరికి వీలైతేవారు రైతులను దోచుకుంటున్నారు. రైతులకు ఏమీ మిగలడంలేదు. అందుకే కాస్తోకూస్తో పంట దక్కిన రైతులుకూడా గంపెడు దరిద్రంతో అల్లాడుతున్నారు. రైతులు చారణా రాబడికి బారాణా ఖర్చు అన్నట్లుగా వాణిజ్య పంటల రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. పండ్ల తోటల రైతులపరిస్థితి మరింత దారుణంగా ఉంది. యేడాది పాటు కాయకష్టం అంతా చేసి పంట నోటికి అందుతున్న దశలో అకాల వర్షాలు, కాయలు నేల రాలిపోతే యేడాది శ్రమ నీటిపాలైనట్లే. ఈయేడాది తెలుగు రాష్ట్రాల్లో మామిడి రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఎగుమతులు నిలిచిపోయాయి. ధరలు పాతాలలోకానికి పడిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం, డోకూరుకు చెందిన గంగుల నర్సింహముల కుటుంబ విషాద గాథ వింటేఎంతటి కఠినహృదయమైనా కరగక తప్పదు. మామిడి తోటను లీజుకు తీసుకొని గత ఐదారేళ్లుగా రాత్రింబవళ్లు కష్టం చేస్తూనే ఉన్నారు. ఈ యేడాది కూడా కౌలు డబ్బులు చెల్లించారు. ప్రకృతి సహకరించకపోవడం, మరొకపక్క చీడ పీడలు అన్నీకలిపిఆయన్ని నష్టాల ఊబిలోకి దించాయి. అరవై లక్షల వరకు అప్పులు చేస్తే అవి వడ్డీలతో కోటిఇరవై లక్షలవరకు పెరిగింది.ఇంటిపై రుణం తీసుకొని కొన్ని చెల్లించినా ఆ తర్వాత కిస్తులు కట్టలేని పరిస్థితికి చేరుకున్నాడు. ప్రైవేట్ అప్పులు ఆయనకు తలకుమించిన భారంగా తయారయ్యాయి. ఫైనాన్షియర్లు ఆయన ఇంటికి నోటీసులు అంటించి దాదాపు రెండు లక్షల విలువైన ఆయన భార్యపై ఉన్న బంగారు నగలు తీసుకువెళ్లారు. ఒత్తిడిలు భరించలేక వారిపై కేసు పెట్టి కోర్టుకు వెళ్లి ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నా వేధింపులు తప్పలేదు. ఇలా తనను వేధిస్తున్న వారి కొందరి పేర్లను ఒక వీడియో ద్వారా వెల్లడించి అప్‌లోడ్ చేశాడు. ఈ బాధలను భరించలేక గత మంగళవారం తన భార్యను, ఇద్దరి పిల్లలనుకాళ్లు చేతులు కట్టివేసి నీటి కుంటలో పడేశాడు. ఇదంతా తన బంధువులకు ఫోన్ ద్వారా తెలిపి తాను ఉరివేసుకున్నాడు. ఇలాఎందరో అన్నదాతలు తాము బలవంతపు మరణాలకు పాల్పడడమే కాదు కుటుంబం వీధిన పడుతుందనే భయంతో తమతో పాటే వారిని కూడా తీసు కుపోతున్నారు. మన దేశంలో మొత్తం భూభాగంలోనలభైఐదు శాతం పైగా వ్యవసాయ యోగ్యమైనదని అంచనా. పొరుగునున్న చైనాలో పదిపన్నెండు శాతానికి మించి లేదు. కానీ అక్కడ వూహించిన రీతిలో దిగుబడులు సాధిస్తున్నది.నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉందని,గ్రామస్వరాజ్యం సాధించిన నాడేనిజమైన స్వాతంత్ర ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికి ప్రామాణికమైనదే. మనదేశానికి వ్యవసాయమే జీవనాధారమన్న నిజాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఈ విషయం మొన్నటి కరోనాతో పాటు ఎన్నో సార్లు రుజువు అయింది. ఏదిఏమైనా రైతుల కష్టాలు రోజురోజు పెరుగుతున్నాయి. అందుకే ఒకనాడు వ్యవసాయం చేయడం గర్వంగా భావించే రైతులు నేడు ఏజన్మలో చేసుకొన్న పాపమో వ్యవసాయమే జీవనాధారంగా జీవించాల్సి వస్తున్నదని అన్నదాతలు వాపోయే దురదృష్ట పరిస్థితులు దాపురించాయి. ●

దేశాభివృద్ధికి నూతన ఆవిష్కరణలే పరిష్కారమా?

డి. జయరాం

ప్రపంచం కృత్రిమ మేధ, ఆటోమేషన్, డిజిటల్ విప్లవం గురించి గొప్పగా మాట్లాడుతున్న ఈ కాలంలో కూడా కోట్లాది మంది ప్రజలు ఇంకా ప్రాథమిక సాంకేతిక సేవలకే దూరంగా ఉండటం అభివృద్ధి యుగంలోని అతి పెద్ద వైరుధ్యాల్లో ఒకటి. ఒకవైపు మానవుడు అంతరిక్ష పరిశోధనల్లో కొత్త శిఖరాలను అధిరోహిస్తుంటే, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ఒక విద్యార్థి సరైన ఇంటర్నెట్ సౌకర్యం లేక చదువును కొనసాగించలేకపోతున్నాడు. ఒకరైతు మార్కెట్ ధరలు తెలియక నష్టపోతున్నాడు. ఒక పేదరోగి వైద్య సేవలు అందక ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ దృశ్యాలు మన ముందుకు ఒక అసౌకర్యమైన ప్రశ్నను తీసుకొస్తున్నాయి. అభివృద్ధి నిజంగా అందరికీ చేరుతోందా? ఆర్థిక వృద్ధి అనేది కేవలం గణాంకాల పెరుగుదల కాదు. అది ప్రతిమనిషి జీవితంలో గౌరవాన్ని,అవకాశాన్ని, భద్రతను తీసుకురాగలిగితేనే దానికి అసలు అర్థం ఉంటుంది. లేకపోతే అభివృద్ధి అనే పదం నివేదికలలో కనిపించే సంఖ్యలకే పరిమితమైపోతుంది. ఈ నేపథ్యంలోనే 'సమ్మిళిత వృద్ధి కోసం బాధ్యతాయుతమైన ఆవిష్కరణలు అనే భావన ప్రాధాన్యం సంతరించుకుంది. సాంకేతికత అందరికీ చేరకపోతే అది అభివృద్ధి కాదు. కొత్త రూపంలో అసమానతకు వేసిన పునాది మాత్రమే. సాంకేతికపురోగతి కేవలం లాభాలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను కూడా మోసుకెళ్లాలి. ఎందుకంటే సాంకేతికతకు సామాజిక స్పృహ లేకపోతే అది పురోగతికన్నా అసమానతను మరింత వేగంగా పెంచే ప్రమాదం ఉంది. ఈరోజు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఆదాయ అసమానత ఒకటి. సాంకేతిక పురోగతి పెరుగుతున్న కొద్దీ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతోంది. ఆవిష్కరణల ఫలాలు అందరికీ చేరకపోతే అభివృద్ధి అనేది కొందరి ప్రత్యేక హక్కుగా మారే ప్రమాదం ఉంది. అందుకే సమ్మిళిత వృద్ధి ఇప్పుడు కేవలం ఆర్థిక చర్చమాత్రమే కాదు,సామాజిక న్యాయానికి సంబంధించిన ప్రశ్నగా మారింది. బాధ్యతాయుతమైన ఆవిష్కరణలు ఎందుకు అవసరం? సమ్మిళిత వృద్ధిని సాధించడంలో బాధ్యతాయుతమైన ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయి. వ్యవసాయ రంగంలో చిన్న రైతులకు తక్కువ ఖర్చుతో నీటి సంరక్షణ పద్ధతులు, మొబైల్ ద్వారా మార్కెట్ ధరలు, వాతావరణ సమాచారాన్ని అందించడం వంటి చర్యలు వారి ఆదాయాన్ని పెంచడమే కాదు, ఆర్థిక వ్యవస్థలో గౌరవప్రదమైన స్థానాన్ని కూడా కల్పిస్తాయి. మధ్యవర్తులపై ఆధారపడకుండా రైతు నేరుగా మార్కెట్‌ను చేరుకునే స్థితికి చేరుకోవచ్చు. ఆరోగ్య రంగంలో టెలిమెడిసిన్ సేవలు, తక్కువ ధరలో లభించే రోగ నిర్ధారణ పరికరాలు గ్రామీణ ప్రజలకు ప్రాణభరోసాగా మారగలవు. విద్యా రంగంలో డిజిటల్ వేదికలు గ్రామీణ విద్యార్థులకు అవకాశాల తలుపులు తెరవగలవు. సరైన దిశలో వినియోగిస్తే సాంకేతికత సామాజిక అంతరాలను తగ్గించే శక్తిగా మారుతుంది. తప్పు దిశలో ప్రయాణిస్తే అదే సాంకేతికత కొత్త గోడలను కూడా నిర్మించగలదు. పట్టణాల్లో వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకు అదే స్థాయిలో చేరడంలేదు. స్మార్ట్‌ఫోన్‌లు పెరిగినావాటినివిద్య, ఉపాధి, వ్యాపార అవసరాలకు సమర్థంగా ఉపయోగించే సామర్థ్యం ఇంకా పరిమితంగానే ఉంది. లాభం మాత్రమే లక్ష్యమైతే సమాజం వెనుకబడుతుంది.పరిశోధనవ్యయాలు పెరగడం వల్ల అనేక సాంకేతిక ఉత్పత్తులుఅధిక ధరలకు అందుబాటులోకి వస్తున్నాయి. ఫలితంగా వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు దూరమవుతున్నాయి. మరోవైపు కృత్రిమ మేధ,ఆటోమేషన్ ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ ఉపాధి రంగంపై కొత్త ఒత్తిడులను సృష్టిస్తున్నాయి. ఒకవైపు పరిశ్రమలు నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరతను ఎదుర్కొంటుంటే, మరోవైపు లక్షలాదిమంది యువతఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు.ఉపాధిని కోల్పోయిన వ్యక్తికి 'అభివృద్ధి' అనే పదం తరచుగా శూన్యంగా వినిపిస్తుంది. ఈసవాళ్లను అధిగమించాలంటే డిజిటల్ మౌలిక సదుపాయాలను ప్రజా హక్కుగా చూడాలి. ఇంటర్నెట్‌ను కేవలం సమాచార సాధనంగా కాకుండా విద్య, వైద్యం, వ్యవసాయ సేవలను స్థానిక భాషల్లో అందించే వేదికగా అభివృద్ధి చేయాలి.పరిశోధన, అభివృద్ధిపై పెట్టుబడులను పెంచాలి. గ్రామీణసమస్యలకు పరిష్కారాలు చూపే తక్కువ ఖర్చు ఆవిష్కరణలకు ప్రత్యేక ప్రోత్సాహం అవసరం. ప్రయోగశాలల్లో పుట్టిన ఆలోచనలు సమాజంలో మార్పు తీసుకురావాలంటే పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరగాలి. అలాగే 'రిస్కిల్లింగ్' 'అప్‌స్కిల్లింగ్' కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలి. సాంకేతికత ఉపాధిని హరించే శక్తిగా కాకుండా అవకాశాలను విస్తరించే సాధనంగా మారాలి. ●

'ఆన్‌లైన్' మూల్యాంకనం'లో పారదర్శకత సాధ్యమేనా?

టి.నాగరాజు

దేశంలోనే అతిపెద్ద విద్యా బోర్డు అయిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్‌ఈ) ఈసారి అమలు చేసిన డిజిటల్ మూల్యాంకన విధానం తీవ్ర వివాదాలకు కేంద్రబిందువైంది. 'డిజిటల్ ఇండియా', 'న్యూ ఇండియా', 'టెక్నాలజీ విప్లవం' అంటూ కేంద్ర ప్రభుత్వం చేసే ఆర్భాట ప్రచారానికి భిన్నంగా వాస్తవ పరిస్థితులు మాత్రం దేశ విద్యావ్యవస్థలోని ప్రమాదకరమైన బలహీనతలను బయట పెట్టాయి. విద్యార్థుల జీవితాలతో నేరుగా సంబంధం ఉన్న పరీక్షా మూల్యాంకన ప్రక్రియను సరైన సన్నద్ధత లేకుండా డిజిటల్ ప్రయోగంగా మార్చడం వల్ల లక్షలాది కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ఈ ఏడాది క్లాస్ 12 బోర్డు పరీక్షల కోసం తొలిసారిగా ఆన్‌స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్‌ఎం) విధానాన్ని అమలు చేశారు. కోటి సంఖ్యలో సమాధాన పత్రాలను స్కాన్ చేసి దేశవ్యాప్తంగా వేలాది ఎగ్జామినర్లతో ఆన్‌లైన్ మూల్యాంకనం నిర్వహించారు. అధికారికంగాచూస్తే ఇది పారదర్శకత, వేగం, సాంకేతిక ఆధునికత పేరుతో తీసుకొచ్చిన సంస్కరణ. కానీ ఫలితాలు వెలువడిన వెంటనే దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆవేదన వెల్లువెత్తింది. ప్రత్యేకంగా ఫిజిక్స్, మ్యాథ్స్, కెమిస్ట్రీ, బయాలజీ వంటి సబ్జెక్టుల్లో అనూహ్యంగా మార్కులు తగ్గిపోయాయని వేలాది మంది విద్యార్థులు ఆరోపించారు. రెండేళ్లు కష్టపడి చదివాం.. కానీ బ్లర్ అయిన స్కాన్‌ల ఆధారంగా మా భవిష్యత్తును తీర్పు చెప్పారు' అంటూ విద్యార్థులు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పడిపోవడం కూడా అనుమానాలకు బలం చేకూర్చింది. అసలు సమస్య సాంకేతికతలో కాదు, దాన్ని అమలు చేసేప్రభుత్వ ధోరణిలోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. లక్షలాది ఆన్సర్ షీట్లను స్కాన్ చేసే ప్రక్రియలో నాణ్యత నియంత్రణ లేకపోవడం, పోర్టల్ సామర్థ్యం తక్కువగా ఉండటం, ఎగ్జామినర్లకు తగిన శిక్షణ లేకపోవడం వంటి అంశాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. 'డిజిటల్' అనే పేరుతో వ్యవస్థను ప్రకటించడం సులువు. కానీ దాన్నిప్రజల నమ్మకాన్ని దెబ్బతీయకుండా అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత. అదే బాధ్యతలో సీబీఎస్‌ఈ విఫలమైంది. రికార్డు స్థాయిలో విద్యార్థులు రీవెరిఫికేషన్, ఆన్సర్ షీట్ కాపీల కోసం దరఖాస్తు చేయడం సాధారణ విషయం కాదు. ఇది విద్యార్థుల్లో బోర్డుపై పెరుగుతున్న అనిశ్చితికి నిదర్శనం. పోర్టళ్లు వరుసగా క్రాష్ కావడం, ఫీజులు పలుమార్లు కట్ కావడం, అప్లికేషన్లు మధ్యలో ఆగిపోవడం వంటి ఘటనలు



'డిజిటల్ ఇండియా' ప్రచారానికి అసలు అద్దం పట్టాయి. ప్రభుత్వ ప్రకటనల్లో కనిపించే సాంకేతిక విజ్ఞానం, ప్రజల అనుభవాల్లో మాత్రం గందరగోళంగా మారుతోంది. ఇక తారుమారైన ఆన్సర్ షీట్ ఘటన పరిస్థితిని మరింత దిగజార్చింది. ఒక విద్యార్థి రోల్ నంబర్‌కు మరో విద్యార్థి సమాధాన పత్రం అప్‌లోడ్ కావడం చిన్న పొరపాటు కాదు. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్నట్టే. తర్వాత సీబీఎస్‌ఈ తప్పును అంగీకరించినా అప్పటికే వేలాది కుటుంబాల్లో భయం వ్యాపించింది. మా ఆన్సర్ షీట్ నిజంగానే మాదేనా? అనే అనుమానం విద్యార్థుల్లో పెరిగింది. హ్యాకింగ్ ఆరోపణలు పరిస్థితిని మరింత ఆందోళనకరంగా మార్చాయి. ఒక విద్యార్థి తాను కేవలం అరగంటలో మూల్యాంకన వ్యవస్థలోకి ప్రవేశించానని చెప్పడం దేశ విద్యా భద్రతపైనే ప్రశ్నలు లేవనెత్తింది. సీబీఎస్‌ఈ ఈ ఆరోపణలను ఖండించినా, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉన్న అనుమానాలు తొలగలేదు. ప్రజల వ్యక్తిగత డేటా, విద్యా రికార్డులు ఎంత భద్రంగా ఉన్నాయన్న ప్రశ్న ఇప్పుడు మరింత తీవ్రమైంది. ఈ మొత్తం వ్యవహారం మరో ప్రమాదకర ధోరణిని కూడా బయటపెట్టింది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలను బలోపేతం చేయకుండా, ప్రైవేట్ ఎడ్యుటెక్ కంపెనీలు, కార్పొరేట్ సాంకేతిక వ్యవస్థలపై ఆధారపడటం పెరుగుతోంది. విద్యను హక్కుగా కాకుండా మార్కెట్ ఉత్పత్తిగా మార్చే విధానాల ఫలితమే ఈ పరిస్థితి. సాంకేతికతను విద్యలో ఉపయోగించడం తప్పు కాదు. కానీ విద్యార్థుల భవిష్యత్తును కార్పొరేట్ ప్రయోగాలకు అప్పగించడం ప్రమాదకరం. ఇది కేవలం సాంకేతిక వైఫల్యం మాత్రమే కాదు. ఇది దేశ విద్యావిధాన దిశను ప్రశ్నించే సంఘటన. విద్యార్థులను 'డేటా'గా చూసే విధానం, ఉపాధ్యాయుల పాత్రను తగ్గించే విధానం, ప్రభుత్వ బాధ్యతలను ప్రైవేటు కంపెనీలకు అప్పగించే విధానం ఇవన్నీకలిసి ఇప్పుడు విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతున్నాయి. కేంద్రప్రభుత్వం 'డిజిటల్ ఇండియా' పేరుతో ప్రచారం చేస్తున్న అభివృద్ధి నమూనా వాస్తవానికి ప్రజల అనుభవాల్లో ఎంత బలహీనంగా ఉందో సీబీఎస్‌ఈ ఘటన మరోసారి నిరూపించింది. ప్రజా వ్యవస్థలను బలోపేతం చేయకుండా కేవలం యాప్‌లు, పోర్టళ్లు, ప్రకటనలతో దేశం ముందుకు సాగదు. ముఖ్యంగా విద్య వంటి అత్యంత కీలక రంగంలో ప్రయోగాలు కాదు, బాధ్యతాయుతమైన విధానాలు అవసరం. విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ ప్రచార నినాదాల కంటే గొప్పది. 'డిజిటల్ ఇండియా' నిజంగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలంటే ముందుగా విద్యావ్యవస్థలో పారదర్శకత, బాధ్యత, మానవీయ దృక్పథం ఉండాలి. లేకపోతే ఈ డిజిటల్ సంస్కరణలన్నీ కార్పొరేట్ ప్రకటనలుగానే మిగిలిపోతాయి. ●

భారత్‌లో ఇక ప్లాస్టిక్ కరెన్సీ!

- ప్రపంచంలోని 60 దేశాల్లో ఇదే చెలామణి
- నకిలీలు, బోగస్‌నోట్లకు సరైన ప్రత్యామ్నాయం

ముంబయి, మే 29: భారత్‌లో చెలామణిలో ఉన్న నగదు కొరత పెరిగిపోవడం, నకిలీలు, బోగస్ నోట్లు దేశంలోకి వెల్లువలా వచ్చిపడుతుండటంతో ఆర్‌బిఐ కొత్తప్రణాళికలకు దిగింది. ఇకపై ఇప్పటివరకూ ముగిస్తున్న కాగితపు నోట్లకు స్వస్తి చెప్పి వాటి స్థానంలో అత్యంత మన్నికైన ప్లాస్టిక్ అంటే పాలిమర్ నోట్లను ముద్రించే అంశాన్ని ఆర్‌బీఐ తీవ్రంగా పరిశీలిస్తోంది. పాట్నా, ముంబైలలో జరిగిన ఆర్‌బీఐ బోర్డు సమావేశాలలో ఈ మార్పుపై క్షుణ్ణంగా చర్చలు జరిగినట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి ప్రపంచ దేశాల్లో ఇప్పటికే ఈ ప్లాస్టిక్ నోట్లు చలామణిలో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60 దేశాలు ప్లాస్టిక్ నోట్లను పాక్షికంగా వాడుతున్నప్పటికీ, ఆరుదేశాలు మాత్రం తమ ఆర్థిక వ్యవస్థ నుంచి కాగితపు నోట్లను పూర్తిగా తుడిచేసి, వంద శాతం పాలిమర్ కరెన్సీని వాడుతున్నాయి. 1988లోనే పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టిన ప్రపంచపు మొట్టమొదటి దేశం ఆస్ట్రేలియా. ప్రస్తుతం ప్రపంచంలో ఈ నోట్లను ఉత్పత్తి చేస్తున్న ఏకైక దేశం కూడా ఇదే. న్యూజిలాండ్‌లో 1999లోనే తన కాగితపు కరెన్సీ మొత్తాన్ని చలామణి నుంచి తొలగించింది. ఇక్కడ 5 నుంచి 100 వరకు అన్నీ ప్లాస్టిక్ నోట్లే చలామణిలో ఉన్నాయి. ఆగ్నేయాసియాలోని సంపన్న దేశం బ్రూనై నకిలీ నోట్ల ముప్పును పూర్తిగా నిర్మూలించడానికి ప్లాస్టిక్ నోట్లను స్వీకరించింది. అలాగే వియత్నాంలో కూడా 2003లో పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టారు. ఇక్కడి కరెన్సీ డాంగ్ పూర్తిగా ప్లాస్టిక్‌తోనే తయారవుతుంది. ఇక 2005లో రొమేనియా దేశంలోని అన్ని నోట్లను పాలిమర్‌గా కరెన్సీగా మార్చిన ఏకైక యూరోపియన్ దేశంగా రికార్డు సృష్టించింది. 1975 తర్వాత కినా అనే సరికొత్త ప్లాస్టిక్ కరెన్సీని పపువా న్యూ గినియా వాడుకలోకి తీసుకొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కరెన్సీకి పెరుగుతున్న క్రేజ్.. కానీ ప్రస్తుతం సింగపూర్, ఇండోనేషియా, మలేషియా, థాయిలాండ్, కెనడా వంటి దాదాపు 60 దేశాల్లో ఈ సరికొత్త సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత బలమైన కరెన్సీ అయిన అమెరికా డాలర్ మాత్రం ఇప్పటికీ పూర్తిగా ప్లాస్టిక్‌తో తయారుకాలేదు. అమెరికా తన కరెన్సీని పత్తి, నారల ప్రత్యేక మిశ్రమంతో తయారు చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచ ధోరణిని బట్టి చూస్తే త్వరలోనే భారత కరెన్సీ రూపాయి కూడా సరికొత్త ప్లాస్టిక్ రూపంలో మన జేబుల్లోకి రావడం ఖాయంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కాగితపు నోట్లను దశలవారీగా తొలగించి, ప్లాస్టిక్ నోట్లను తీసుకురావడానికి ప్రధాన కారణాలు లేకపోలేదు. వాటి తక్కువ ఖర్చు, ఎక్కువ మన్నిక అనే చెబుతున్నారు. సాధారణ కాగితపు నోట్ల కంటే ప్లాస్టిక్ నోట్లు సుమారు రెండున్నర రెట్లు ఎక్కువ కాలం చలామణిలో ఉండగలవని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఈ నోట్లు నీరు, తేమ, మురికిని సులభంగా తట్టుకోవడం పెద్ద ప్లస్ అని అంటున్నారు. ఈ నోట్లు అంత తేలిగ్గా చిరగవు. దీనివల్ల పదేపదే కొత్త నోట్లు ముద్రించే ఖర్చు ప్రభుత్వానికి తప్పుతుంది. అన్నింటికంటే ప్లాస్టిక్ నోట్లను నకిలీ చేయడం లేదా కాపీ కొట్టడం ఎవరికీ సాధ్యం కాదని చెబుతున్నారు. ఇన్ని ప్రత్యేకతలు ఉండటం వల్లనే ఆర్బీఐ కూడా పాలిమర్‌కరెన్సీ వైపు మొగ్గుచూపిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ బ్యాంకునుంచి మాత్రం ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు.

భారత్‌లో నాకు మెగా ఫాలోవర్లు ఉన్నారు!

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

జెరూసలెం, మే 29: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మరోసారి భారత్‌పై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ దేశం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ భారత్‌తో తమకు అద్భుతమైన మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. వెస్ట్ బ్యాంక్‌లో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మాకు సమస్యలు లేని ఏకైక దేశం భారత్‌అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ ఒక అతిపెద్ద శక్తి. ఆ దేశంతో మాకు ఒక ప్రత్యేకమైన సంబంధం ఉంది. ప్రపంచంలోని చాలా దేశాల్లో మా ప్రతిష్ఠకు సవాలు ఎదురవుతోంది. ఇండియాలో మాత్రం మాకు ఎలాంటి సమస్యా లేదు. అక్కడ ఇజ్రాయెల్ పట్ల ప్రజల్లో పిచ్చి అభిమానం ఉంది. అది నిజంగా అసాధారణం అని నెతన్యాహు పేర్కొన్నారు. ప్రపంచంలో మరే దేశం నుంచి లేనంతగా, భారత్ నుంచే తనకు ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అయితే, అంతర్జాతీయంగా ముఖ్యంగా అమెరికాలో నెతన్యాహు ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్‌లో ప్యూ రీసెర్చ్ సెంటర్ విడుదల చేసిన సర్వే ప్రకారం అమెరికాలో 60 శాతం మందికి ఇజ్రాయెల్‌పై ప్రతికూల అభిప్రాయం ఉంది. గత ఏడాది ఇది 53 శాతంగా ఉండేది. అలాగే, 59 శాతం అమెరికన్లు నెతన్యాహు అంతర్జాతీయ వ్యవహారాల్లో సరైన నిర్ణయాలు తీసుకుంటారనే నమ్మకం లేదని వెల్లడించారు. గతంలో కూడా నెతన్యాహు అనేక సందర్భాల్లో భారత్‌పై ప్రశంసలు కురిపించారు. 2018లో తన భార్య సారాతో కలిసి భారత్‌లో పర్యటించినప్పుడు తనకు లభించిన ఆదరణను ఆయన లవ్ ఫెస్ట్ ప్రేమ పండుగగా అభివర్ణించారు.

సిద్దరామయ్య రాజీనామాకు గవర్నర్ ఆమోదం

ఢిల్లీలో మకాంవేసిన సిద్దరామయ్య, డికె శివకుమార్‌లు
మంత్రివర్గ కూర్పు,చేర్పులపై రాహుల్‌తో భేటీ
జూన్ 1 లేదా 4న కర్ణాటక కొత్త సిఎంగా డికె ప్రమాణం

బెంగళూరు, మే 29: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య రాజీనామాను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదించడంతో ప్రస్తుత మంత్రిమండలి కూడా తక్షణమే రద్దయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్దరామయ్యను గవర్నర్ కోరారు. మరోవైపు కర్ణాటకలో నాయకత్వ మార్పు ప్రక్రియను పూర్తి చేసేందుకు అధిష్ఠానం వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గురువారం రాత్రే ఢిల్లీ చేరుకున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశమై కొత్త ప్రభుత్వంపై చర్చిస్తున్నారు. మరోవైపు సిద్దరామయ్య ప్రయాణిస్తున్న విమానం ప్రతికూల వాతావరణం వల్ల మొదట జైపూర్‌కు మళ్లించారు. దీంతో కాస్త ఆలస్యంగా ఆయన కూడా ఢిల్లీ చేరుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీకి సిద్ధమయ్యారు. కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై ఢిల్లీ విమానాశ్రయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సిద్దరామయ్య క్లుప్తంగా సమాధానం ఇచ్చారు. శాసనసభ పక్షం, పార్టీ హైకమాండ్ కలిసి కొత్త నాయకుణ్ని ప్రకటిస్తాయని స్పష్టం చేశారు. తనకు రాజ్యసభ సీటు ఆఫర్ వచ్చినట్లు జరుగుతున్న ప్రచారంపై మాత్రం ఆయన స్పందించలేదు. ఆ ప్రశ్నకు సమాధానం దాటవేస్తూ నేరుగా ముందుకు సాగిపోయారు. డీకే శివకుమార్ కూడా అధిష్ఠానంతో చర్చల తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఇదిలా ఉంటే సిద్దరామయ్య రాహుల్‌గాంధీ, ఖర్గే, కెసి వేణుగోపాల్ వంటి వారిని కలిసి తనవర్గానికి మంత్రిపదవులు ఇవ్వాలని లిస్ట్ ఇచ్చినట్లు సమాచారం. వారిలో తన కుమారుడు యతీంద్ర సిద్దరామయ్య కూడా ఉన్నారు. తనవిధేయులకు దామాషా ప్రకారం మరోవైపు అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ డీకే. శివకుమార్ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టేందుకు దాదాపు మార్గం సుగమమైంది. మంత్రివర్గ కూర్పు, సిద్దరామయ్య డిమాండ్లపైనే అధిష్ఠానంతో ఆయన చర్చిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇవి కొలిక్కి వస్తే ఆయన ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. జూన్ 1 లేదా 4వ తేదీన ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందంటూ పార్టీల వర్గాల ద్వారా తెలుస్తోంది.

చంద్రుడిపై శాశ్వత నగరం!

20 బిలియన్ డాలర్లతో ప్రాజెక్టు

న్యూయార్క్, మే 28 : అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా మరో చరిత్రాత్మక ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతున్నది. చంద్రుడిపై మానవుల శాశ్వత నివాసం కోసం ఓ నగరాన్నే నిర్మించబోతున్నది. 20 బిలియన్ డాలర్ల ఖర్చుతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు 2032 వరకు పూర్తవుతుందని నాసా ప్రకటిం చింది. దీంతో భూమి బయట మాన వులు బతికే మొదటి నివాసం ఇదే కాబో తున్నది. ఈ ఏడాది చివరికల్లా దీన్ని ప్రారంభిస్తారు. మొదట్లో చిన్న క్యాంపు లాగా ప్రారంభించి తర్వాత దాన్ని విస్తరించబోతున్నారు. ఈ నగరాన్ని భూమి మీద నుంచి తీసుకెళ్లే మడతపెట్టగల వసువులతో తయారు చేస్తారు. చంద్రుడి దక్షిణ ధృవంకు దగ్గర్లోనే ఈ నగరాన్ని నిర్మించబోతున్నారు. ఎందుకంటే అక్కడ నీటి నిక్షేపాలు ఉన్నాయి. ఈ నగరం భూమిమీద ఉన్న ఇండ్ల మాదిరిగా ఉండబోతున్నది. అలాగే కఠినమైన పరిస్థి తులను తట్టుకునేలా దీన్ని డిజైన్ చేస్తారు. నాసా అడ్మినిస్ట్రేటర్ జేరెడ్ ఇసాక్‌మాన్ మాట్లా డుతూ.. ఈ ఏడాది చివర్లో చంద్రుడిపైకి సైంటి ఫిక్ వస్తువులను పంపుతామన్నారు. వాటి ద్వా రా ఎక్కడ నగరం నిర్మాణానికి అనువుగా ఉంటుందో సెర్చ్ చేసి వచ్చే సంవత్సరం నుంచి నిర్మాణ పనులు మొదలు పెడుతామన్నారు.

దేశంలో అత్యవసర సేవలన్నింటికీ ఒకే నంబర్ 112: సుప్రీం కోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ, మే 29: దేశవ్యాప్తంగా అందరికీ అన్నింటికీ ఒకే హెల్ప్‌లైన్ నెంబర్ అమలులోకి రాబోతుంది. 112 నెంబర్‌ను దేశవ్యాప్తంగా, ఎమర్జెన్సీ నెంబర్‌గా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లోగా ఈ నెంబర్ అమలయ్యేలాగా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాలకు సూచించింది. సేవ్ లైఫ్ ఫౌండేషన్ అనే రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యం లోని సుప్రీం బెంచ్ దీనిపై విచారణ జరిపి, ఆదేశాలిచ్చింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు ఎమర్జెన్సీ నెంబర్లు అమలులో ఉన్నాయి. పోలీసులకు 100, ఫైర్ సర్వీసెస్ కోసం 101, అంబులెన్స్‌ల కోసం 102, 108, హైవేలపై సహాయం కోసం 1033, మహిళల భద్రత కోసం 1091 నెంబర్లు దేశవ్యాప్తంగా అమలవు తున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వీరిలో ఏ నెంబర్‌కు చేయాల అనే విషయంలో చాలా మంది గందరగోళానికి గురవుతున్నారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అందాల్సిన సహాయం అందడం లేదు అందుకే అన్నింటికీ కలిపి ఒకే ఎమర్జెన్సీ సర్వీస్ నెంబర్ ఉంటే బాగుటుందని సేవ్ లైఫ్ సంస్త కోరింది. ఈ నేపథ్యంలో అన్నింటినీ కలిపి ఒకే నెంబర్‌గా 112 అమలు చేయాలని కేంద్రం సూచించింది. రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరూ అత్యవసర వైద్య సేవలు పొందే హక్కు కలిగి ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన పరిస్తితుల్లో ప్రతి నిమిషం కూడా ముఖ్యమేనని, బాధితుల పరిస్తితి క్షణాల్లోనే విషమించే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అత్యవసర సేవలు ఆలస్యమైతే బాధితుల్ని కాపాడటం కష్టమవు తుందని కోర్టు అభిప్రాయపడింది. త్వరగా స్పందిస్తే బాధితుల్ని కాపాడవచ్చని తెలిపింది. ప్రభుత్వాలు మూడు నెలల్లోగా 112 నెంబర్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తేవాలని ఆదేశిం చింది. ప్రతినెలా నివేదిక ఇవ్వాలని సూచించింది. రోడ్డు ప్రమాదాల్లో సేవలందిం చేందుకు జాతీయ భద్రతా ప్రమాణాలకు అను గుణంగా ప్రభుత్వ, ప్రైవేటు అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాలకు సూచించింది.

ఎన్నో విజయాలు.. వెన్నంటే ఆటుపోట్లు!

అంచలంచెలుగా సిఎం స్థాయికి చేరుకున్న డికెశివకుమార్

బెంగళూరు, మే 29: నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలను వెన్నంటే ఆటుపోట్లు, పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ప్రత్యర్థులకు కనకపుర బండగా పేరుపొందిన డైనమిక్ లీడర్ ఇప్పుడు రాష్ట్ర సీఎం పీఠంపైకి వస్తున్నాడని డిప్యూటీ సిఎం డికెశివకుమార్ అనుచరగణం సంబరపడిపోతోంది. కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ప్రస్తుత ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అంచలంచెలుగా డిప్యూటీ స్థాయికి ఎదిగారు. ఎన్నికలకు ముందు ఆయనే సీఎం అవుతారని భావించినా చివరినిమిషంలో సిద్ధరామయ్య ఆ పదవిని తన్నుకుపోయారు. అయితే ముందుగా కుదిరిన అధికార మార్పిడి ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయడంతో, కర్ణాటక నూతన సారథిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. 1980లలో విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన శివకుమార్, 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, ఇప్పటివరకు ఎనిమిదిసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై అపజయం ఎరుగని నేతగా తన పట్టు నిలుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలం వచ్చిన ప్రతీసారీ డీకే శివకుమార్ ముందుండి సమస్యలను పరిష్కరించేవారు. అందుకే ఆయనకు పార్టీలో ట్రబుల్ షూటర్ అనే పేరు స్థిరపడింది. ఆయన రాజకీయ జీవితంలో అత్యంత కఠినమైన దశ కూడా ఎదురైంది. మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనను అరెస్ట్ చేయడంతో సుమారు 50 రోజులు తీహార్ జైలులో గడపాల్సి వచ్చింది. బీజేపీలో చేరండి, లేదంటే జైలుకు వెళ్లండి అని నాకు రెండు దారులు చూపారు. నేను జైలుకే వెళ్లానని శివకుమార్ ఆ రోజులను పలు సందర్భాల్లో గుర్తుచేసుకున్నారు.

ఆయన జైలులో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ స్వయంగా వెళ్లి పరామర్శించడం అప్పట్లో రాజకీయంగా సంచలనం సృష్టించింది. జైలు నుంచి బయటకు వచ్చాక మరింత బలపడిన శివకుమార్, కెపిసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో అహర్నిశలు శ్రమించారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా, బెంగళూరు నగర అభివృద్ధి శాఖ మంత్రిగా కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీల అమలులో కీలక పాత్ర పోషించారు.

గాలివానకు కూలిపోయిన నిర్మాణంలోని వంతెన

ఆరుగురు కార్మికులు మృతి, మరో ముగ్గురుశిథిలాలకిందే

లక్నో, మే 29: గాలి వానకు నిర్మాణంలో ఉన్న వంతెన భాగం కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మరణించారు. మరో ముగ్గురు శిథిలాల కింద చిక్కుకున్నారు. అధికారులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని హమీర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మోరకందర్ నుంచి కందౌర్ గ్రామం వరకు బెట్వా నదిపై ఒక బ్రిడ్జి నిర్మిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో కొంత మంది కార్మికులు లిఫ్ట్ యంత్రం కింద నిల్చొని ఉన్నారు. అయితే గాలి వాన బీభత్సం వల్ల నిర్మాణంలో ఉన్న వంతెనకు చెందిన ఒక స్లాబ్ కూలిపోయింది. దీంతో ఆధార స్తంభాలు కూడా కూలిపోయాయి. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు, అధికారులు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు.

రూ.34 కోట్లభరణం చెల్లించి ఉరిశిక్ష నుంచి బయటపడిన కేరళవాసి!

తిరువనంతపురం, మే 29: బతుకుదెరువు కోసం ఇరవై ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లిన కేరళకు చెందిన వ్యక్తి తన యజమానిఇంట్లోని బాలుడి మరణానికి కారణమయ్యాడంటూ అక్కడి న్యాయస్థానం ఆయనకు మరణశిక్ష విధించింది. కానీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఆయనకు సహాయం చేయడంతో సుమారు రూ.34 కోట్ల మొత్తాన్ని క్షమాధనంగా చెల్లించి, కేరళకు చేరుకున్నాడు. సొంత దేశానికి చేరుకున్న అతను తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను చూడగానే భావోద్వేగానికి లోనయ్యాడు. కేరళలోని కోజీకోడ్‌కు చెందిన అబ్దుల్ రహీమ్ 2006లో సౌదీ అరేబియా వెళ్లాడు. అక్కడ ఒక దివ్యాంగ బాలుడికి కేర్ టేకర్‌గా చేరాడు. ప్రమాదవశాత్తూ ఆ బాలుడు మృతి చెందడంతో రహీమ్‌పై సౌదీ అధికారులు కేసు నమోదు చేశారు. రహీమ్‌కు క్షమాభిక్ష పెట్టడానికి బాలుడి కుటుంబం నిరాకరించింది. దీంతో 2018లో కోర్టు అతనికి మరణశిక్షను విధించింది. అబ్దుల్ రహీమ్ ఈ శిక్ష నుంచి తప్పించుకోవడానికి ఆ దేశ చట్టాల ప్రకారం భారీ మొత్తంలో చెల్లించాల్సి ఉంటుంది. రహీమ్‌ను ఉరిశిక్ష నుంచి కాపాడటానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మలయాళీలు ఏకమయ్యారు. విరాళాల రూపంలో 15 మిలియన్ల సౌదీ రియాల్స్ సౌదీ కోర్టుకు చెల్లించారు.

ఈ మొత్తం మన కరెన్సీలో సుమారు రూ.34 కోట్లు. క్షమాధనం చెల్లించడంతో సౌదీ కోర్టు అతనిని విడుదల చేసింది.

దక్షిణాదిలో కొలువైన సంపన్న సిఎంలు!

డికె, విజయ్‌ల ఆస్తులు వందల కోట్లు

చెన్నై, మే 29: ముఖ్యమంత్రులంటే ఎంతో నీతినియమాలతో ఉండాలి. సంపన్నులు ఈ పీఠంపైకి రాకూడదన్న భావనతో ఉండే పాతతరం పోకడలు ఇపుడు పోయాయి. ఎంత సంపన్నులైతే అంత పకడ్బందీగా పాలనచేస్తారన్న భావన అటు ప్రజల్లోను, ఇటు రాజకీయ నేతల్లో కూడా గూడుకట్టుకుపోయింది. ఇందులోభాగంగా తాజాగా రెండు దక్షిణాదిరాష్ట్రాల్లో ఉన్న సీఎంలపరిస్థితిని చూస్తే వారి సంపదసృష్టి, వారి విలాసజీవన శైలి ఎలా ఉంటుందో తెలుస్తుంది. విజయ్ స్వతహాగా నటుడే కావడంతో తనదైనశైలిని ప్రదర్శిస్తుంటారు. ఇక కర్ణాటకకు కాబోయే ముఖ్యమంత్రిగా ప్రచారంలో ఉన్న డీకే శివకుమార్ జీవనశైలిలోప్రత్యేకతను చాటుకుంటారు. తన విలాసవంతమైన జీవనశైలిని ఎప్పుడూ దాచుకోలేదు. ఖరీదైన గూచీ స్కార్ఫ్‌లు, లూయీ విటన్ స్టోల్స్, రోలెక్స్, కార్టియర్ వంటి లగ్జరీ వాచ్‌లను ధరించి బహిరంగంగా కనిపిస్తారు. గతంలో తన వాచ్‌లపై విమర్శలు వచ్చినప్పుడు నాకు నచ్చిన వాచ్ ధరించే హక్కు నాకు లేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. 2023 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం ఆయన ఆస్తుల విలువ రూ. 1,413.80 కోట్లు. రియల్ ఎస్టేట్, క్వారీయింగ్, విద్యాసంస్థల ద్వారా ఆయన భారీగా ఆస్తులు కూడబెట్టారు. మరోవైపు తమిళనాడులో తన టీవీకే పార్టీని అతిపెద్ద శక్తిగా నిలిపిన నటుడురాజకీయవేత్త విజయ్ తీరు దీనికి భిన్నం. ఆయనది నిశ్శబ్ద సంపద. తన ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 624 కోట్ల నికర ఆస్తులు ప్రకటించిన విజయ్, డబ్బు విషయంలో చాలా సంప్రదాయబద్ధంగా వ్యవహరిస్తారు. ఆయన తన సంపదలో దాదాపు రూ. 313 కోట్లను కేవలం బ్యాంకు డిపాజిట్లు, సేవింగ్స్ ఖాతాల్లోనే ఉంచారు. ఒకే సేవింగ్స్ ఖాతాలో రూ. 213 కోట్లు ఉండటం గమనార్హం. స్టాక్ మార్కెట్‌లో ఆయన పెట్టుబడులు నామమాత్రం. రూ. 220 కోట్ల విలువైన స్థిరాస్తులు, రూ. 13.5 కోట్లు విలువైన లగ్జరీ కార్ల కలెక్షన్ ఆయనకు ఉంది. డీకే శివకుమార్ తన సంపదను ఆడంబరంగా ప్రదర్శిస్తే, విజయ్ దానిని నిశ్శబ్దంగా దాచుకున్నారు. కానీ వీరిద్దరూ ఒకే మార్పును సూచిస్తున్నారు.

వందేమాతరం ఆలపించకపోవడంపై కేరళ గవర్నర్ అసంతృప్తి

తిరువనంతపురం,మే 29: కేరళంలో వందేమాతరంపై మరోసారి వివాదం చోటుచేసుకుంది. యుడిఎఫ్ పాలసీ అడ్రస్ సందర్భంగా అసెంబ్లీలో వందేమాతరం గేయాన్ని పూర్తిస్థాయిలో పాడకపోవడంపై గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ శుక్రవారంనాడు అసంతృప్తి వ్యక్తం చేసారు. అసెంబ్లీ నుంచి బయటకు వస్తూ మీడియాతో ఆయన మాట్లాడారు. అధికారిక కార్యక్రమాల్లో గవర్నర్ ఎప్పుడు హాజరైనా సరైన ప్రోటాకాల్ పాటించాల్సి ఉంటుందని అన్నారు. కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ముందు, తరువాత ఒక బ్యాండ్ టీమ్ వందేమాతరం గేయంలోని మొదటి చరణాలను మాత్రమే ప్లే చేసింది. దీనిపై గవర్నర్ మాట్లాడుతూ, గవర్నర్ ఎప్పుడు హాజరైనా వందేమాతర గేయాన్ని పూర్తిగానే పాడాల్సి ఉంటుందని అన్నారు. గేయాన్ని ఆలపించలేదు, ప్లే మాత్రమే చేశారు అని చెప్పారు. అసెంబ్లీ స్పీకర్ తిరువాంచూర్ రాధాకృష్ణన్‌తోమాట్లాడానని, ఏం జరుగుతోందో చూద్దామని అన్నారు.

సంక్షిప్తంగా..

బెజోస్ కంపెనీ న్యూగ్లెన్ రాకెట్ పరీక్ష విఫలం

ఫ్లోరిడా, మే 29: బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆర్జిన్ కంపెనీ అంతరిక్ష ప్రయోగాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా ఆ కంపెనీ చేపట్టిన న్యూగ్లెన్ రాకెట్ పరీక్ష విఫలమైంది. ఫ్లోరిడాలోని కేప్ కెనరవల్ లాంచ్ ప్యాడ్‌లో గ్లెన్ రాకెట్ పేలింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని ఆ కంపెనీ వెల్లడించింది. హాట్‌ఫైర్ పరీక్ష సమయంలో లోపాలు తలెత్తాయని ఆ కంపెనీ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నది. బ్లూ ఆర్జిన్ ప్రత్యర్థి స్పేస్ ఎక్స్ కంపెనీ ఆ ప్రమాదం పట్ల సంతాపం తెలిపింది. దురదృష్టకరమైన ఘటన అని వెల్లడిచింది. ప్రయోగ సమయంలో రాకెట్ కింద భాగం నుంచి పొగ వచ్చినట్లు ఓ విడియోలో కనిపించింది. సుమారు 98 మీటర్ల ఎత్తు ఉన్న ఆ రాకెట్ భారీ స్థాయిలో పేలడంతో ఫైర్‌బాల్ ఏర్పడింది. బెజోస్ ఈ ఘటనపై స్పందిస్తూ ఏం జరిగిందన్న దానిపై ఇప్పుడే ఏమీ అంచనా వేయలేమన్నారు.

సిఐఎ మాజీ అధికారి అరెస్ట్, 300 కిలోల బంగారం స్వాధీనం

వాషింగ్టన్, మే 29: అమెరికా గూఢచర్య సంస్థ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సిఐఎ) ప్రపంచంలోనే పెద్ద పెద్ద దేశాధినేతలనే బోల్తా కొట్టించి నిఘా సమాచారం సేకరిస్తుంది. అలాంటి సంస్థనే దోచేశాడు దాని మాజీ అధికారి ఒకరు అతడి ఇంట బంగారం ఖజానా చూసి ఎఫ్‌బిఐ సిబ్బంది అవాక్కయ్యారు. సిఐఎ మాజీ అధికారి డేవిడ్ రష్ ఇంట ఒక్కోటి కిలో బరువున్న 300 బంగారం బిస్కెట్లను అధికారులు గుర్తించారు. వీటితోపాటు 35 లగ్జరీ వాచ్‌లు కూడా బయటపడ్డాయి. వీటిల్లో అత్యంత ఖరీదైన రోలెక్స్ మోడళ్లు ఉన్నాయి.

ఇక, 2 మిలియన్ డాలర్ల నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో డేవిడ్‌ను అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టారు. డేవిడ్ రష్ సిఐఎలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉద్యోగ అవసరాల పేరిట 2025-26 మధ్య ప్రభుత్వం నుంచి భారీ మొత్తంలో బంగారం, నగదు తీసుకున్నట్లు ఎఫ్‌బిఐ చెబుతోంది.

మంటల్లో చిక్కుకుని సిసిఐ తొలిచైర్మన్ మృతి



న్యూఢిల్లీ, మే 29: రాజధానిలోని హౌజ్ ఖాస్ ప్రాంతంలో ఉన్న ఒక నివాసంలో ఘోర ప్రమాదం జరిగింది. ఇంట్లోని ఎయిర్ కండిషనర్ (ఏసీ) ఇండోర్ యూనిట్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తొలి ఛైర్మన్, ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనేంద్ర కుమార్ (80) తీవ్ర పొగ పీల్చడం వల్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన్ను రక్షించే క్రమంలో గాయపడిన కుమారుడు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో ఇంట్లో ఐదుగురు ఉండగా స్థానికులు, పోలీసులు కలిసి వారిని బయటకు తీసుకొచ్చారు. తీవ్ర అస్వస్థతకు గురైన ధనేంద్ర కుమార్‌ను ట్రామా సెంటర్‌కు తరలించినా ఫలితం లేదు.

మహిళలపై లైంగిక దాడుల్లో రష్యా, ఇజ్రాయెల్

న్యూయార్కు, మే 29: ప్రపంచదేశాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్రిక్తతలున్న దేశాల్లో మహిళలపై జరుగుతున్న దాడులపైనా సమితి ఆందోళన వ్యక్తంచేసింది. వివిధ దేశాల్లోని సంక్షోభ ప్రదేశాల్లో లైంగిక హింసపై ఐక్యరాజ్యసమితి వార్షిక నివేదికను విడుదల చేసింది. గత 15 ఏళ్లుగా ఐక్యరాజ్యసమితి ఈ నివేదికను విడుదల చేస్తోంది. ఈసారి ఈ జాబితాలో రష్యా, ఇజ్రాయెల్ బలగాల పేర్లను కూడా చేర్చడం వివాదాస్పదమయింది. నివేదికలో తొలిసారి రష్యా, ఇజ్రాయెల్ పేర్లను ఐరాస చేర్చింది. ఉక్రెయిన్ బందీలపై రష్యా సైనికులు లైంగిక హింసకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో రష్యా బలగాలను నివేదికలో ఐక్యరాజ్యసమితి చేర్చింది.

కాక్రోచ్ జనతాపార్టీ ఎక్స్ ఖాతా పునరుద్ధరణకు ఢిల్లీ హైకోర్టు నో

న్యూఢిల్లీ, మే 29: భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీ తాజా సంచలనాలకు కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. పెద్ద సంఖ్యలో యువత, సెలబ్రిటీలు ఈ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారు. మరోవైపు, ఈ పార్టీ ఎక్స్ ఖాతాను ఇండియాలో నిలిపి వేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఎక్స్ ఖాతాను నిలిపివేయడంపై కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణం లేకుండానే తమ పార్టీ ఖాతాను ఎక్స్ నిలిపి వేసిందంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ పై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ పురుషైంద్ర కుమార్ కౌరవ్ ధర్మాసనం పిటిషన్ ను విచారించింది.

మెట్లపూజలు నిర్వహిస్తున్న భక్తులు

దుర్గమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

ఇంద్రకీలాద్రి, మే 29 ప్రభాతవార్త: దుర్గమ్మని దర్శించుకోడానికి శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వారికి త్వరితంగా దర్శనమయ్యేలా ఛైర్మన్ రాధాకృష్ణ, ఇఒ వికె శీనా నాయక్, పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకున్నారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి హరిబాబు తమ కుటుంబం తరఫున రూ.1,01,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. దాతలకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

దుర్గమ్మ సేవలో విఐపిలు: దుర్గమ్మని శుక్రవారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి హరిహర నాద శర్మ, చత్తీస్ఘడ్ ప్రధాన న్యాయమూర్తి రమేష్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి ఎస్.సవిత దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

చత్తీస్గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్కుమార్ సిన్హాకి, ఎపి హైకోర్టు జడ్జి హరిహరనాథశర్మకి దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

మహానాడులో టిడిపికి భారీగా విరాళాలు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ మహానాడు వైభవంగా జరిగింది. అయితే ప్రతి ఏడాది నిర్వహించే మహానాడును ఈ ఏడాది పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగిన మహానాడు గురువారం ముగిసింది. అయితే ప్రతి ఏడాది మాదిరిగానే మహానాడులో పలువురు నేతలు పార్టీకి విరాళాలు అందజేశారు. ఈ ఏడాది కూడా టిడిపికి మహానాడు సందర్భంగా భారీగా విరాళాలు అందాయి. రెండు రోజులప ఆటు నిర్వహించిన మహానాడులో టిడిపి రూ.25.61 కోట్ల విరాళాలు అందాయి. తొలిరోజైన బుధవారం రూ.13.17 కోట్లు వచ్చాయి. పార్టీ నేతలు, కార్యకర్తల అభిమానులు ఈ విరాళాలు అందజేశారు. దాతలు పేర్లను సీఎం చంద్రబాబు మహానాడు వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అయితే మహానాడులో అత్యధికంగా విరాళం అందించినవారిలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు నిలిచారు. ఒక్క వేమిరెడ్డి దంపతులే రూ.5 కోట్లు విరాళంగా అందించారు. ఈ ఏడాది మహానాడులో అత్యధిక విరాళం అందించింది వీరే, తొలి రోజు అత్యధిక విరాళాలు అందించినవారిలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.1.50 కోట్లు రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ రూ.1.50 కోట్లు ప్రకటించారు. మంత్రులు టీజీ భరత్ రూ.కోటి, బీసీ జనార్దన్రెడ్డి రూ.కోటి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాష్యం రామకృష్ణ రూ.కోటి విరాళం ఇచ్చారు.

కెఎన్ఆర్ బ్యాంకు లావాదేవీలపైనా విచారణ

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: గతంలో జగన్కు పిఎగా పనిచేసిన కెఎన్ఆర్కు సంబంధించిన బ్యాంకు ఖాతాలు లావాదేవీలు చేస్తూ అవాక్కవాల్సిందేనని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. ఎవరి ఖాతాల్లోకి ఎన్ని రూ.కోట్లు వెళ్లాయో ఒక్కొక్కటీ బయటకు వస్తున్నాయని తెలిపారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి4 పథకం ద్వారా పేదలను ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు ఆలోచన చేశారని అన్నారు. గొడ్డలి పార్టీకి కూడా ఒక పి4 ఉందని, అదే పవన్, ప్రాపర్టీ, పైసా, పార్ట్నర్షిప్ అని ఎద్దేవా చేశారు. అడ్డగోలుగా ఆస్తులు సంపాదించడం. ఖజానాలో సొమ్ములు నింపుకోవడమే గొడ్డలి పార్టీ పి4. పవన్, ప్రాపర్టీ, పైసా, పార్ట్నర్షిప్ ద్వారా అనేక మంది లబ్ధిపొందారు. కెఎన్ఆర్ భార్యకు సంబంధించిన బ్యాంకు ఖాతా పరిశీలిస్తే రూ.20 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఒక సాధారణ పీఏ అర్ధాంగి బ్యాంకు ఖాతాలోకి రూ.20 కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి. తిరుపతి, జగ్గయ్యపేట, దర్శి, బోగాపురం ప్రాంతాల్లో ఎకరాలకు ఎకరాలే ఉన్నాయి. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, కడప, తిరుపతిలో హైక్లాస్ అపార్టుమెంట్లు, విల్లాలు ఉన్నాయి. ఆంధ్రా తెలంగాణ, కర్ణాటకలో ఆస్తులు విస్తరించాయి. జర్నలిస్టుగా ఉంటూ చిన్న వ్యాపారాలు చేసి సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పిఎగా ఉన్న వ్యక్తి ఇన్ని కోట్లు బంగారం ఎలా సంపాదించారు. రూ.కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారని బుకాయిస్తున్నారు. సొంత ఇల్లు కూడా లేని సీనియర్ జర్నలిస్టులు వందలమంది ఉన్నారు. సాధారణ పిఎగా ఉన్న వ్యక్తి ఇన్ని కోట్లు బంగారం ఎలా సంపాదించవచ్చో నేర్పించేందుకు కెఎన్ఆర్ ట్రైనింగ్ సెంటర్ పెట్టుకోవచ్చు అని పట్టాభి విమర్శించారు.

విద్యార్థుల భద్రతకోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

విజయవాడ, మే 29 ప్రభాతవార్త: ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినీవిద్యార్థుల భద్రత కోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఇటీవల వెల్లడైన ఇంటర్, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాలయం వసతి గృహాల్లోని విద్యార్దులకు



విద్యార్థులను సత్కరిస్తున్న మంత్రి

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం సన్మానం చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్దులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. వసతి గృహాల్లో మెరుగైన వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బిసి విద్యార్దులను ఉన్నత శిఖరాలకు చేర్చటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాల సహకరిస్తున్నట్లు చెప్పారు. వెనుకబడిన సామాజికవర్గాలకు చెందిన పేదవిద్యార్దులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు మంత్రి వివరించారు. వసతి గృహాల్లో శానిటేషన్, నాణ్యమైన ఆహారం, వసతుల మెరుగుదలపై ప్రతివారం ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహిసు న్నట్లు తెలిపారు. నారా లోకేష్ ప్రవేశపెట్టిన 100 రోజుల యాక్షన్ ప్లాన్ ఫలితంగా గురుకులాలు, హాస్టళ్ళలో చదువుతున్న విద్యార్దులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 3.53లక్షల మంది ఎస్సీ విద్యార్దులకు రూ.917కోట్లు, 2.51 లక్షల మంది ప్రిమెట్రిక్ విద్యార్దులకు రూ.320 కోట్లు విడుదల చేసినట్లు తెలియచేసారు. విద్యార్దుల భద్రత కోసం వసతి గృహాల్లో సిసికెమెరాలు ఏర్పాటు చేయటంతో పాటు శానిటేషన్ కోసం అవుట్సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్యపరిరక్షణకోసం ఆధునిక సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి వివరించారు. ఐఐటి, నీట్ కోచింగ్ కేంద్రాల సంఖ్యను 10కు పెంచి కోత్తగా ఎక్సలెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఈఏడాది 187మంది విద్యా ర్దులు వివిధ జాతీయస్థాయి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారని మంత్రి డోలా వివరించారు. ఈసందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్దులకు నగదుబహుమతులు, మోమెంటోలు అందించి సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులను సత్కరించారు.

ఈకార్యక్రమంలో సాంఘీక గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి యం.యం.నాయక్, ఏపిఎస్డబ్ల్యు ఆర్ఈఐఎస్ కార్యదర్శి ప్రసన్నవెంకటేష్, సాంఘీక సంక్షేమశాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి చేతికి

- 570 మొబైళ్లను బాధితులకు అందజేసిన పోలీసులు

నెల్లూరు క్రైం, మే 29 ప్రభాతవార్త: పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో పనిచేస్తోందని జిల్లా ఎస్పీ డా.అజిత వేజెండ్ల తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరీకి గురైన రూ.1 కోటి 14 లక్షల విలువ గల 570 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు తొమ్మిది విడతలలో మొత్తం 5010 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు వెల్లడించారు. వీటి విలువ సుమారు రూ.10 కోట్లు ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ పోర్టల్ ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. జిల్లా సైబర్ క్రైమ్ బృందం, స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తూ ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్న మొబైల్ ఫోన్లను కూడా ట్రేస్ చేసి బాధితులకు తిరిగి అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవితంలో మొబైల్ ఫోన్ కీలక సాధనంగా మారిందని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ సేవలు, విద్య, ఉద్యోగాలు, వ్యాపార కార్యకలాపాలు అన్నీ మొబైల్ ఫోన్ ద్వారానే జరుగుతున్నాయని చెప్పారు. ఫోన్ పోగొట్టుకున్నప్పుడు ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతారని, అలాంటి ప్రతి బాధితుడికి అండగా నిలవడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సిఈఐఆర్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఐఎంఈఐ నంబర్, మొబైల్ కొనుగోలు బిల్ లేదా బాక్స్, గుర్తింపు కార్డు, కంప్లైంట్ కాపీ, ఒటిపి కోసం కొత్త మొబైల్ నంబర్ వంటి వివరాలతో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల్లో తక్కువ ధరలకు మొబైల్ ఫోన్లు అమ్మే వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బిల్లులు లేకుండా

విక్రయించే మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయవద్దని, సెల్ఫోన్ దుకాణాల నిర్వాహకులు సరైన ఆధారాలు లేకుండా సెకండ్ హ్యాండ్ ఫోన్లను కొనుగోలు చేయరాదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మొబైల్ విక్రయాలపై సమీప పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100/112కు సమాచారం అందించాలని కోరారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడంలో ప్రతిభ కనబరిచిన అన్ని ఎస్హెచ్ఓ, సైబర్ విభాగం సీఐ యం. పూర్ణ చంద్రరావు, డిసిఆర్బి సీఐ రామారావు తదితర సైబర్, సోషల్ మీడియా బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం కలిగిన పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందం నిరంతరం పనిచేస్తోందన్నారు. తమ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు జిల్లా పోలీస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

కర్ణాటక మాజీ మంత్రి వెంకటరమణప్ప కన్నుమూత

పావగడ, మే 29 ప్రభాతవార్త: తుమకూరు జిల్లా పావగడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి వెంకట రమణప్ప(80) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో ఉన్న వెంకట రమణప్పను చికిత్స కోసం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా ఆసుపత్రిలోనే శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. మాజీ మంత్రి వెంకటరమణప్పకు



భార్య శారదమ్మ కూడా ఆరు సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ప్రస్తుతం చిన్న కుమారుడు హెచ్వి వెంకటేష్ పావగడ ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారు. ఇకపోతే.. సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో చేరి పొన్న సముద్రం గ్రామపంచాయతీ మెంబర్ గా, మరదాసనహళ్లి విఎస్ఎస్ఎన్ సొసైటీ అధ్యక్షునిగా పనిచేసి అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో గుర్తింపు తెచ్చుకొని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి పార్టీలో తిరుగులేని నాయకుడిగా తనదైనశైలిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008లో కాంగ్రెస్ పార్టీ నుంచి టిక్కెట్ దక్కకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి ముఖ్యమంత్రి బి.ఎస్ యడియూరప్ప బిజెపి ప్రభుత్వంలో మొదటిసారిగా మంత్రి పదవి చేపట్టి చిన్న పరిశ్రమల శాఖ, పట్టు పరిశ్రమ శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది హెచ్డి కుమారస్వామి నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ జెడిఎస్ కూటమి ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా కొద్ది నెలలు పనిచేశారు. పావగడ పట్టణంలోని గురుభవన మైదానంలో మాజీ మంత్రి వెంకటరమణప్ప పార్థివ దేహాన్ని ప్రజలు అంతిమదర్శనం పొందారు. వెంకటరమణప్ప అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. శనివారం సొంత గ్రామం హనుమంతుని పల్లిలో అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొంటూ సంతాపాన్ని వ్యక్తపరిచారు. అదే విధంగా మాజీ మంత్రి వెంకటరమణప్ప పార్థివదేహాన్ని శుక్రవారం సందర్శించి జిల్లా కలెక్టర్ శుభకళ్యాణ్, ఎస్పీ అశోక్లతోపాటు జిల్లా, తాలూకా స్థాయి అధికారాలు నివాళి అర్పించి సంతాపాన్ని వ్యక్తపరిచారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాలో స్వచ్ఛమైన నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ కోరారు. ఓటర్ల జాబితాను స్వచ్ఛంగా నిర్దిష్టంగా రూపొందించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ 2026 భాగంగా 2002 ఓటర్ల జాబితాలోని ఓటర్ల జాబితా ప్రస్తుత ఓటర్ల జాబితాకి సంబంధించిన ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బిఎల్ఓలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఓటర్ల జాబితాలోని తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, మరణించిన, వేరే ప్రాంతాలకు తరలిపోయిన వారి పేర్లను తొలగించడం ఓటరు జాబితా తయారీ అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకమైన జాబితా రూపకల్పనకు పార్టీలు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో డిఆర్ఒ నరసింహులుతో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఇంటింటా సర్వే చేసే బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఇళ్ళ సర్వే, ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ మరియు తుది జాబితా ప్రచురణ తేదీల గురించి పార్టీలకు వివరించడం జరిగింది. ఫారంలు సమర్పించిన ఓటర్లందరూ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతం కోసం ఓటర్ల జాబితాల స్వచ్ఛతను కాపాడడం కోసం ప్రతి పౌరుడి బాధ్యత అని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేద్దామన్నారు. అందరి సమన్వయంతో ఓటర్ల జాబితా కోసం కృషిచేస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు.

ఇవిఎంల గోడౌన్ తనిఖీ

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాకు సంబంధించి ఇవిఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24గంటలూ నిరంతరం నిఘా, పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మార్గదర్శకాలు ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లాలోని రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు భద్రపరచబడిన ఇవిఎం స్ట్రాంగ్ రూమ్, సిడబ్ల్యూసి గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఇవిఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాలు, సీలింగ్ తదితరాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేసారు. ఇవిఎం గోడౌన్ రిజిస్టర్ నందు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి ౖ, రేణిగుంట తహసిల్దార్ శ్యాంప్రసాద్, పవన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెడదాం'

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి జిల్లాను అక్షరాస్యతలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి అన్ని శాఖలు కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి నరసింహులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్లో శుక్రవారం మధ్యాహ్నం అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతీ ఒక్కరి సమిష్టి కృషితో జిల్లాలో నిరక్షరాస్యత నిర్మూలించవచ్చు అన్నారు. తిరుపతి జిల్లాలో ఈ ఏడాది మొత్తం 86,345 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం అని, దీనికి అన్ని శాఖల సహకారం అందించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరక్షరాస్యత ఒక పెద్ద అవరోధంగా మారిందని దానిని అధిగమించే అందుకు డ్వాక్రాసంఘాలలో, ఉపాధి హామీ నిరక్షరాస్యులను ప్రతీ మహిళను అక్షరాసులుగా తీర్చిదిద్దాలని అన్నారు. జూన్ 30 వరకు నిరక్షరాసులను వాలంటీర్లను గుర్తించి అక్షర ఆంధ్ర యాప్లో నమోదు చేస్తారు. జులైలో తరగతులు ప్రారంభించి మార్చి 2027 వరకు నిర్వహించనున్నారు. వయోజనులకు చదవడం, రాయడంతో పాటు చరవాణి వినియోగం, బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, డిజిటల్ లావాదేవీలు, చట్టాలు ఆరోగ్యంపై అవగాహనతో పాటు ప్రజాప్రయోజనకర యాప్ల పై అవగాహన కల్పించేలా బోధించనున్నారు. అక్షరాంధ్ర ఉల్లాస్ పథకాన్ని విజయవంతం చేయడం లక్ష్యం అక్షరాంధ్ర యాప్లో పేర్లు నమోదును ప్రారంభించాం క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇస్తామని వయోజన విద్య నోడల్ ఆఫీసర్ ఎన్.ప్రసాద్ తెలిపారు.

దళిత, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయి

- ఒంగోలులో బికెఎంయు జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా

ఒంగోలు (కలెక్టరేట్), మే 29 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, పేద వర్గాలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, వారికి తగిన రక్షణ కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బికెఎంయు) జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా విమర్శించారు. ఒంగోలులో జరిగిన బీకేఎంయూ జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ మణిపూర్ సహా పలు రాష్ట్రాల్లో గిరిజనులు, మహిళలపై జరిగిన ఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు. దేశంలో పేదరికం, నిరుద్యోగం, ధరల పెరుగుదల తీవ్రంగా పెరిగాయని, సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయని అన్నారు. కేవలం ఉచిత బియ్యం పంపిణీతో పేదరికం నిర్మూలన సాధ్యంకాదని, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల వల్ల ప్రజలపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. దళితులు, గిరిజనులు, బిసిలు, ఇతర వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల పేద యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా లక్షకు పైగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడటం విద్యా రంగానికి పెద్ద దెబ్బ అని అన్నారు. విద్యార్థుల పుస్తకాలు, విద్యా సామగ్రి, ఫీజులపై పన్నుల భారం పెరగడంతో పేద కుటుంబాల పిల్లలు చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో కూడా వివక్షత పెరుగుతోందని, దళిత, గిరిజన విద్యార్థులపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని గ్రామీణ ప్రాంతాల్లో విస్తరింపజేస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో సహజ వనరులపై హక్కులు కోల్పోతున్న పరిస్థితి నెలకొందని, అడవులపై ఆధారపడి జీవించే ఆదివాసీల జీవన విధానం ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయకుండా కార్పొరేట్ సంస్థలకు కేటాయించడం వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు అందించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. నల్లధనాన్ని వెలికితీసి ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. దేశ సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దళిత, గిరిజన కాలనీల్లో ఇప్పటికీ తాగునీరు, రహదారులు, మురుగునీటి పారుదల, విద్య, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి గ్రామీణ పేదలకు ఏడాది పొడవునా పని కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలు పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక కార్మిక, సామాజిక హక్కులను క్రమంగా బలహీనపరిచే చర్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మహిళలు, వ్యవసాయ కార్మికులు సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం యూనిట్లను ఏర్పాటు చేసి ఉద్యమాలను విస్తృతం చేయాలని సూచించారు. రాజకీయాల్లో కూడా కార్మిక వర్గాల ప్రాతినిధ్యం పెరగాలని, స్థానిక సంస్థల నుంచి శాసనసభల వరకు పేద వర్గాల స్వరం వినిపించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బికెఎంయు జాతీయ అధ్యక్షులు ఎన్. పెరియస్వామి, సిపిఐ జాతీయ కార్యదర్శి అనీ రాజా, జాతీయ, రాష్ట్ర నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎడి పి.కిరణ్ కుమార్కు ఘన వీడ్కోలు

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టరేట్లో అడిషనల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేస్తున్న పి.కిరణ్ కుమార్ను సీఆర్ మీడియా అకాడమీ తరఫున మేనేజర్ ఎం.భాస్కర్ నారాయణ, సిబ్బంది శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పి.కిరణ్ కుమార్ సమాచార శాఖలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. మీడియా, ప్రజా సంబంధాల రంగంలో ఆయన అనుభవం, సేవా దృక్పథం యువ అధికారులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తన సేవా కాలంలో సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్ మీడియా అకాడమీ జూనియర్ అసిస్టెంట్ లవరాజు పీఎస్ శ్రీనివాస జీవన్, సిబ్బంది ఆదిత్య జె.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న విద్యుత్ లైను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ

తిరుపతి, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, కడప జిల్లాల్లో గురువారం రాత్రి బలమైన గాలి, వర్షం కారణంగా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కడప జిల్లాలోని కొండాపురం, మైదుకూరు, మైలవరం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు గ్రామీణ, దువ్వూరు, రాజుపాలెం, చాపాడు మండలాల్లోని 28 గ్రామాల్లోనూ, నెల్లూరు జిల్లాలోని కావలి గ్రామీణ, కొండాపురం, కోవూరు, ముత్తుకూరు, జలదంకి, దగదర్తి, అల్లూరు



మండలాల్లోని 15 గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తెలియజేశారు. బలమైన గాలి, వర్షం కారణంగా ఈ రెండు జిల్లాల్లో 26 ఫీడర్లు, 114 కిలోమీటర్ల మేరకు విద్యుత్ లైన్లు, 213 స్తంభాలు, 131 ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయన్నారు. తద్వారా ఈ రెండు జిల్లాల్లో 19 మండలాలల్లోని 35 గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, ఆయా సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శుక్రవారం మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు.

జనాభా గణన సర్వేను ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ఆకస్మికంగా తనిఖీ

ఆత్రేయపురం, మే .29.(ప్రభాత వార్త). జనాభా గణన సర్వేను ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పరిధిలోని మెర్లపాలెం గ్రామంలో జరుగుతున్న జనాభా గణన సర్వేను గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గణన సిబ్బంది నమోదు చేస్తున్న సర్వే వివరాలను పరిశీలించారు. ప్రతి ఇంటిని తప్పకుండా సందర్శించి పూర్తి స్థాయిలో సమాచారం సేకరించాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి కుటుంబ సభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. ఏ ఇంటి వివరాలు మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు జనాభా గణన ప్రభుత్వ ప్రణాళికల అమలులో ఎంత ముఖ్యమో వివరించారు. ఈ కార్యక్రమములో మెర్లపాలెం పంచాయితీ కార్యదర్శి, బి.వెంకట సురేష్, గ్రామ రెవెన్యూ అధికారి, పి.శేషగిరి బాబు, జనాభా గణన సూపర్ వైజర్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

గ్రామాల్లో నీటిఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి. ఎమ్మెల్యే యం. శిరీషాదేవి

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త గ్రామాల్లో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా సచివాలయ సిబ్బంది ప్రత్యేకంగా దృష్టిని సారించాలని ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అధికారులకు సూచించారు. శుక్రవారం వట్టిగడ్డ గ్రామంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. విద్యుత్, మంచినీరు సరఫరా లో సమస్యలు ఉంటే సంబంధిత పరిష్కరించి నేరుగా తెలియజేయాలన్నారు. అనంతరం లాగరాయి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త గొర్లె సీతారామం అనారోగ్యంతో మరణించడంతో కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. రూ. 10 వేలు సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. పి. ఐ. ఐ. సి డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఏ. యం. సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, జెట్టి మధు, పెద్దాడ నూకరాజు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి సతీ వియోగం..

అంబాజీపేట,మే 29.(ప్రభాతవార్త)ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గౌరవ అధ్యక్షులు,దళిత నాయకులు నాగాబత్తుల నరసింహమూర్తి సతీమణి నాగాబత్తుల లక్ష్మి (65) శుక్రవారం మృతి చెందారు.ఈమె నందంపూడి గ్రామ పంచాయితీ వార్డు సభ్యురాలుగా పనిచేసారు.వీరికి ఇరువురు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. వీరు కుటుంబ సమేతంగా తమిళనాడు పరిసర ప్రాంతాలకు పర్యటనకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో అస్వస్థతకు గురయ్యారు.వెంటనే కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరంలోని బొల్లినేని హాస్పిటల్ కి చికిత్స కోసం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆమె మృత దేహాన్ని స్వగ్రామం నందంపూడికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు దళిత సంఘ నాయకులు నరసింహమూర్తిని, కుమారులు సందీప్,శశి లను పరామర్శించి,సంతాపం వ్యక్తం చేశారు.

హెచ్‌పివి వ్యాక్సిన్‌తో బాలికలకు కాన్సర్ ముందస్తు నివారణ

-స్టేట్ యుడబ్ల్యు ఐఎన్ టెక్నికల్ ఆఫీసర్. డాక్టర్. శృతి .

ఆత్రేయపురం, మే .29.(ప్రభాత వార్త). 14 సంవత్సరాల బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల గర్భాశయ ముఖ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని. స్టేట్ యుడబ్ల్యు ఐఎన్ టెక్నికల్ ఆఫీసర్. డాక్టర్. శృతి అన్నారు .క్యాన్సర్ ముందస్తు నివారణకు 14 సంవత్సరాల బాలికలు కౌమార దశలోనే హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని అని చూచించారు .ఆత్రేయపురం, ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం హెచ్ పి వి వ్యాక్సిన్ సెషన్ ను స్టేట్ యుడబ్ల్యు ఐఎన్ టెక్నికల్ ఆఫీసర్. డాక్టర్. శృతి పరిశీలించారు. వ్యాక్సిన్ రూమ్ లో ఉన్న ఐఎల్ఆర్ ను తనిఖీ చేశారు. 14 సంవత్సరాల బాలికలు అందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల గర్భాశయ ముఖ క్యాన్సర్ రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఈ టీకా వలన ఎటువంటి దుష్పరిణామాలు ఉండవని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి. డాక్టర్. పి.సౌమ్య, సి హెచ్ ఓ టి.అరుణ కుమారి, ర్యాలి వైద్యాధికారు డాక్టర్ యస్ .సాయి కిరణ్, డాక్టర్ బి. వినీత, సూపర్ వైజర్, వైద్య సిబ్బంది, ఆశాలు, పాల్గొన్నారు.

బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు కిషోరి వికాసం

శంఖవరం, మే 29, ప్రభాతవార్త బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయినింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారిని విజయలక్ష్మి పేర్కొన్నారు. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామ సచివాలయంలో లో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మీ ఆదేశాల మేరకు ప్రాజెక్ట్ సిడిపిఓ శ్రీమతి పర్వత వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో "కిషోరి వికాసం" సమ్మర్ క్యాంపెయిన్లో భాగంగా కౌమార బాలికలకు మరియు కౌమార బాలురకు వేర్వేరుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణ అధికారి జె. విజయ మాట్లాడుతూ మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "కిషోరి వికాసం" వేసవి సమావేశాలు మే 1వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల కౌమార బాలికలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో చేపడుతున్నట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ఆరోగ్యం, పోషణ, వ్యక్తిత్వ వికాసం, విద్య యొక్క ప్రాముఖ్యత, లైంగిక మరియు ప్రజనన ఆరోగ్యం, బాల్య వివాహాల నివారణ, బాలల రక్షణ వంటి అంశాలపై గ్రామ మరియు వార్డు స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా కౌమార దశలో ఉన్న బాలబాలికలకు సరైన మార్గదర్శకత్వం అందించడం, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం మరియు సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి సహాయపడటం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు."ఈరోజు చదువు — రేపటి మంచి భవిష్యత్తు" అనే భావనతో ముందుకు సాగాలి అని కిషోర్ బాలురు మరియు బాలికలకు చెప్పడం అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ రజని,కౌమార బాలికలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఋతుక్రమం ఆరోగ్య నిర్వహణ ప్రాముఖ్యత తెలుసుకోవాలి



యు.కొత్తపల్లి, మే 29(ప్రభాతవార్త) ఋతుక్రమం పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య రక్షణ, పోషకాహారంపై మహిళలు, కిషోర బాలికలు సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని వైద్య నిపుణులు అన్నారు. మే 28న ప్రపంచ ఋతు పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక సురక్షా ప్యాలస్ లో ఋతుక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) ఆధ్వర్యంలో బ్రోస్ (దీ=ఉబో) స్వచ్ఛంద సంస్థ, ఎవిడెన్స్ యాక్షన్, గ్రీన్ కో సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు మాట్లాడుతూ ఋతుక్రమంపై ఉన్న అపోహలు తెలుసుకోవాలని సూచించారు. ఈ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు వివరించారు. జాగ్రత్తలు తీసుకోకపోతే కలిగే అనారోగ్య పరిస్థితులను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాడా పీడీ డా. ఎన్.వి. శివరామ్ ప్రసాద్, ఏపిడీ వసంత మాధవి, గైనకాలజిస్టులు వరలక్ష్మి, ఆశా రమ్య, డా. జ్యోతుల శ్రీనివాస్, సీడీపీఓ శ్రీకళ, రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ డా. రామ్మోహన్, నాగమణి, అంగన్‌వాడీ, ఆరోగ్య, ఉపాధ్యాయ, వెలుగు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

బడి పిలుస్తోంది సర్వేని జిల్లా విద్యాధికారి పరిశీలన



రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త రాజవొమ్మంగి మండల కేంద్రంలో జరుగుతున్న బడి పిలుస్తోంది సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా విద్యాధికారి శ్రీరామమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠ్య పుస్తకాలను భద్రపర్చిన గదిని చూసారు. పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ లను పాఠశాలలు ప్రారంబానికి ముందే చేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో సి. యం. ఓ చిన్నబాబు, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్య రెడ్డి, సిఆర్పీలు డి. శ్రీనివాస్, ఎన్. విష్ణువర్ధన్, వి. మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది ఏసుబాబు పాల్గొన్నారు.

ఓట్ల చేర్పులు, మార్పులపై నిరంతర నిఘా ఉంచాలి..

- పార్లమెంట్ పరిశీలకులు మురళి రాజు

ప్రత్తిపాడు మే 29 ప్రభాతవార్త: ఓట్ల చేర్పులు,మార్పులపై నిరంతర నిఘా ఉంచాలని పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజులు అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ఆచంట నియోజకవర్గస్థాయి ప్రత్యేక అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. తూర్పుపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. నియోజకవర్గంలోని బూత్ లెవెల్ ఏజెంట్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ప్రసాదరాజు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు మురళీకృష్ణంరాజు, పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమని, ప్రతి బూత్ పరిధిలో అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేలా ఏజెంట్లు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనర్హుల ఓట్ల తొలగింపు, తప్పుల సవరణలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ యనమల నాగార్జున యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీలు సమన్వయంతో పనిచేసే 'సార్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ అవగాహన సదస్సులో జెడ్పీటీసీలు గుంటూరు పెద్దిరాజు, గౌరి సుభాషిణి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు డి.వి.డి. ప్రసాద్, జిల్లా సార్ పరిశీలకులు కామన నాగేశ్వరరావు, పడాల కిషోర్ రెడ్డి, స్టేట్ బూత్ కమిటీ సెక్రటరీ ఉమా శంకర్ రాజు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి పాల్గొన్నారు.అదేవిధంగా ఎంపీపీ వాసిరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి గుబ్బల వీర్రబ్బాయి, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ సత్తి వెంకటరెడ్డి, బీసీ సెల్ స్టేట్ సెక్రెటరీ చింతపల్లి గురుప్రసాద్, స్టేట్ యూత్ వింగ్ సెక్రెటరీ వేణుమాధవరెడ్డి, పోడూరు మండల అధ్యక్షులు పిల్లి నాగన్న, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు పోతుమండి రామచంద్రరావుతో పాటు ప్రజా ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

మద్యం, గంజాయి సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: సీఐ ఎం. గజేంద్ర కుమార్

అడ్డతీగల,మే 29, ప్రభాతవార్త అడ్డతీగల సీతపల్లి జంక్షన్‌లో శుక్రవారం సాయంత్రం అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక నిఘా పెట్టారు.జంక్షన్ గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు లేని పలు వాహనదారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన కొన్ని వాహనాలకు అపరాధ రుసుము కింద 2,000 రూపాయలు విధిస్తున్నట్లు సీఐ గజేంద్ర కుమార్ మీడియాకు తెలిపారు.వాహన తనిఖీల అనంతరం సీఐ వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. వాహనానికి సంబంధించిన పత్రాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలి.మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. అలాంటి వారిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటాం. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకే ఈ తనిఖీలని, వాహనదారులు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ గజేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు.

మామిడి పండ్లతో అపర్ణ అమ్మవారికి అలంకరణ

గొల్లప్రోలు, ప్రభాత వార్త గొల్లప్రోలు మండల పరిధి తాటిపర్తి గ్రామంలో వేంచేసి యున్న అపర్ణా అమ్మవారిని గుమగుమలాడే బంగినపల్లి మామిడి పండ్లతో అలంకరణ చేశారు.అధిక జేష్ట మాసం శుక్ల పక్ష చతుర్దశి శుక్రవారం పర్వదినాన్ని పరిష్కరించుకొని అపర్ణ అమ్మవారిని ప్రతి ఏడాది మామిడి పండ్లతో అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. తెల్లవారుజాము నుండే అమ్మవారికి సహస్ర కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి మామిడి పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. మామిడి పండ్లు అలంకరణలో ఉన్న అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొంపట్ల సత్యనారాయణ,ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి ప్రభాకర్ శాస్త్రి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

క్లస్టర్ ఇంచార్జ్‌లకు ఘన సన్మానం నిర్వహించిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్:

జగ్గంపేట, మే 29 (ప్రభాత వార్త) టీడీపీ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గంలో మహానాడును విజయవంతం చేసిన క్లస్టర్ ఇంచార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులను ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఘనంగా సన్మానించారు. క్లస్టర్ ఇంచార్జ్‌లు కన్నబాబు, అడపా భరత్ కుమార్, జాస్తి వసంత్, పాలకుర్తి ఆదినారాయణ, బస్వా సూర్య ప్రకాష్ రావు (చినబాబు), దేవరపల్లి మూర్తి, పాఠం శెట్టి మురళి కృష్ణ, కుర్ల చినబాబు మండల అధ్యక్షులు జీను మణిబాబు, పిల్ల చంటిబాబు, వీరం రెడ్డి కాశి బాబు, పోతుల మోహన్రావు లను జ్యోతుల నెహ్రూతో పాటు కాకినాడ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ కలసి సన్మానించారు.పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుంది. కష్టపడిన కార్యకర్తలను సన్మానించడం అంటే మనల్ని మనం సన్మానించుకోవడమే. ఇది మంచి సాంప్రదాయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముసిరెడ్డి నాగేశ్వరావు పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు:

జగ్గంపేట మే 29 (ప్రభాతవార్త) జగ్గంపేట మండలం కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షులు సామాజిక సేవకులు ముసిరెడ్డి నాగేశ్వరరావు పుట్టినరోజును ఎంఎన్ఆర్ యూత్ సేవా కార్యక్రమాలతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించింది.జగ్గంపేట ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ వద్ద 500 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. పేదల మధ్య కేక్ కట్ చేసి, వారి ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమం మొత్తం ఆడంబరాలకు దూరంగా, సేవే పరమావధిగా సాగింది.ఎంఎన్ఆర్ ప్రతినిధులు బిక్కిన బాబి, కాకరపల్లి కామేష్ మాట్లాడుతూ, నాగేశ్వరరావు నిత్యం ప్రజా సమస్యలపై స్పందిస్తాడని తెలిపారు. ఉదయం లేచింది మొదలు గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తానే ముందుంటాడని చెప్పారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సహకారంతో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, సిమెంట్ రోడ్లు, త్రాగునీరు, మౌలిక వసతులపై నిరంతరం కృషి చేస్తున్నాడని వివరించారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న నాగేశ్వరరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ యూత్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భగవాన్ బాలయోగేశ్వరుల ఆశ్రమాన్ని సందర్శించిన పలువురు అధికారులు.

ముమ్మిడివరం మే 29(ప్రభాతవార్త)ప్రశాంతతకు నిలయమైన భగవాన్ బాలయోగిశ్వరుల ఆశ్రమాన్ని శుక్రవారం తెలంగాణ కు చెందిన పలువురు అధికారులు పర్యావరణ,అటవీ శాఖ,సచివాలయ సెక్షన్ అధికారి అడబాల శేష శైలజ తో పాటు జిల్లా సివిల్ సప్లయి అధికారి ఏ.ఉదయ్ భాస్కర్ లు శుక్రవారం ఆశ్రమాన్ని సందర్శించారు.నగర పంచాయతీ పరిధిలోని పెద,చిన బాలయోగేశ్వరుల ఆశ్రమం యొక్క విశిష్టతను కుటుంబ సభ్యుడు కటికిదల నాని వివరించారు. ఈ సందర్భంగా సందర్శకులను దుశాలువా కప్పి ఘనంగా సత్కరించి, ఆశ్రమ విశిష్టతను తెలిపే పుస్తకాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెదుళ్లమ్మ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

సీతానగరం, మే 29, (ప్రభాతవార్త) :చినకొండేపూడి గ్రామ దేవత వెదుళ్లమ్మ తల్లి జాతరను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుకొండ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి తెలిపారు. శుక్రవారం సీతానగరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30, 31 తేదీల్లో జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 200 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నాలుగు ప్రాంతాలలో (సూర్య చంద్ర స్కూల్ సమీపంలో, మేకుల ఫ్యాక్టరీ వద్ద, బొట్టుల రాజుగారి ఇంటి వద్ద వాలీబాల్ కోర్టు సమీపంలో, దాసు గారి పెట్రోల్ బంక్ పక్కన) పార్కింగ్ స్థలాలను కేటాయించామని, భక్తులందరూ పోలీసులకు సహకరించి నిర్దేశిత ప్రాంతాల్లోనే వాహనాలు నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి. వినయ ప్రతాప్ పాల్గొన్నారు.

పాలచర్ల అనంతలక్ష్మి స్మృత్యర్థం: మజ్జిగ పంపిణీ, శాశ్వత చలివేంద్రం ప్రారంభించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి:

జగ్గంపేట మే 29 (ప్రభాతవార్త)పాలచర్ల అనంతలక్ష్మి జ్ఞాపకాలను సేవా సౌరభాలుగా మార్చుతూ, సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేస్తున్న ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని మోహన్ సాయి కృష్ణ రెసిడెన్సీ వద్ద మానవీయ కార్యక్రమం చేపట్టడం జరిగింది అని అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తెలియజేశారు. భానుడి భగభగలతో అలమటిస్తున్న పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు, స్థానిక ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఎండల తీవ్రత నుండి ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పించే సంకల్పంతో, 365 రోజులు అందుబాటులో ఉండేలా శీతల ఫిల్టర్ వాటర్‌తో కూడిన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆయన అన్నారు"మనిషి జీవితంలో సేవాభావం కన్నా గొప్పది మరొకటి లేదు" అన్న పాలచర్ల అనంతలక్ష్మి మాటలే స్ఫూర్తిగా, ఆమె చూపిన మానవతా మార్గంలో నడవడం ఒక అదృష్టంగా భావిస్తున్నాం అని నాగేంద్ర చౌదరి అన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. "మాతృదేవోభవ" అనే భావనను సజీవంగా నిలుపుతూ, అమ్మ జ్ఞాపకాలను సేవ రూపంలో కొనసాగించడం జీవితకాల బాధ్యత. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతాం అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

ఈ. వి. ఎం గోడౌన్ ను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్

ముమ్మిడివరం, మే 29: ప్రభాత వార్త ఈవీఎం, వీవీప్యాట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు గోదాముల పటిష్ట భద్రత కల్పించడం జరిగిందని.అయిన ప్పటికీ నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖో శ్రీ నైడియాదేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మండల పరిధిలోని ముమ్మి డివరం ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తు నందు భద్రపరిచిన గోదా ముల సీళ్ళు ఆమె రెవెన్యూ ఎన్నికలు అగ్నిమాపక పోలీస్ శాఖల అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శ కాలకు అనుగుణంగా ప్రతి నెల నిర్వహించే సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగం గా సీసీ కెమె రాల పని తీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరిక రాలను పరిశీలించి అనంతరం పర్యవే క్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జా యింట్ కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగు ణం గా ఈవీఎం, వీవీ ప్యాట్లను భద్రపరుస్తున్న గోదాము సిళ్ళు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటి కప్పుడు సమగ్ర నివేదికను అందిం చడం జరుగుతోంద న్నారు.గోదాము వద్ద విధులు నిర్వ హిస్తున్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉం టూ సీసీ కెమెరాల పర్యవేక్షణ తో గట్టి నిఘా ఉంచాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్ట మైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశిం చారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా ఆమె పరిశీలించారు. ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ తో పాటుగా ముమ్మిడివరం తహసిల్దార్ టి.సుభాష్ డిప్యూటీ తాహసిల్దార్ శివరాజ్, గణేష్, ఏపీ ఈ డబ్ల్యూ సి డివిజ నల్ ఇంజనీర్ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు

ఎవరి పరిపాలనలో అభివృద్ధి జరిగింది

-మహిళామార్టు మూసివేతపై నిలదీత

యు.కొత్తపల్లి, మే 29(ప్రభాతవార్త) :మీ పరిపాలనలో ఏ అభివృద్ధి జరిగిందీ.. అంటూ టీడీపీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీల ప్రజాప్రతినిధులు ఒకరినొకరు నిలదీసుకున్నారు. ఎంపీపీ కారే సుధ అధ్యక్షతన ఎంపీడీవో లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం తూతూమంత్రంగా జరిగినా కొండెవరం ఎంపీటీసీ దుళ్ళ సత్తిబాబు, వైఎస్ఆర్ సీపీ కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావుల మధ్య ఎవరి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసంటూ నిలదీసుకున్నారు. ఇళ్ళ స్థలాలు, వ్యక్తిగత ఇళ్ళు, పింఛనుల మంజూరులో లబ్ధిదారులకు అన్యాయం జరిగిందో ప్రజలకు తెలుసంటూ విమర్శించుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉప్పాడలో అట్టహాసంగా ప్రారంభించిన మహిళా మార్టు మూసివేతపై ఏపీయం మల్లేశ్వరరావును నిలదీసారు. సరుకులు ఉన్నాయా లేదా, అమ్మకాలు జరుగుతాయా లేదా, నిర్వహణ సొమ్ము అసలు ఏమైనట్టు, మహిళా సంఘాల సభ్యుల నుంచి సేకరించిన సొమ్ము వారికి తిరిగి ఇస్తారా లేదా అంటూ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసరావు అడిగారు. దీంతో తాను బదిలీపై వచ్చి కొన్ని నెలలే అవుతుందని మార్టు అమ్మకాల పై జరిగిన విచారణ ఉన్నతాధికారుల వద్దే ఉందన్నారు. ప్రజల సమస్యలపై చర్చించవలసిన సభ్యులు మాత్రం రావడం సంతకాలు చేసి పోవడం మాత్రమే జరుగుతుంది. సమావేశంలో వైస్ ఎంపీపీ చెట్టుబత్తిన సురేష్ కుమార్, జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ పలువురు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెమోరియల్ క్రికెట్ టోర్నీ విజేత తాళ్లరేవు.

తాళ్లరేవు, మే 29 (ప్రభాతవార్త) :గత 12 రోజులుగా తాళ్లరేవు హైస్కూల్ గ్రౌండ్ లో జరిగిన పువ్వల ప్రసాద్ క్రికెట్ మెమోరియల్ టోర్నీ విజేతగా తాళ్లరేవు నిలిచింది. రన్నరఫ్ స్థానాన్ని పటవల కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఫైనల్ పోటీ ప్రారంభం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు టాస్ వేసి క్రీడాకారులను ప్రోత్సహించారు. విజేత తాళ్లరేవు జట్టుకు రూ. 10వేలు నగదును శీలలంక గ్రామ ప్రజలు, మల్లాడి వీరబాబు ట్రోఫీ సమకూర్చారు. ద్వితీయ స్థానం సాధించిన పటవల జట్టుకు విత్తనాల కరిమల స్వామి రూ.6,666 నగదు, రన్నర్ కప్ సమకూర్చారు. విజేతలకు జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు బహుమతులను అందజేశారు. ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ముమ్మిడి సందీప్ ప్రత్యేక అవార్డు అందుకున్నారు. పటవల జట్టు నుంచి బెస్ట్ బౌలర్ దివాకర్, తాళ్ళరేవు జట్టు నుంచి బెస్ట్ బ్యాట్స్మెన్ గా సందీప్ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, కూటమి నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

ప్రత్తిపాడులో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గోదావరి విభాగ్' సదస్సు..

ప్రత్తిపాడు మే 29 ప్రభాతవార్త: భారతదేశం తన పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని, అందుకోసం ప్రతి ధర్మ ప్రచారకుడు నిరంతరం శ్రమించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర సహ సంయోజకులు ముద్దు సాయిరామ్ పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం యరకంపాలెంలోని శ్రీ స్కంద దేశికాశ్రమంలో నిర్వహించిన గోదావరి విభాగ్ (ఐదు జిల్లాల) సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సనాతన ధర్మం దారి తప్పకుండా కాపాడటం, ప్రతి భారతీయుడిని ధర్మ రక్షణకు సిద్ధం చేయాల్సిన బాధ్యత ప్రచారకులపై ఉందన్నారు.ముందుగా లక్ష్మణానంద స్వామీజీ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ, ధర్మ పరిరక్షణకు సంస్థ ప్రతినిధులు చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం మెట్టిచింత, ఉలిగోగుల పల్లెల్లో నగర సంకీర్తన, సత్సంగం కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథం, నందూరి కృష్ణ, జిల్లా కన్వీనర్ కంబాల నారాయణ రావు, జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘు, జిల్లా పరియోజన ప్రముఖ్ కొప్పన కోటేశ్వరరావు, వివిధ జిల్లాల, ఖండ, మండలాల ధర్మ ప్రచారకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

-- నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు

ప్రత్తిపాడు, మే 29 ప్రభాతవార్త: ప్రత్తిపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు ముమ్మర పర్యటనలు చేపట్టారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి, సీనియర్ నాయకులను, వివిధ సంఘాల పెద్దలను మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా సహకరించాలని ఆయన కోరారు.ప్రత్తిపాడు మండలంలో ని ఒమ్మంగి గ్రామంలో పిలోషిప్ అధ్యక్షులు వల్లూరి రత్నంను ఉమ్మిడి వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి, పార్టీకి మద్దతు ప్రకటించాలని, సహకరించాలని అభ్యర్థించారు.అలాగే శరబవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్వనాధం సత్యనారాయణ, కేశవరపు వెంకటరమణ, సింగిడి లక్ష్మిలను కలిసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చించారు.చింతలూరు సీనియర్ నేత మైలపల్లి సత్యనారాయణను కలిసి పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు.కొత్తూరు గ్రామంలో గొర్ల చంటి అబ్బాయి నివాసానికి వెళ్లి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.పోతులూరు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ మోయేటి సూర్యప్రకాశరావు, ఆయన కుమారుడు మోయేటి నారాయణలను కలిసి పార్టీ అభ్యున్నతి కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, దొడ్డిపట్ల సుబ్బరాజు, గోపు అబ్బులు, బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో పర్యవేక్షణ కరవు

-కాట్రేనికోన మండలంలో తూతూ మంత్రంగా పనులు : అధికారుల పర్యవేక్షణ కరువుపై ఆరోపణలు

కాట్రేనికోన, మే 29:(ప్రభాతవార్త) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పనుల్లో పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని కాట్రేనికోన మండలంలోని పలు గ్రామాల కూలీలు, ప్రజలు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు, సిబ్బంది ఎక్కడా కనిపించడం లేదని, దీంతో పలుచోట్ల పనులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని వాపోతున్నారు.మస్టర్ రోల్‌కే పరిమితం : మండలంలోని పలు గ్రామాల్లో కాలువలు , పంటబోదెలు పూడికతీత, చెరువుల పునరుద్ధరణ, పనులు జరుగుతున్నాయి. అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయికి రాకుండానే మేట్ల సాయంతో మస్టర్లు వేసి, ఆన్‌లైన్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. "మేము ఉదయం 6 గంటలు కే పని ప్రదేశానికి చేరుకుని పనిచేస్తే , సదరుసిబ్బంది మాత్రం ఎక్కడ కనిపించడం లేదంటున్నారు. కాగా కాట్రేనికోన ఏపీవో అకస్మాత్తుగా బదిలీ అవ్వడంతో ఈ శాఖ ను పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఇప్పటివరకు పనిచేసిన ఏపీవో స్థానంలో మరొకరు చేరకుండానే ప్రస్తుతమున్నా అధికారికి రిలీవ్ ఇచ్చేశారు. మరొక ఏపీవో ఇప్పటికీ చేయకపోవడమే ఈ పనుల పర్యవేక్షణ కరువయ్యింది. ఎంపిడివో కొన్ని చోట్ల పర్యవేక్షిస్తున్న అన్ని చోట్ల ఆయన చూడటం కష్టం. సంబంధిత అధికారి ఉంటే అంత ఇబ్బంది ఉండదు అని ప్రజలు అంటున్నారు.నాణ్యత ప్రశ్నార్థకం : పర్యవేక్షణ లేకపోవడంతో చేపట్టిన పనుల నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. కాలువల్లో కొలతల మేరకు పూడిక తీయడం లేదని, రోడ్లకు వేసిన మట్టి వారం తిరగకుండానే కొట్టుకుపోతోందని స్థానికులు చెబుతున్నారు. "కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు కానీ, పని మాత్రం 10 పైసలకు కూడా పనికిరావడం లేదు అని అన్నదాతలు అంటున్నారు. చేసిన పంట బోదెలు, కాలువల పని నాణ్యత తో చేపడితే అందరికీ ఉపయోగకంగా ఉంటుందని, అధికారులు నూతన ఏపీవోను నియమించి ఈ శాఖకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనదారుల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

ముమ్మిడివరం మే 29(ప్రభాత వార్త) ముమ్మిడివరం మండలంలోని అన్నంపల్లి టోల్‌గేట్ వద్ద పోలీసుల రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం శుక్రవారం ముమ్మిడివరం సీఐ మోహన్ కుమార్ ఎస్సై జ్వాల సాగర్ తో కలిసి నిర్వహించారు. ఎదురులంక నుండి చించినాడ బ్రిడ్జి మార్గంలో పెరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టనున్నమని తెలిపారు "ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ కుమార్ తెలిపారు హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పోలీసుల సూచించారు వేగంగా డ్రైవింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు హెల్మెట్ ధరించిన వారిని పోలీసులు అభినందించారు.హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి అవగాహన కల్పించారు."జరిమానా భయంతో కాదు... ప్రాణాల భద్రత కోసం హెల్మెట్ ధరించాలి సి.ఐ మోహన్ కుమార్. ఎస్ఐ జ్వాలాసాగర్, ఎస్ఐ రవీంద్రబాబు తదితర పోలీసులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

దర్జాగా ఫైనల్లో గుజరాత్

క్వాలిఫయర్-1లో మిస్సయితే, క్వాలిఫయర్-2లో అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ ఆశలను గల్లంతు చేస్తూ గుజరాత్ టైటాన్స్ దర్జాగా ఫైనల్లో ప్రవేశించింది. మొదట పేస్ చతుష్టయం రబడ, హోల్డర్, సిరాజ్, ప్రసిద్ధ్... రాజస్థాన్‌ను 214 పరుగులకే కట్టడి చేయగా... ఆ తర్వాత శుభ్‌మన్ గిల్ సెంచరీకి తోడు సాయి సుదర్శన్ మెరుపులతో లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ అందుకుంది. గుజరాత్ టైటాన్స్‌పై 8 వికెట్ల తేడాతో నెగ్గి ఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం ఆర్సీబీతో ట్రోఫీ పోరుకు రెడీ అయింది.

గిల్ సూపర్ సెంచరీ

న్యూచండీఘర్: ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ఆల్‌రౌండ్‌షో చేసింది. రాయల్స్ ఉంచిన 215 లక్ష్యాన్ని చేధించేందుకు క్రీజ్‌లోకివచ్చిన శుభమన్ గిల్(53 బంతల్లో 104; 15 ఫోర్లు, 3సిక్స్‌లు), సాయి సుదర్శన్(32 బంతుల్లో 58, 8 ఫోర్లు, ఒ సిక్స్) తమ మోటో ఏంటో తొలి ఓవర్లో 19 రన్స్ పిండుకోవడం ద్వారా నిరూపించాడు. అక్కడి నుండి వీరిద్దరూ జోరుకు ఎదురులేకపోయింది. 6ఓవర్లకు 69 రన్స్‌కు, 8.4 ఓవర్లకు వంద మార్కును దాటించారు. చూస్తుండగానే జీటీ స్కోరు 11.5 ఓవర్లలో 150 రన్స్ దాటింది. ఈ క్రమంలో గిల్ 30 బంతుల్లో, సాయి 23బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తిచేశారు. అదే జోరు కొనసాగిస్తూ తొలి వికెట్‌కు 12.5 ఓవర్లలో 167 పరుగులు జోడించి గెలుపు పక్కా చేశారు. ఈ జోడీని చివరకు బ్రిజేష్ విడదీశాడు. గిల్ 47బంతుల్లో సెంచరీ చేసిన తర్వాత అర్చర్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మిగతా పనిని సుందర్(16), బట్లర్(9నాటౌట్), తేవాటియా(17 నాటౌట్) పూర్తి చేశారు. మరో 8 బంతులు జీటీకి 7 వికెట్ల ఘనవిజయాన్ని అందుకుంది.

మరోసారి ఆ 15 ఏళ్ల యూనివర్సన్ బేబీ బాస్ దిక్కయ్యాడు. ముల్లన్ పూర్ స్టేడియంలో రాజస్తాన్‌తో కీలక మ్యాచ్‌లో ఒక వైపు వికెట్లు పడుతున్నా... మరో ఎండ్‌లో కొరకరాని కొయ్యగా మారాడు. తన శైలికి భిన్నంగా బంతులను కాచుకుంటూనే రాజస్థాన్ బౌలర్లను చితక్కొట్టాడు. ముల్లాన్‌లో వరుసగా రెండోసారి సెంచరీని తృటిలో మిస్సయ్యాడు. 47 బంతుల్లో 96 రన్స్ సాధించాడు. అందులో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు ఉన్నాయి. కేవలం నాలుగు పరుగుల తేడాతో సెంచరీ చేజారినా జట్టుకు బలమైన పునాది వేశాడు. దీంతో రాజస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 214 రన్స్‌కు చేరుకుంది. అలాగే ఈ ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ మొత్తం పరుగులు 776కు, మొత్తం సిక్స్‌లు 72కు చేరుకున్నాయి.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన రాయల్స్‌కు ఆరంభంలోనే మైండ్ బ్లాంక్ అయ్యే షాక్ తగిలింది. జైస్వాల్ (1)ను ఇన్నింగ్స్ ఫస్ట్ ఓవర్లో సిరాజ్, ధ్రువ్ జురెల్ (7)ను రెండో ఓవర్లో కగిసో రబాడ అవుట్ చేయడంతో 9 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయింది.

రియాన్ పరాగ్, దాసున్ షనక ఫెయిల్

థర్డ్ డౌన్‌లో వచ్చిన రవీంద్ర జడేజా(35 బంతుల్లో 45; 5 ఫోర్లు, ఒక సిక్స్) మరో ఎండ్‌లో ఉన్న వైభవ్ సూర్యవంశీతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి రాయల్స్ ఇన్నింగ్స్‌ను దారిలో పెట్టారు. ఈ దశలో దురదృష్టవశాత్తూ చేతికి గాయం కావడంతో జడేజా రిటైర్డ్ హర్ట్‌గా వెనుతిరిగాడు. ఆ తర్వాత వచ్చిన కెప్టెన్ రియాన్ పరాగ్ రాగానే ఫోర్, సిక్స్ కొట్టి మంచి ఊపు మీద కనిపించినప్పటికీ.. 11 రన్స్ మాత్రమే చేసి జేసన్ హోల్డర్ బౌలింగ్ లో అవుట్ అయ్యాడు. దాసున్ షనక(3), జోఫ్రా ఆర్చర్ (7) కూడా చేతులెత్తేయడంతో రాజస్థాన్ కష్టాలు రెట్టింపయ్యాయి.

సెంచరీ మిస్ చేసుకున్న వైభవ్

ఒకవైపు వికెట్లు పడుతున్నా.. వైభవ్ మాత్రం గుజరాత్ బౌలర్లపై బాదుడు కంటిన్యూ చేశాడు. 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన తర్వాత మరింత దాటిగా ఆడాడు. 17వ ఓవర్లో సుందర్ బౌలింగ్‌లో రెండు సిక్స్‌లతో సెంచరీకి చేరువయ్యాడు. అయితే కేవలం 4 రన్స్ తేడాతో మరోసారి సెంచరీ మార్క్‌ను మిస్ చేసుకున్నాడు. రబాడ బంతికి భారీ షాట్ ఆడే ప్రయత్నంలో అవుటయ్యాడు. మళ్లీ క్రీజులోకి వచ్చిన జడేజా రాజస్థాన్ స్కోర్ బోర్డును పరిగెత్తించాడు. పక్కా ప్లానింగ్ తో ఆడిన జడ్డూ 45 రన్స్ చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీ రోల్ ప్లే చేశాడు.

ఫెరీరా విధ్వంసం, చివరి ఓవర్లో 27 రన్స్

స్పిన్నర్ రషీద్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ లాస్ట్ ఓవర్లో డోనోవన్ ఫెరీరా(11బంతుల్లో 38) విధ్వంసం సృష్టించాడు. ఆ ఓవర్లో వరుసగా 6, 6, 6, 2, 6 బాదేశాడు. ఒకే ఓవర్లో ఏకంగా 27 రన్స్ పిండుకోవడంతో రాజస్థాన్ స్కోరు 214కు చేరింది.

మెస్సీపై వీడిన సస్పెన్స్

ఫిఫా వరల్డ్‌కప్‌కు అర్జెంటీనా జట్టు ప్రకటన

బ్యూనస్ఎయిర్స్: స్టార్ ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ ఫిఫా ప్రపంచకప్ ఆడడంపై ఉత్కంఠ వీడింది. గాయంతో మెస్సీ జూన్ 11 నుంచి ప్రారంభం కానున్న ఫిఫా ప్రపంచ కప్‌లో ఆడేది అనుమానమేన్న వార్తలు వచ్చాయి. వాటికి తెరదించుతూ ఫిఫి ప్రపంచకప్‌కు తమ జట్టును అర్జెంటీనా ప్రకటించింది. మెస్సీకి సారథ్య బాధ్యతలు అప్పగించింది. 2022లో మెస్సీ సారథ్యంలోనే అర్జెంటీనా... ఫుట్‌బాల్ ప్రపంచకప్ అందుకుంది.

26 మంది సభ్యులతో కూడిన జట్టును అర్జెంటీనా కోచ్ లియోనిల్ స్కలోని వెల్లడించారు. ఇటీవల ఇంటర్‌మియామీ తరఫున మ్యాచ్ ఆడుతూ మెస్సీ గాయపడ్డాడు. అయితే గాయం నుంచి కోలుకుని మెస్సీ పూర్తిగా అందుబాటులో ఉన్నారని, జట్టుకు నాయకత్వం వహించనున్నారని స్కలోని స్పష్టం చేశారు. దీంతో మెస్సీ రికార్డు స్థాయిలో ఆరోసారి ఫిఫా ప్రపంచకప్‌లో బరిలోకి దిగనున్నాడు. ఇప్పటికే 8 సార్లు బాలన్ డిఓర్ గెలిచిన మెస్సీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. నాలుగేళ్ల క్రితం ఖతార్ వేదికగా జరిగిన అర్జెంటీనాకు ప్రపంచకప్ అందించిన మెస్సీ మరోసారి మ్యాజిక్ చేస్తాడని ఆశిస్తున్నారు. ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని జట్టు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే రియల్ మాడ్రిడ్ యువ ఆటగాడు ఫ్రాంకో మస్తాంటునోకు జట్టులో చోటు దక్కలేదు. ఈ ఏడాది ఫిఫా ప్రపంచకప్‌కు అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. గ్రూప్-జీలో ఉన్న అర్జెంటీనా తమ తొలి మ్యాచ్‌ను జూన్ 17న కన్సాస్ సిటీ వేదికగా అల్జీరియాతో ఆడనుంది. అదే గ్రూప్‌లో అల్జీరియా, ఆస్ట్రియా, జోర్డాన్ జట్లు ఉన్నాయి.

అర్జెంటీనా జట్టు : గోల్‌కీపర్స్: మార్టినేజ్, జెరోనిమా, జువాన్ ముసో; **డిఫెండర్స్:** గొంజాలో మాంటిల్, మోలినా, లిసాండ్రో మార్టినేట్, నికోలస్, లియోనార్డో, క్రిస్టియానా రొమారియో, మెదీనా, నికోలస్ ఫికో; **మిడ్‌ఫీల్డర్లు:** లియాండ్రో, రోడ్రిగో డీపాల్, పాలేసియస్, ఎంజో ఫెర్నాండేజ్, మాక్ అలిస్టర్, జియోవాని, బార్కో; **స్ట్రైకర్లు:** లియోనిల్ మెస్సీ (కెప్టెన్), నికోలస్ పాజ్, థియాగో అల్మడా, గొంజాలెజ్, జులియన్ అల్వరేజ్, గులియానో సిమోని, లౌతారో మార్టినేజ్, జోస్ లోపేజ్.

గుకేశ్ ఓటమి; రెండో స్థానంలో ప్రజ్ఞానంద

ఓస్లో: నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ ఛాంపియన్, భారత యువ గ్రాండ్‌మాస్టర్ గుకేష్‌కు నిరాశ ఎదురైంది. ప్రపంచ నంబర్ వన్ కార్ల్‌సన్ చేతిలో గుకేశ్ ఓటమి పొంది మొత్తం 3.5 పాయింట్లతో పట్టికలో అట్టడుగు స్థానానికి చేరాడు. మరోవైపు భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద వరుసగా మూడో విజయం అందుకున్నాడు. జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌పై విజయం సాధించి 6 పాయింట్లతో రెండో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టోర్నమెంట్‌ను నెమ్మదిగా ప్రారంభించిన కార్ల్‌సెన్ మొత్తం 4.5 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత గుకేశ్‌కు ఈ టోర్నీ కఠిన పరీక్షగా మారింది. ఫ్రాన్స్‌కు చెందిన అలీరెజా 8.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. గుకేశ్ కొన్ని సందర్భాల్లో దూకుడుగా ఆడే ప్రయత్నం చేయడం అవకాశంగా మారిందని కార్ల్‌సన్ తెలిపాడు.

ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో మరో సంచలనం నమోదైంది. ఐదో సీడ్ బెన్ షెల్టన్(అమెరికా) రెండో రౌండ్‌లోనే టోర్నీనుంచి నిష్క్రమించాడు. ప్రపంచ 62వ ర్యాంకర్ రఫెల్ కోలిగ్నాన్(బెల్జియం) అద్భుత ప్రదర్శనతో షెల్టన్‌ను 6-4, 7-5, 6-4 తేడాతో ఓడించి మూడో రౌండ్‌లో ప్రవేశించాడు. తొలిసెట్ నుంచే కొలిగ్నాన్.. షెల్టన్‌పై ఆధిపత్యం చెలాయించాడు. అమెరికన్ ఆటగాడికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా వరుస సెట్లలో నెగ్గాడు. ఈ విజయంతో గత ఏడాది యూఎస్ ఓపెన్‌లో మూడోరౌండ్‌కు చేరిన కొలిగ్నాన్ మరోసారి సత్తా చాటాడు. కాగా షెల్టన్‌కు ఇది నిరాశజనకంగా మారింది. 2023లో వింబుల్డన్ తర్వాత గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో మూడో రౌండ్‌కు ముందే షెల్టన్ నిష్క్రమించడం ఇదే తొలిసారి.

సింగపూర్ ఓపెన్‌లో సింధూకు నిరాశ; క్వార్టర్స్‌లోనే నిష్క్రమణ

సింగపూర్: భారత్ స్టార్ ప్లేయర్ పీవీ సింధూకు సింగపూర్ ఓపెన్‌లో నిరాశ ఎదురైంది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్ ఆన్ సెయంగ్(దక్షిణ కొరియా) చేతిలో వరుస గేమ్‌ల్లో ఓటమిపాలైంది. 48 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఆన్ సెయంగ్ 21-17, 21-14తో విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి సింధు దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థిపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించింది. తొలి గేమ్‌లో ఒక దశలో స్కోరును 13-14కు దగ్గర చేసినా, కీలక సమయాల్లో ఆన్ సెయంగ్ చూపించిన కచ్చితత్వం సింధును వెనక్కి నెట్టింది. నెట్ వద్ద ఆన్ ఆధిపత్యం, వేగవంతమైన రిటర్న్లు ఆమెకు తొలి గేమ్‌ను అందించాయి. రెండోగేమ్‌లో ఆన్ 6-0తో ఆధిక్యంలోకి వెళ్లడంతో సింధుపై ఒత్తిడి పెరిగింది. అయినా భారత షట్లర్ పుంజుకుని స్కోరును 12-14కు తీసుకొచ్చి పోరును ఆసక్తికరంగా మార్చింది. కానీ చివర్లో చేసిన కొన్ని అనవసర తప్పిదాలు సింధూ అవకాశాలను దెబ్బతీశాయి. ఈ ఓటమితో ఒలింపిక్ చాంపియన్ ఆన్ సెయంగ్‌పై సింధూకు వరుసగా తొమ్మిదో పరాజయం ఎదురైంది.

కాగా ఆల్‌ఇంగ్లాండ్ రన్నరప్ లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో కొకి వటాంబే(జపాన్) చేతిలో 19-21, 21-15, 15-21తో ఓడి ఇంటదారి పట్టాడు. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్-చిరాగ్; మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధృవ్- తనీషా ప్రత్యర్థులపై గెలుపుతో సెమీఫైనల్లో ప్రవేశించారు.

వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీకి భారీ నష్టాలు

5 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి



ముంబయి, మే 29: ఈక్విటీ సూచీలు వారాంతంలో భారీ నష్టాలను చవిచూసాయి. భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గడంలో నెలకొన్న అనిశ్చితి కీలకంగా కనిపిస్తోంది. వరుసగా మూడోసారి కూడా నష్టాలే చవిచూసాయి. సాధారణస్థాయికి తగ్గిన రుతుపవనాలు వంటివి కారణం అయినట్లు అంచనా. మధ్యప్రాచ్యం శాంతి ఒప్పందంపైనే ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెట్టారు. లేనిపక్షంలో ముడిచమురుధరలపై ప్రభావం చూపిస్తుందన్నది తెలిసిందే. చివరి అర్థగంటలో అమ్మకాల వత్తిడి పెరిగింది. బిఎస్ఇలో ఇన్వెస్టర్ల సంపద రూ.5 లక్షలకోట్లు క్షీణించింది. ఎంఎస్‌సిఐ సూచీలో ఫెడరల్‌బ్యాంకు, ఎంసిఎక్స్ ఎక్స్ఛేంజి, నాల్కో, ఇండియన్ బ్యాంకులను తన గ్లోబల్ స్టాండర్డ్ సూచీలో చేర్చడం కూడా ఒక కారణం అయింది. అదే సమయంలో హ్యుండై మోటార్స్, జుబిలియంట్ ఫుడ్‌వర్క్స్, కళ్యాణ్ జ్యూయెలర్స్, రైల్ వికాస్ నిగమ్‌లను ఎంఎస్‌సిఐ తొలగించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1092.06 పాయింట్లు క్షీణించి 74,775.74 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ 359.40 పాయింట్లు దిగజారి 23,547 పాయింట్ల వద్దకు చేరింది.

గడచిన మూడు సెషన్లలోసెన్సెక్స్ 2.23శాతం, నిఫ్టీ 2.01శాతం క్షీణించాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.17 శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.86, ఐసిఐసిఐబ్యాంకు 1.28శాతంచొప్పున నిఫ్టీలో ఎక్కువ వెనుకబడ్డాయి. మార్కెట్లలో బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.25 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.61 శాతం చొప్పున క్షీణించినట్లు స్పష్టం అయింది. బిఎస్ఇలో మొత్తం 1670 షేర్లు లాభాల్లో వెళితే 2599 షేర్లు క్షీణించాయి. 212 కంపెనీల షేర్లు మాత్రం ఎలాంటి మార్పులు లేకుండా కొనసాగాయి. ఇక విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి డాలర్‌తో చెలామణి 95.99వద్ద కదలాడింది. అంతకుముందురోజు 95.58కంటే మరికొంత క్షీణించింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్ ధరలు 0.59శాతం క్షీణించి రూ.1.56 లక్షలకు చేరాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడి చమురు జులై నెల సెటిల్‌మెంట్ ధరలు 1.54 శాతం క్షీణించి బ్యారెల్‌కు 92.27డాలర్లుగా కొనసాగాయి. సెన్సెక్స్‌లో టెక్‌మహీంద్ర, హెచ్‌సిఎల్, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్నిషేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఇండిగో, ఎన్‌టిపిసి, మహీంద్ర అండ్ మహీంద్ర, టాటాస్టీల్ షేర్లు ఎక్కువ నష్టాలు చవిచూసాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ఔన్స్‌ధర 4530 వద్ద కొనసాగింది. ఇక విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు మార్కెట్లనుంచి1040కోట్లు విత్‌డ్రాచేసారు.

91.97లక్షల కోట్లతో ఆర్బీఐ ఆస్తి అప్పుల పట్టీ

ముంబయి, మే 29: భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆస్తిఅప్పుల పట్టీ ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి వృద్ధి నమోదుచేసింది. దేశీయ పెట్టుబడులు, పసిడి నిల్వలు, విదేశీ పెట్టుబడులు భారీగా పెరగడంతో, ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ పరిమాణం 20.6 శాతం పెరిగి రూ. 91.97 లక్షల కోట్లకు చేరింది. శుక్రవారం విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్బీఐ వివరాలను వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది.

నివేదిక ప్రకారం 2026 మార్చి 31 నాటికి ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్, అంతకుముందు ఏడాదితో పోలిస్తే రూ. 15.72 లక్షల కోట్ల మేర పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి బ్యాలెన్స్ షీట్ విలువ రూ. 76.25 లక్షల కోట్లుగా ఉంది. ఈ వృద్ధిరేటు గత ఆర్థిక సంవత్సరం 8.2 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. తాజా వృద్ధితో ఆర్బీఐ ఆస్తిఅప్పులపట్టీ పరిమాణం దేశ జీడీపీలో 26.4 శాతానికి సమానంగా ఉంది. దేశీయ పెట్టుబడులు 44.9 శాతం, పసిడి నిల్వలు 63.8 శాతం, విదేశీ పెట్టుబడులు 7.9 శాతం పెరిగాయి. దీనివల్ల మొత్తం ఆస్తులలో దేశీయ ఆస్తుల వాటా గతేడాది 25.7 శాతం నుంచి 29.1 శాతానికి పెరిగింది.

విదేశీ ఆస్తుల వాటా 74.3 శాతం నుంచి 70.9 శాతానికి తగ్గింది. విదేశీ ఆస్తుల కన్నా దేశీయ ఆస్తులు వేగంగా పెరిగినట్లు ఇది సూచిస్తోంది. ఈ ఏడాది ఆర్బీఐ తన ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా రూ. 1.09 లక్షల కోట్లను తక్షణావసరాల నిధికి బదిలీ చేసింది.

కేంద్రానికి ప్రకటించిన రూ. 2.87 లక్షల కోట్ల డివిడెండ్, ప్రస్తుతం పశ్చిమాసియా సంక్షోభం వల్ల ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి ఎంతగానో దోహదపడనుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్బీఐ బ్యాలెన్స్ షీట్ క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2023లో రూ. 63.45 లక్షల కోట్లుగా ఉన్న బ్యాలెన్స్ షీట్, 2024లో రూ. 70.47 లక్షల కోట్లకు, 2025లో రూ. 76.25 లక్షల కోట్లకు పెరిగి, తాజాగా రూ. 91.97 లక్షల కోట్లస్థాయిని బ్రేక్‌చేసింది.

డేటా సెంటర్లలో గ్లోబల్ టాప్ అమెరికా

న్యూఢిల్లీ, మే 29: డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న డేటా సెంటర్ల రంగంలో అమెరికా అగ్రస్థానంలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం డేటా సెంటర్లలో సగం అమెరికాలోనే ఉండటం డిజిటల్ ప్రపంచంపై ఆ దేశ పట్టును స్పష్టం చేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా స్టోరేజ్‌కు విపరీతమైన డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఆధిక్యం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచవ్యాప్తంగా 11,700కు పైగా డేటా సెంటర్లు ఉండగా, ఒక్క అమెరికాలోనే 5,427 సెంటర్లు ఉన్నాయి. ఇది ప్రపంచంలోని మొత్తం డేటా సెంటర్లలో సుమారు 46 శాతానికి సమానం. ఆ తర్వాత 529 సెంటర్లతో జర్మనీ రెండో స్థానంలో, 523 సెంటర్లతో యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మూడో స్థానంలో ఉన్నాయి. 449 డేటా సెంటర్లతో చైనా నాలుగో స్థానంలో, 337 సెంటర్లతో కెనడా ఐదో స్థానంలో నిలిచాయి. ఇక ఈ జాబితాలో మన దేశం 14వ స్థానంలో ఉంది. భారత్‌లో ప్రస్తుతం 153 డేటా సెంటర్లు ఉన్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. డేటా సెంటర్లు అంటే కంప్యూటర్ వ్యవస్థలను కలిగి ఉండే మౌలిక సదుపాయాలు. భారీ మొత్తంలో సమాచారాన్ని నిల్వ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి, టెలికమ్యూనికేషన్ల కోసం ఇవి అత్యంత అవసరం. స్టాటిస్టా, క్లౌడ్‌సీన్ విడుదల చేసిన ఈ గణాంకాలు కేవలం డేటా సెంటర్ల సంఖ్యను మాత్రమే సూచిస్తాయి. అమెరికాలోని కొన్ని హైపర్‌స్కేల్ సెంటర్లు ఇతర దేశాల్లోని చిన్న సెంటర్ల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ కంప్యూటింగ్ శక్తిని కలిగి ఉంటాయి. వచ్చే ఐదేళ్లలో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 గిగావాట్ల కొత్త డేటా సెంటర్ సామర్థ్యం తోడవుతుందని నిపుణుల అంచనా. అమెరికాలోని వర్జీనియా, టెక్సాస్, కాలిఫోర్నియా వంటి రాష్ట్రాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతం కావడం వల్ల విద్యుత్, నీటి వినియోగం, గ్రిడ్ స్థిరత్వంపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

7.51 బిలియన్ డాలర్లు క్షీణించిన ఆర్బీఐ ఫోరెక్స్ ఖజానా

ముంబయి, మే 29: భారతీయ రిజర్వుబ్యాంకు ఈనెల 22తో ముగిసిన వారానికిగాను విదేశీ కరెన్సీ రిజర్వు వివరాలను వెల్లడించింది. 7.51 బిలియన్ డాలర్లు క్షీణించి మొత్తం నిల్వలు 681.38 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. భారత్‌రూపాయి దారుణంగా పడిపోవడం కూడా ఇందుకు కొంత కారణం అయింది. ఫోరెక్స్ రిజర్వులు బంగారం నిల్వలపరంగాను, విదేశీ కరెన్సీ ఆస్తులపరంగాను చోటుచేసుకున్నట్లు ఆర్బీఐ అంచనావేసింది. బంగారంనిల్వలు కూడా 4.53బిలియన్ డాలర్లు క్షీణించి 114.78 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ కరెన్సీ ఆస్తులపరంగా 2.8 బిలియన్ డాలర్లు క్షీణించి 543.03 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, యెన్, పౌండ్, స్టెర్లింగ్ వంటివాటి మారకం విలువల హెచ్చుతగ్గులను కూడా కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారని ఆర్బీఐ తెలిపింది. విదేశీప్రయాణాలు కుదించుకోవడం, ఇంధన వినియోగం తగ్గించుకోవడ, బంగారం కొనకుండా ఉండటం వంటి వాటితో పొదుపుచేయాలని ప్రధానిమోడీ కూడా పలుసార్లు దేశ ప్రజలకు విజ్ఞప్తిచేసారు. ఇందుకు ప్రధానకారణం కూడా విదేశీ కరెన్సీ నిల్వలు తగ్గడమే. బంగారం నిల్వలు 4.53 బిలియన్ డాలర్లు తగ్గి 114.786 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ (ఎస్‌డిఆర్‌లు) 77 మిలియన్ డాలర్లు తగ్గి 18.748 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు సెంట్రల్‌బ్యాంకు వివరించింది. ఐఎంఎఫ్ వద్ద భారత్ రిజర్వుస్థాయి 33 మిలియన్ డాలర్లు క్షీణించి 4.818 బిలియన్ డాలర్లుగా ఉందని ఆర్బీఐ నివేదిక తెలిపింది.

లక్షకోట్ల డాలర్ల మార్కెట్ క్యాప్ దాటిన మైక్రాన్

ముంబయి, మే 29: ప్రపంచ సెమీకండక్టర్ రంగంలో మరో సంచలనం నమోదైంది. ప్రముఖ మెమరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీ, ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను బ్రేక్‌చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సృష్టిస్తున్న ప్రభంజనంతో కంపెనీ షేర్లు రికార్డు స్థాయికి చేరగా, ఈవిజయం వెనుకఉన్న భారత సంతతి సీఈఓ సంజయ్‌మెహ్రోత్రా కృషి ఇపుడు చర్చనీయాంశం అయింది. కాన్పూర్‌లో పుట్టిన మెహ్రోత్రా, సిలికాన్ వ్యాలీ శిఖరాలను అధిరోహించడానికి ముందు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. బర్కిలీలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ పూర్తి చేసిన మెహ్రోత్రా, 1988లో శాన్‌డిస్క్ కంపెనీని హరారీ, యువాన్‌లతో కలిసి స్థాపించారు. ఫ్లాష్ మెమొరీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఈ సంస్థ, 2016 లో సుమారు 16 బిలియన్ డాలర్ల డీల్‌తో వెస్ట్రన్ డిజిటల్‌లో విలీనమైంది. ఫోర్బ్స్ కథనం ప్రకారం ఆ తర్వాత ఏడాది, అంటే 2017లో సంజయ్ మెహ్రోత్రా మైక్రాన్ టెక్నాలజీ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు.

మార్కెట్‌లోకి టయోటా ఎలక్ట్రిక్ 'ఎబెల్లా'

ముంబయి, మే 29: టయోటా కిర్లోస్కర్ మోటార్ భారత ఆటోమొబైల్ మార్కెట్లోకి తన తొలి పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారు అర్బన్ క్రూయిజర్ 'ఎబెల్లా'ను విడుదల చేసింది. ఈ మిడ్‌సైజ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ టాప్ వేరియంట్ ధరను రూ. 23.60 లక్షలు ఎక్స్‌షోరూమ్‌గా కంపెనీ నిర్ణయించింది. మారుతీ సుజుకీ ఈవిటారా ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందిన ఈ కారు మార్కెట్లో ఉన్న హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, ఎంజీ జెడ్‌ఎస్ ఈవీ, టాటా కర్వ్ ఈవీలకు గట్టి పోటీ ఇవ్వనుంది. ఇందులో 61 కిలోవాట్ అవర్స్ (కేడబ్ల్యూహెచ్) సామర్థ్యం గల శక్తిమంతమైన బ్యాటరీ ప్యాక్‌ను అమర్చారు. దీన్ని ఒక్కసారి ఛార్జ్ చేస్తే ఏకంగా 543 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని కంపెనీ తెలిపింది. ఈ కారు గరిష్ఠంగా 171 హార్స్ పవర్ శక్తిని, 189 న్యూటన్ మీటర్ల టార్క్‌ను విడుదల చేస్తుంది. స్పోర్టివ్ లుక్‌తో ఉన్న ఈ కారును కేఫ్ వైట్, బ్లూయిష్ బ్లాక్, స్పోర్టింగ్ రెడ్ వంటి ఆకర్షణీయమైన రంగుల్లో విడుదలచేసింది.

కారు లోపలి భాగం బ్లాక్, బ్రౌన్ కలర్ కాంబినేషన్‌తో లగ్జరీ స్థాయిలో ఉంది. ఇందులో పనోరమిక్ సన్‌రూఫ్, 10.1 అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లే, వెంటిలేటెడ్ సీట్లు, వైర్‌లెస్ ఛార్జింగ్, జేబీఎల్ సౌండ్ సిస్టమ్, ఎయిర్ ప్యూరిఫైయర్ వంటి ఎన్నో ఆధునిక ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల భద్రత కోసం ఈ కారులో ఏకంగా 7 ఎయిర్‌బ్యాగ్‌లు, 360డిగ్రీల కెమెరాతో పాటు ప్రమాదాలను ముందుగానే గుర్తించి ఆపే లెవెల్ 2 ఏడీఏఎస్ సాంకేతికతను కూడా అర్బన్ క్రూయిజర్ 'ఎబెల్లా'లో జోడించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థిని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అరుదైన ఘనత.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,మే29,ప్రభాతవార్త. లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని అవంతిక ఎలుమలై తన అసాధారణ ప్రతిభతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.చిన్న వయసులోనే ఆమె సాధించిన ఈ ఘనతపై పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.అవంతిక కూచిపూడి నృత్యంలో ప్రదర్శించిన ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా తలక్రిందులుగా ఉంచిన మట్టికొండపై సమతుల్యతను కాపాడుకుంటూ దాదాపు 6 నిమిషాల 25 సెకండ్ల పాటు వివిధ భంగిమలలో నృత్య ప్రదర్శన ఇవ్వడం విశేషంగా నిలిచింది.ఆమె నృత్య ప్రదర్శన లో చూపిన ఏకాగ్రత, సమతుల్యత,నైపుణ్యం ధైర్యసాహసాలు అందరి ప్రశంసలను

అందుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డా.ఎన్. సుగుణా రెడ్డి మాట్లాడుతూ చిన్నారి అవంతిక ఎంతో కష్టపడి సాధన చేసి ఈ అరుదైన ఘనతను అందుకుందని తెలిపారు.నేటి విద్యార్థులు విద్యతో పాటు కళలలో కూడా ప్రతిభ కనబరచడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. అవంతిక సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ వందన బోహరా మాట్లాడుతూ అవంతిక నృత్యం పట్ల చూపిన ఆసక్తి, అంకితభావం పట్టుదల ఆమెను ఈ విజయానికి చేర్చాయని తెలిపారు.ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సంపాదించడం సాధారణ విషయం కాదని, దీనికోసం నిరంతర సాధన, క్రమశిక్షణ ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాలలో ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.

వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం శనివారం 30 మే 2026 I

ఉత్సాహంగా ఉల్లాసంగా సమ్మర్ క్యాంప్.

ఆట పాటలతో అలరించిన చిన్నారులు.

జూన్ 5వ తేదీ వరకు నిర్వహణ.

తాళ్లరేవు, మే 29 (ప్రభాతవార్త): తాళ్లరేవు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి వినోదం, విజ్ఞానం అందించేందుకు నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ శుక్రవారం ప్రారంభమైంది. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు మందాల గంగ సూర్యనారాయణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, జడ్పీటీసి సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆట పాటలతో సందడి చేశారు. ప్రారంభానికి వచ్చిన నాయకులు కూడా పిల్లలతో ఆడుతూ పాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందరూ బెలూన్లు గాలిలోకి వదిలి శిబిరాన్ని ప్రారంభించారు. వచ్చే నెల జూన్ 5వ తేదీ వరకు వారం రోజులు పాటు నిర్వహించే ఈ సమ్మర్ క్యాంప్ ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. వేసవి సెలవులు సందర్భంగా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ శిబిరం దోహదపడుతుందని వక్తలు అన్నారు. పాటలు డాన్స్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీషు, స్పెషల్ తెలుగు, వ్యాసరచన, నీతి కథలు, బొమ్మల తయారీ, డ్రాయింగ్ పై శిక్షణ, క్రికెట్ వాలీబాల్ కబడ్డీ వంటి క్రీడలు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్నారులలో ఆసక్తిని పెంచడానికి మ్యాజిక్ షో కూడా నిర్వహిస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు. జూన్ 5వ తేదీ ముగింపు సభ జరిపి ఈ శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఆయా విభాగాల వారి బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబురావు, లయన్స్ క్లబ్ ప్రతినిధి చోడే శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పట్టా ఆదినారాయణ వర్మ, ఐసిడిఎస్ చినబాబు, చిట్టూరి చలపతి, వాతాడి శివ, ఎండియూడబ్ల్యూఏ అధ్యక్షులు కన్నీడి వెంకటరమణ, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వల్లు రాజబాబు, క్లబ్ ప్రతినిధులు గుత్తుల మల్లేశ్వరరావు, వెదురు పావులూరి నాని, పాలిక శ్రీనివాస్, పులుపకూర కృష్ణ, తణుకు రాంబాబు, చిట్టి తల్లి, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంద రోజులు ఉపాధి పనులు తప్పనిసరి కల్పించాలి

కలెక్టర్ దినేష్ కుమార్

రంపచోడవరం,మే 29 :ప్రభాతవార్త. పోలవరం జిల్లాలోని ఉపాధి హామీ పథకం జాబు కార్డులు ఉన్న ప్రతి వ్యక్తికి వంద రోజులు ఉపాధి పనులు కల్పించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో పోలవరం జిల్లాలోని 12 మండలాలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం సిబ్బందితో ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు ఉన్న ప్రతి వ్యక్తికి వంద రోజులు ఉపాధి పనులు కల్పించే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని 12 మండలలకు సంబంధించిన గ్రామాలలో మంజూరైన ఉపాధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా జాబు కార్డులు ఉన్న ప్రతి వ్యక్తికి 100 రోజుల ఉపాధి పనులు కల్పించాలని ఆయన అన్నారు. మంజూరైన పనులు పూర్తి చేయుటలో జాబ్ కార్డులు ఉన్న ఉపాధి కూలీలకు 50 శాతానికి మించకుండా పనులు చేయించని వారికి సోకాజ్ నోటీసులు ఇవ్వాలని డ్వామా పిడి ఎ నాగ మహేశ్వరరావును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లతో, ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని ఆయన అన్నారు. జలధార ,జల హారతి లో మంజూరైన పనులు జూన్ 30 నాటికి పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జలధార ప్రోగ్రాం లో భాగంగా ఫీడర్ చానల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో ఒక్కొక్క మండలానికి రెండు మోడల్ ట్యాంకులు మంజూరైన వాటిని ఒక మోడల్ గా పనులు చేయించాలని ఆయన అన్నారు. జాబ్ కార్డులు ఉన్న ఒక్కొక్క కుటుంబానికి ఒక్క సంవత్సరంలో 30 వేల రూపాయలు లబ్ధి చేకూర్చే విధంగా ఉపాధి పనులు కల్పించాలని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో 190 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే పనులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి పనికి యాక్షన్ ప్లాన్ ప్రకారము పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఉపాధి పనులు కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. పోలవరం జిల్లాలో 12 మండలాల్లో ఉపాధి హామీ పథకం ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు,జూనియర్ ఇంజనీర్లు ఎప్పటికప్పుడు మీకు కేటాయించిన పనులలో సకాలంలో పూర్తి చేసే విధంగా జాబ్ కార్డ్ లబ్ధిదారులకు వంద రోజులు ఉపాధి పనులు కల్పించే విధంగా మీ యొక్క పురోగతిని మెరుగుపరుచుకోవాలని లేనియెడల శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి మండలంలోని ఎంపీడీవోలు ఏపీవోలు ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ నాగమహేశ్వరరావు, ఎంపీడీవోలు బాపన్న దొర, ప్రసాద్,ఎస్. శ్రీనివాసరావు, కుమార్,సాల్మన్ రాజ్, లక్ష్మణరావు,యాదగిరి ఈశ్వరరావు,ఏపీవోలు ప్రకాష్,సురేష్, సత్యనారాయణ, చిరంజీవి,సాయిబాబా, శ్రీనివాసరావు,అరవాలు, రెడ్డి బాబు, స్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీరు అందించేందుకు నిర్లక్ష్యం

రంపచోడవరం మే 29 ప్రభాతవార్త. రంపచోడవరం ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మించిన ఆరో ప్లాంట్ మూలన పడింది. గతంలో రత్నాబాయి రాజ్యసభ సభ్యురాలు ఉన్నప్పుడు ఎంపీ లాడ్స్ నిధులతో దీనిని 2010 సంవత్సరం నిర్మించారు. దశాబ్ద కాలం సేవలందించాక మరమ్మత్తుకు గురైంది. అప్పట్లో దీని నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. చిన్నపాటి మరమత్తు చేస్తే అందుబాటులోకి వచ్చే సమయంలో దీనిని ఎవరు పట్టించుకోలేదు. గతంలో ఈ ప్లాంట్ నుంచి నామమాత్రపు రుసుము చెల్లించి గ్రామ ప్రజలు సురక్షితమైన తాగునీరు పొందేవారు. ప్రస్తుతం రంపచోడవరం జిల్లా కేంద్రం అయినప్పటికీ ఈ ప్లాంట్ మరమ్మత్తు గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. దీనిని అందుబాటులోకి తెస్తే ప్రజలకు తక్కువ ధరకే సురక్షితమైన తాగునీరు అందే అవకాశం ఉంది

శ్రీ లక్ష్మీ నృసింహుని సేవలో

కర్ణాటక హైకోర్ట్ జర్జ్...

సఖినేటిపల్లి, మే 29 ప్రభాత వార్త: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామము లో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని కర్ణాటక రాష్ట్రం హైకోర్ట్ జడ్జ్ పి శ్రీసుధ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ సాంప్రదాయ ప్రకారం ఘనస్వాగతం పలికి, శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, వేదాశీర్వచనం అందించినారు. ఆలయ పరివేక్షకులు పి విజయ సారధి శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదము ను అందజేసినారు. ఈ కార్యక్రమంలో రాజోలు కోర్టు సిబ్బంది, ఎస్ఐ సత్యారావు, విఆర్వో ప్రసాదు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

గ్రామస్తుల శ్రమదానం!

-తిమ్మాపురంలో రోడ్డుకు అడ్డంగా పడిన భారీ వృక్షం స్వచ్ఛందంగా తొలగించిన స్థానికులు

అడ్డతీగల, మే 29, ప్రభాతవార్త పోలవరం జిల్లా అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామంలో గురువారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించడంతో, గ్రామంలోని ప్రధాన రహదారిపై ఒక భారీ వృక్షం అకస్మాత్తుగా నేలకొరిగింది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. గంటల తరబడి విద్యార్థులు, ప్రయాణికుల నరకంఇంత పెద్ద ప్రమాదం జరిగి, రోడ్డు పూర్తిగా బ్లాక్ అయినా సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడలేదు. రాత్రి గడిచి, శుక్రవారం ఉదయమైనా అధికారుల నుంచి ఎలాంటి స్పందన కరువైంది. ప్రస్తుతం సప్లమెంటరీ పరీక్షలు జరుగుతుండటంతో, పరీక్షా కేంద్రాలకు వెళ్లాల్సిన విద్యార్థిని విద్యార్థులు, ఇతర ప్రయాణికులు రోడ్డుపైనే గంటల తరబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.రంగంలోకి దిగిన గ్రామస్తులుఇక అధికారుల కోసం ఎదురుచూస్తే లాభం లేదనుకున్న తిమ్మాపురం గ్రామస్తులు ప్రయాణికుల, విద్యార్థుల అవస్థలను చూడలేక స్వయంగా రంగంలోకి దిగారు. గ్రామస్తులంతా ఏకమై గొడ్డళ్లు, కత్తులతో రంగంలోకి దిగి, ఆ భారీ వృక్షాన్ని నరికి, శ్రమదానం చేసి రోడ్డు పక్కకు తొలగించారు. దాదాపు కొన్ని గంటల పాటు కష్టపడి రహదారిని క్లియర్ చేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు ఊపిరి పీల్చుకుని తమ గమ్యస్థానాలకు బయలుదేరారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఇలాంటి విపత్తులు, అత్యవసర సమయాలు ఏర్పడినప్పుడు అధికారులు వేగంగా స్పందించాలి. భవిష్యత్తులోనైనా ఇలాంటి నిర్లక్ష్యాన్ని వీడి బాధ్యతగా వ్యవహరించాలి. తిమ్మాపురం స్థానికులు

జనగణనలో వివరాలు నమోదు

ఖచ్చితత్వం ముఖ్యం

-జిల్లా జాయింట్ కలెక్టర్ నైదియాదేవి

అమలాపురం కలెక్టరేట్, మే 29 ప్రభాతవార్త గత దశాబ్ద కాలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన జనాభా మార్పులు, పట్టణీకరణ, నూతన గృహాల నిర్మాణం వంటి కీలక అంశాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా ఖచ్చితంగా నమోదు చేస్తూ పారదర్శకతతో జనాభా లెక్కల నివేదికలు రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు తహశీల్దార్లు, సూపర్వైజర్లు, ఏన్యూమరేటర్లతో సమావేశం నిర్వహించి 2011 నాటి లెక్కలకు నేటి 2027 జనాభా లెక్కలకు మధ్య గల వ్యత్యాసాలపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2011 సమాచారంతో పోల్చుకుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీతమైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునఃపరిశీలన చేయాలని స్పష్టంచేశారు..?జనగణన ప్రక్రియను పక్కాగా పూర్తి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన 2027 జనగణన మరియు గృహాల లెక్కింపు ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా, తప్పుల్లేకుండా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియాదేవి అధికారులను ఆదేశించారు. 2011 నాటి జనగణన గణాంకాలకు, ప్రస్తుత 2027 తాజా సర్వే వివరాలకు మధ్య గల వ్యత్యాసాలపై మండలాల వారీగా తహసిల్దారులు, ఎంపీడీవోలు, సూపర్వైజర్లు మరియు ఎన్యూమ రేటర్లతో జేసీ నైదియాదేవి సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించి నివేదికల రూప కల్పనపై సూచనలు ఆదేశాలు జారీ చేశారు. 2011 సమా చారంతో పోల్చుకుంటూ ఎక్కడైనా అసాధారణ వ్యత్యాసాలు తరుగుదల లేదా విపరీత మైన పెరుగుదల కనిపిస్తే, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పునఃపరిశీలన చేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ,మండల స్థాయిల్లో తహసిల్దారులు సమన్వయం చేసుకుంటూ ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన విధిని ఎటువంటి లోపాలు లేకుండా నిర్వర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో జనగణన మరియు గృహాల లెక్కింపు ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలన్నారు.?ఈ జాతీయ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి సుబ్బారావు, సిపిఓ ఎం మురళీకృష్ణ మరియు జిల్లా స్థాయి గణాంక అధికారులు, అన్ని మండలాల తహసిల్దారు లు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు సంబం ధిత సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల పై చెట్లు విరిగి పడిపోవడంతో

ప్రయాణికుల అవస్థలు...

ఆత్రేయపురం, మే 29,(ప్రభాత వార్త). అకాల వర్షాలు,ఈదురుగాలులతో చెట్టు కొమ్మలు విరిగి రోడ్ల పై పడడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.గురువారం రాత్రి కురసిన అకాల వర్షలు గాలులుతో బొబ్బర్లంక నుండి ఆత్రేయపురం వరకు పలు గ్రామాల్లో చెట్లు కొమ్మలు ఆర్ అండ్ బి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దింతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పేరవరం శ్రీ శ్రీ శ్రీ ధనలక్ష్మి దానవాయమ్మ అమ్మ వారి గుడి సమీపంలో గురువారం రాత్రి రోడ్ కి అడ్డంగా చెట్టు కొమ్మలు విరిగిపడ్డయి. వాటిని తొలగించ వలసిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించికోక పోవడంతో కొమ్మలు వేలాడుతూ ప్రమాద ఘంటికలు మ్రోగి స్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు

ప్రయాణికులకు వాహనాలకు ఇబ్బందులు లేకుండా వేలాడుతున్న చెట్టుకొమ్మలను తొలగించాలని పలువురు కోరుతున్నారు. అలాగే ఆత్రేయపురంలో గురువారం రాత్రి వేసిన గాలులకు వేగేశ్న రాజ్యం రాజు ఇంటిపై తాటి చెట్టు పడిపోవడంతో రూఫ్ స్లాబ్ విరిగిపడింది. ఇంట్లో ఉన్నవారికి ఎటువంటి ప్రాణాపాయం జరగలేదు

పెద్దాపురంలో భారీ ఆన్‌లైన్ మోసం

రూ.85 లక్షలు పోగొట్టుకున్న దంపతులు

పెద్దాపురం మే 28 (ప్రభాత వార్త) షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో అధిక లాభాలు ఆశజూపి ఓ దంపతులను నిలువునా ముంచేసిన భారీ ఆన్‌లైన్ మోసం కాకినాడ జిల్లాలోని పెద్దాపురం పట్టణంలో వెలుగుచూసింది. ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ ప్రతినిధినంటూ నమ్మబలికిన ఓ కేటుగాడు నకిలీ వాట్సాప్ సందేశాలతో ఏకంగా రూ. 85 లక్షలు కాజేసాడు. బాధితుల ఫిర్యాదుతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

నమ్మించిన నకిలీ మేనేజర్:

పెద్దాపురం ఎస్ఐ వరికూటి మౌనిక తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దాపురం వర్జుల వారి వీధికి చెందిన సూరే వేణు, మహాలక్ష్మి దంపతులకు ఈ నెల 22వ తేదీకి ముందు ఒక వ్యక్తి ఆన్‌లైన్ ద్వారా పరిచయమయ్యాడు. తాను ప్రముఖ దేశీయ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'ఆనంద్ రాఠీ షేర్స్ అండ్ స్టాక్ బ్రోకర్స్ లిమిటెడ్'కు మేనేజర్‌నని పరిచయం చేసుకున్నాడు. తమ సంస్థలో మూడు నెలల కాలానికి డిపాజిట్ చేస్తే ఏకంగా 300 శాతం వరకు లాభాలు వస్తాయంటూ బాధితుల వాట్సాప్‌కు నిరంతరం సందేశాలు పంపుతూ నమ్మబలికాడు.

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రైతులకు

మరింత చేరువ కావాలి..

సమీక్ష సమావేశంలో ఎంపీ హరీష్ మాధుర్.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే29,ప్రబాతవార్త. అమలాపురం లోని కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం కోనసీమ జిల్లా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అధ్యక్షతన విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు, బ్యాంకు ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పలు పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రైతులకు సరైన సమయంలో రుణ సదుపాయాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగం మరింత బలోపేతం అవుతుందని,గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వెన్నెముకలు గా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.రైతులకు మరింత చేరువగా పనిచేసి,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి రైతు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందేలా సొసైటీ అధ్యక్షులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.రైతులు తమ గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను సమర్థ వంతంగా వినియోగించుకుని వ్యవసాయాభివృద్ధితో పాటు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.అలాగే డిపాజిట్లు పెంచడం,షేర్ క్యాపిటల్‌లో భాగస్వామ్యం కావడం ద్వారా సొసైటీల బలోపేతానికి రైతులు సహకరించాలని కోరారు. రైతులు,సొసైటీలు,బ్యాంకుల మధ్య సమన్వయం పెరిగితే గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, శాసన మండలి సభ్యులు పేరబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి సొసైటీ అధ్యక్షుడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో రైతులకు చేరేలా కృషి చేయాలని, సొసైటీల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు.బ్యాంక్ సీఈఓ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నిర్వహణ, రైతులకు అందించాల్సిన సేవలు, ప్రభుత్వ పథకాల అమలు విధానం, తక్కువ వడ్డీ రుణాల కల్పన, పంట రుణాల పంపిణీ, డిపాజిట్ల పెంపు, షేర్ క్యాపిటల్ అభివృద్ధి వంటి అంశాలపై సొసైటీ అధ్యక్షులకు సమగ్ర అవగాహన కల్పించారు.సమీక్ష సమావేశంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షులు తమ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం వ్యవసాయ రంగ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పేచ్చేటి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడి సోంబాబు, టీడీపీ నాయకులు మెట్ల రమణ బాబు,జనసేన నాయకులు నల్లా శ్రీధర్,ఆత్మ చైర్మన్ చిక్కం సుధా, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రామచంద్రపురం ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, బీజేపీ నాయకులు అడబాల సత్యనారాయణ,యాళ్ల దొరబాబు,స్టేట్ డైరెక్టర్ హస్తకళలు ఆర్డీఎస్ ప్రసాద్, ఇరిగేషన్ డైరెక్టర్ సిరిగినిడి వెంకటేశ్వరరావు,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ అకెళ్ళ సూర్యనారాయణ మూర్తి, నాయకులు కలవకొలను తాతాజీ,యాళ్ల సతీష్,ఇసుకపట్ల రఘుబాబు,ఆకుల సూర్య నారాయణమూర్తి,నల్లా వెంకటేశ్వరం,కంకిపాటి గోపి,పోలిశెట్టి బాబులు, అయితాబత్తుల ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఆర్చరీ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన బాబి

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే29,ప్రభాతవార్త. సాయి ఆర్చరీ అకాడమీ కోచింగ్ మాస్టర్ దేశినీడి సాయిబాబు శుక్రవారం జి.ఎం.సి. బాలయోగి స్టేడియంలో పిల్లలకు కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు.డిఎస్ డివో. రుద్ర ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు వంటెద్దు బాబి హాజరై కొబ్బరికాయ కొట్టి కోచింగ్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ ఆర్చరీ అకాడమీ ఏర్పాటుచేసి పిల్లలకు కోచింగ్ ఇస్తున్న మాస్టర్ సాయిని అభినందించారు.ఈ అవకాశాన్ని పిల్లలందరూ సద్వినియోగపరుచుకోవాలని దీని ద్వారా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి వరకు పిల్లలు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంసి బాలయోగి స్టేడియం ఇన్చార్జ్.భీమేష్,వాగ్దేవి స్కూల్ పి.టి. తిక్కరెడ్డి శ్రీను, రాయి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కోనసీమలో రాష్ట్రస్థాయి ఆక్వా రైతుల అత్యవసర బేటీ...

క్రాప్ హాలిడేపై భిన్నాభిప్రాయాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే29,ప్రభాతవార్త. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి ఆక్వా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన ఆక్వా రైతులు ప్రస్తుత ఆక్వా రంగ పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మేత ధరల భారం,సీడ్ నాణ్యత లోపం, పతనమవుతున్న రొయ్యల ధరలు,ఎక్స్పోర్టర్ల దోపిడి వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం ఆక్వా రంగం వెంటిలేటర్‌పై ఉందని, ప్రభుత్వం తక్షణం జీవం పోయాలని రైతులు కోరారు. గతంలో 100 కౌంట్ రొయ్యల ధర రూ.270 వరకు పెంచాలని ప్రాసెసింగ్ ప్లాంట్లు నిర్ణయం తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఆక్వా పంటకు సరైన రేటు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో టన్నుకు రూ.40 వేల వరకు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సీడ్, ఫీడ్ ప్రొడ్యూసర్లు, ఎక్స్పోర్టర్లు లాభాలు పొందుతున్నప్పటికీ రైతులు మాత్రం నష్టాల్లో మగ్గుతున్నారని విమర్శించారు. ఆక్వా రంగం మనుగడ సాగాలంటే సీడ్, మేత, ధరల విషయంలో రైతులకు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం తమ సమస్యలను అర్థం చేసుకుని విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫార్మర్ ఛార్జీల భారం భరించలేకపోతున్నామని, కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రంగం ద్వారా 40 లక్షల మందికి పైగా ఉపాధి లభిస్తోందని రైతులు పేర్కొన్నారు. దేశానికి డాలర్ రూపంలో విదేశీ మారకద్రవ్యం తీసుకువస్తున్న ఆక్వా రంగాన్ని ప్రభుత్వం కాపాడాలని విజ్ఞప్తి చేశారు.దేశంలో రొయ్యలు, చేపల వినియోగం పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. "మార్గశిర కార్తిలో రొయ్యలు, చేపలు తింటే ఆరోగ్యంగా ఉంటారని పెద్దలు చెప్పిన విషయాన్ని ప్రజలు పాటించాలి" అని రైతు నాయకులు సూచించారు. ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా రొయ్యలు, చేపలు పంపిణీ చేస్తామని తెలిపారు.రాష్ట్రస్థాయి కమిటీ ద్వారా జిల్లాలు, మండలాల వారీగా కార్యాచరణ ప్రారంభిస్తామని రైతు సంఘ నాయకులు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణం ఆక్వా రంగంపై సరైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి వస్తుందని రైతులు హెచ్చరించారు. ఆక్వా రంగంలోని దోపిడి వ్యవస్థపై సమగ్ర విచారణ జరిపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రమేష్ రాజు,నాని రాజు, సత్తిబాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు చిన్నారులను పాఠశాలలో చేర్పించాలి.

- చింతూరు ఐ. టీ. డి. ఏ.ప్రాజెక్టు అధికారి శ్రీ శుభం నోఖ్వాల్.

చింతూరు మే 29 ప్రభాత వార్త. బడి ఈడు వచ్చిన ప్రతి చిన్నారిని పాఠశాలలో చేర్పించాలని చింతూరు ఐ. టీ. డి. ఏ. పి ఓ శుభం నోఖ్వాల్ పిలుపునిచ్చారు. శుక్రవారం చింతూరు ఐ.టి.డి.ఏ.బడి పిలుస్తుంది కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి ప్రజ్వలన చేశారు. బడి పిలుస్తుంది అవగాహన గీతాన్ని ప్రారంభించి విద్య ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరినీ తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని, చదువు మధ్యలో మానివేసిన విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూన్ 12 నాటికి 100 శాతం విద్యార్థుల నమోదుప్రక్రియ పూర్తి చేయాలని సంక్షేమ మరియు విద్యా సహాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు సూచించారు.జూన్ 1 నుండి జూన్ 16 వరకు ప్రతిరోజు పాఠశాలల వారీగా విద్యార్థుల నమోదు వివరాలు, ఫోటోలు, వీడియోలను షెడ్యూల్ ప్రకారం ఐ.టి.డి.ఏ. కార్యాలయానికి పంపించాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు, ఉపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు కలిసి చింతూరు పట్టణంలో బడి పిలుస్తుంది అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సంక్షేమ మరియు విద్యా సహాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేరళ మాజీ సిఎమ్ విజయన్ నివాసాలపై ఇడి దాడులకు నిరసనగా సిపిఎం ధర్నా

- అవినీతిపరులతో నిండిన బీజేపీకి అందరూ అలాగే కనిపిస్తున్నారు

పెద్దాపురం మే 29 (ప్రభాత వార్త) కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ నివాసాలపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులకు నిరసనగా సిపిఎం పెద్దాపురం – సామర్లకోట మండల కమిటీల ఆధ్వర్యంలో పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సామర్లకోట, పెద్దాపురం మండల కార్యదర్శులు బాలం శ్రీనివాస్, దారపురెడ్డి క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీజేపీ వాషింగ్ మెషిన్ రాజకీయాలు మానుకోవాలన్నారు. బీజేపీ అవినీతి, కుంభకోణాల బండారాన్ని బయట పెడుతుందని సిపిఎం అని గమనించాలన్నారు. మోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ల కాలంలో ఇడి, సిబిఐ, ఎన్ఐఎ వంటి రాజ్యాంగ వ్యవస్థలను ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులకు, లొంగదీసుకోవడానికి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇతర పార్టీల్లో ఉన్నప్పుడు అవినీతిపరులు, బీజేపీలో చేరగానే సచ్ఛీలురుగా మారిపోతారా అని ప్రశ్నించారు. వారి ఆగడాలను ఈ దేశ ప్రజలు సాగనివ్వరని, వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ప్రతిపక్షాలు, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారిని, మీడియాను గొంతు నొక్కడమే బీజేపీ విధానంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరిపురపు శ్రీనివాస్, కేదార నాగు, కరణం గోవిందు, ఏడుకొండలు, చల్లా విశ్వనాథం, గడిగట్ల సత్తిబాబు, డి సత్యనారాయణ, నరసింహమూర్తి, రొంగల వీరాజు, అప్పన్న, రమణ, అర్జునరావు, టైనాల శ్రీను, బంగారురాజు, అరుణ్, యనమల రమేష్, కొత్తూరు తులసీ దాస్, తుంపాల శ్రీను, కరణం పారిరావులు, పోతుల శ్రీను, గుద్దు నారాయణరావు, బాలం చరణ్, బాలం అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపస్ సందర్శించిన రోటరీ బృందం

పెద్దాపురం మే 28 (ప్రభాత వార్త) పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యనమల సూర్యారావు భవనంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును పెద్దాపురం రోటరీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు గుడ్లు అరటి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. పెద్దాపురం పిల్లల కోసం చిల్డ్రన్స్ క్లబ్ వారు చాలా మంచి కార్యక్రమం నిర్వహిస్తున్నారని వారిని అభినందించి తెలిపారు.పిల్లల ప్రపంచం చాలా విశాలమైనది, ఆనందకరమైనది అని దానిని కాపాడడం కోసం మనందరం కృషి చేయాలన్నారు. సమ్మర్ క్యాంపు లో ఉదయం కరాటే శిక్షణతోపాటు యోగాశ్వర్, సహస్ర, సూర్యకళ ,డాన్స్ శిక్షణ తమనూరి సందీప్, ఫన్ మాథ్స్ రవివర్మ నేర్పించారు. ఈ కార్యక్రమం లో రోటరీ అధ్యక్షులు తాటవర్తి సత్యనారాయణ, కె. ఎస్. ఆర్. కె చౌదరి, తొలుపుడి సత్యనారాయణ, కె నాగరాజు, ధరణి కోట గంగాధరం, పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్, కరాటే కోచ్ తెప్పల యోగేశ్వర్, సహస్ర, యానకులు సూర్య కళ, కామేష్, వీరమల బంగారం, ఉజ్జా అంజలి, లలిత, లావణ్య, మెర్సీ తదితరులు పాల్గొన్నారు.

కోరమాండల్ హాస్పిటల్ లో రూ. 20లకే ప్రత్యేక వైద్య సేవలు ప్రశంసనీయం

-ఆస్పత్రిలో నూతన లాప్రోస్కోపిక్, ఎండోస్కోపీ సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ రూరల్, మే 29 (ప్రభాతవార్త): కాకినాడ రూరల్ మండలం వాకలపూడి కోరమండల్ హాస్పిటల్ లో కేవలం నామమాత్రపు రుసుము రూ. 20లకే ప్రత్యేక వైద్య సేవలు అందించడం అత్యంత ప్రశంసనీయమని కాకినాడ జిల్లా కలెక్టర్ఎమ్.ఎన్. హరేంధిరప్రసాద్ అన్నారు. ఆస్పత్రిలో ఎమ్.ఆర్.ఐ , ఐ.సి.యు., ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ , దంత, నేత్ర వైద్య వార్డులను జిల్లా కలెక్టర్ కోరమాండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. కోరమాండల్ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన "లాప్రోస్కోపిక్, ఎండోస్కోపీ" విభాగాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ఇటువంటి కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యంతో సంపూర్ణ ఆరోగ్య సమాజం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కోరమాండల్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా నిత్యం 500 మందికి, ఏడాదికి సగటున 1.20 లక్షల మందికి పైగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జబ్బుల ఆస్పత్రిని విస్తరించి, 60 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం శుభపరిణామమని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్‌లోనే సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులను అత్యంత సమర్థవంతంగా, అంకితభావంతో వినియోగిస్తూ వైద్య రంగంలో సరికొత్త మైలురాయిగా నిలిచిన కోరమాండల్ ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ ధరలో పోలిస్తే మూడింట ఒక వంతు ధరకే మందులు, డయాగ్నస్టిక్ పరీక్షలు అందించడం సంతోషకరమన్నారు. మురుగప్ప గ్రూపునకు చెందిన ఏ.ఎమ్.ఎమ్ ఫౌండేషన్ లాభాపేక్ష లేకుండా సామాన్యుడికి చేరువగా ఈ ఆస్పత్రిని నిర్వహించడం అభినందనీయమని, ఈ ఆస్పత్రి ద్వారా ఇక్కడ ఏడాదికి సుమారు 5 లక్షల మందికి నాణ్యమైన వైద్యం అందుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోరమాండల్ ఇంటర్నేషనల్ కర్మాగారాన్ని సందర్శించారు. ప్లాంటులోని "బర్డ్ ప్యారడైజ్"ను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రక్రియ, పనితీరుపై అధికారులు డిజిటల్ ప్రెజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.జ్ఞానసుందరం, సీఎంఓ డా.ప్రబోద్ కుమార్, యూనిట్ హెడ్ కె.జగన్నాథమ్ సీనియర్ జీ.ఎమ్. (హెచ్.ఆర్) పి.పద్మనాభం, ఐసీడీఎస్ సీడీపీవో వై. లక్ష్మి, ఎ.జి.ఎమ్. (సి.ఎస్.ఆర్) వంశీకృష్ణ, ఏ.ఓ సి.హెచ్ సురేష్ బాబు, యశోద కృష్ణ, పీఆర్ఓ వి.రవికుమార్, జి.వి.సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగలలో అకస్మాత్తుగా భారీ వర్షం: గురువారం సాయంత్రం నుండి చీకట్లోనే గ్రామాలు!

అడ్డతీగల, మే 29, ప్రభాతవార్త మండల కేంద్రమైన అడ్డతీగల మరియు దాని పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం వాతావరణం అకస్మాత్తుగా మారిపోయింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న తీవ్రమైన ఎండల తర్వాత, ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ అకాల వర్షం వల్ల ప్రజలకు తీవ్రమైన వేడి నుండి కొంత ఉపశమనం లభించినప్పటికీ, మరోపక్క పలు ఇబ్బందులు తప్పలేదు.నిలిచిపోయిన విద్యుత్ సరఫరా. అంధకారంలో మండలంవర్షం ప్రారంభమవ్వడానికి ముందే బలమైన ఈదురు గాలులు వీయడంతో మండలంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. గురువారం సాయంత్రం నుండి మండలం మొత్తం చీకటి అంధకారంలో మునిగిపోయింది. రాత్రి గడుస్తున్నా కరెంట్ పునరుద్ధరించకపోవడంతో స్థానికులు, ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.స్థానికుల ఆవేదననిన్న సాయంత్రం నుంచి ఇప్పటివరకు చీకట్లోనే ఉన్నాం. ఉక్కపోత, దోమల బెడదతో రాత్రి అస్సలు నిద్రపట్టలేదు. అధికారులు స్పందించి వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలి.ఈ విషయమై విద్యుత్ శాఖ ఏఈ సుదర్శన్‌ను సంప్రదించగా.. భారీ వర్షం, గాలుల కారణంగా గ్రామాల్లో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడిపోయాయని తెలిపారు. దీనివల్ల సుమారు రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లి ఉండవచ్చునని తెలిపారు.

అశ్లీల వీడియో పోస్ట్ చేసిన యువకునికి 15రోజులు రిమాండ్.

రౌతులపూడి, మే 29,(ప్రభాత వార్త) అశ్లీల వీడియో పోస్ట్ చేసి ఒక మహిళ ఆత్మ హత్యకు కారకుడైనవ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. రావాడ నానిబాబు అనేవ్యక్తి తన భార్య యొక్క అశ్లీల వీడియో ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేయడం వలన మనస్థాపానికి గురై గడ్డి మందు త్రాగి ఆత్మ హత్య చేసుకుని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిందని కర్రి వరహాలబాబు ఇచ్చిన పిర్యాదు మేరకు రావాడ నానిబాబును అరెస్ట్ చేసి కోర్టు కి హాజరు పరచగా తుని న్యాయ మూర్తి 15రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రజారోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. బాలల హక్కుల కమిషన్ మెంబర్ గంగ సూర్యనారాయణ.

తాళ్ళరేవు, మే 19 (ప్రభాతవార్త): ప్రజారోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ మందాల గంగ సూర్యనారాయణ అన్నారు. తాళ్ళరేవు మండలం చొల్లంగి పేటలో ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న మొబైల్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు హెపటైటిస్ బి, హెపటైటిస్ సి., హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి చెందిన చలమయ్య, స్థానిక ఏఎన్ఎం రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి...

సఖినేటిపల్లి, మే 29 ప్రభాత వార్త: అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసి యున్న నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా స్వామి వారికి అష్టోత్తర శత కలశాభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పి శ్రీనివాసకిరణ్ ఆధ్వర్యంలో విష్వక్సేనపూజ, పుణ్యహవచనం, నిర్వహించి, 108 కలశాలలో స్వామి వారి 108 అష్టోత్తర నామాలతో ఆవాహనం చేసి, కలశలకు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన కలశను శిరస్సుపై ధరించి ఆలయ ప్రదక్షిణ చేసి ఆ 108 కలశలతో స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు రామ రంగాచార్యులు, సీతారాం, సిబ్బంది, భక్తులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిత్య అన్నదానం ట్రస్ట్ కు రూ.50 వేలు విరాళం

మామిడికుదురు.మే29(ప్రభాతవార్త) అప్పనపల్లి శ్రీబాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో అమలు చేస్తున్న నిత్య అన్నదానం ట్రస్ట్ కు కాకినాడ వాస్తవ్యులు డి.శ్రీనివాస్,పద్మావతి దంపతులు శుక్రవారం రూ.50 వేలు విరాళాన్ని ఆలయ ఉద్యోగులకు అందించారు.విరాళం అందించిన దాత శ్రీనివాస్ కుటుంబానికి అర్చకులు వేదాశీర్వచనం అందించి శేష వస్త్రంతో సత్కరించారు.స్వామి వారి చిత్రపటం తోపాటు ప్రసాదాలను అందించారు.ఆలయం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి చక్రపాణి, ఆలయ ఈఓ ఎం.రాంబాబు రెడ్డి దాత దంపతులను అభినందించారు.

మండల బీసీ సెల్ అధ్యక్షునిగా హరీష్

మామిడికుదురు.మే29 (ప్రభాతవార్త) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మామిడికుదురు మండలం బీసీ సెల్ అధ్యక్షులుగా కట్టా హరీష్ ను నియమించారు.దీనికి సంబంధించి తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వచ్చాయి.పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హరీష్ మాట్లాడుతూ బీసీ సెల్ విభాగాన్ని మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు.వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య తోపాటు పలువురు నాయకులు హరీష్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రంగస్థల పురస్కారానికి సత్యనారాయణ ఎంపిక

మామిడికుదురు.మే29 (ప్రభాతవార్త) మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు మంగం సత్యనారాయణ కావూరి హేమచంద్ర శర్మ రంగస్థల పురస్కారానికి ఎంపికయ్యారు.రంగస్థల కళారంగానికి అందించిన విశిష్ట సేవలు నాటక, సాంస్కృతిక రంగంలో చేసిన అపూర్వ కృషికి గుర్తింపుగా సత్యనారాయణను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జూన్ 6వ.తేదీన జరిగే 7వ.ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల వేదికపై అవార్డు అందిస్తారని తెలిపారు.అవార్డుకు ఎంపికైన సత్యనారాయణను పలువురు అభినందించారు.

52 కేసులు 5లక్షల 15వేలు జరిమానా.

రౌతులపూడి, మే 29,(ప్రభాత వార్త) గత రెండు నెలలుగా ఎస్,పైడిపాల,రౌతులపూడి మీదుగా తరలిస్తున్న బండరాయి, ఎర్రమట్టి లారీలపై తనిఖీలు నిర్వహించి 52కేసులు నమోదు చేసి 5లక్షల 15వేల రూపాయలు జరిమానా విధించినట్లు కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి, శ్రీనివాస్ తెలిపారు.గురువారం రాత్రి నుంచి అర్ధరాత్రి వరకు నిర్వహించిన తనిఖీలలో పరిమితి మించిన లోడుతోను,ఎర్రమట్టిపై తార్పానులు లేని 19లారీలపై కేసుర్నమోదు చేసి, 1లక్షా 15వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఇకనుంచి యధా విధిగా తనిఖీలు నిర్వహించి ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సామాజిక, ఆర్థిక ప్రగతికి జనగణన కీలకం : ఎంపీడీఓ

కాట్రేనికోన, మే 29(ప్రభాతవార్త) కాట్రేనికోన మండలం దొంతికుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని అడివిపేట గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని ఎంపీడీఓ బి. రాజేశ్వర్ రావు, తహసీల్దార్ వి. రవికిరణ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేటర్లు సేకరిస్తున్న వివరాలను, రిజిస్టర్లను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... "జనగణన అనేది కేవలం లెక్కల సేకరణ మాత్రమే కాదు. దేశ సామాజిక, ఆర్థిక ప్రగతికి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు ఇది ఎంతో దోహదపడుతుంది. సరైన గణాంకాలు ఉంటేనే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరతాయి" అన్నారు.తహసీల్దార్ వి. రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలంతా బాధ్యతగా జనగణన కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. "మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌కు కుటుంబ సభ్యుల వివరాలు, విద్యార్హతలు, వృత్తి, ఆదాయ వనరులు తదితర వివరాలను నిర్భయంగా, నిజాయితీగా తెలియజేయాలి. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల మీరే నష్టపోతారు" అని సూచించారు. గ్రామంలో 100% నమోదు పూర్తయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఎస్. సూర్యనారాయణ రాజు, పంచాయతీ కార్యదర్శి రాజబాబు, వార్డు సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ఎన్యూమరేటర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు కి చిత్తశుద్ధి ఉంటే రాజ్యసభ సభ్యుల ఎంపిక, క్యాబినెట్ లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

-అట్టర్ ఫ్లాప్ షోగా మిగిలిన డిజిటల్ మహానాడు, జమ్మలమడక

కాకినాడ రూరల్ ,మే 29(ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి చిత్తశుద్ధి ఉంటే రాజ్యసభ సభ్యుల ఎంపిక, క్యాబినెట్ లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి డిమాండ్ చేశారు. ఒక ప్రకటనలో జమ్మలమడక మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహించిన డిజిటల్ మహానాడు అట్టర్ ఫ్లాప్ షో గా మిగిలిందని ,జగన్ పై వ్యక్తిగత విమర్శలే తప్ప నిర్మాణాత్మకంగా ఏ ఒక్క అంశం పై అయినా చర్చించారా అని ప్రశ్నించారు. ప్రజలకు చేసే మంచి గురించి చర్చే లేని మహానాడు ను దగానాడుగా అభివర్ణించారు. ఒక రాజకీయ పార్టీ నిర్వహించే ఇటువంటి ప్లీనరీలు పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రజలు చేసే మంచి పై చర్చించాలి కానీ టిడిపి మహానాడు లో చంద్రబాబు, లోకేష్, దేవాన్ష్ భజనకే ప్రాధాన్యత ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ ఫలాలను ఇవ్వకుండా ఎందుకు నిలిపివేశారో కనీసం ప్రజలకైనా సమాధానం చెబుతారని తాను ఎదురు చూసానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మహిళా రిజర్వేషన్ పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరించారన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 50 శాతం మహిళా రిజర్వేషన్ అమలు చేసి దేశంలోనే చరిత్ర సృష్టించారని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ చిన్న అవకాశం చిక్కినా జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీ అంటూ వ్యాఖ్యానించడం తప్ప రెండేళ్ల పాలనలో సాధించింది ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. మోసం చేయడం నయవంచనకు గురి చేయడం మినహా కూటమి ప్రభుత్వం సాధించింది ఏమైనా ఉందా అని జమ్మలమడక ప్రశ్నించారు. ఎత్తుగడ బట్టబయలు అయ్యిందన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని ఈ సారీ చంద్రబాబు తీర్మానం ప్రవేశ పెట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వకుండా అడ్డుకున్న చంద్రబాబు ఇప్పుడు తీర్మానం ప్రవేశపెట్టి నందమూరి కుటుంబాన్ని మరోసారి మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

జూన్ 1నుండి ఏపిఎల్ క్రికెట్ టోర్నమెంట్..

అంబాజీపేట, మే 29, (ప్రభాతవార్త): అంబాజీపేట క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి అంబాజీపేట ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) జిల్లా స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నీని స్థానిక జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ టోర్నీ నాకౌట్ పద్ధతిలో జరుగుతుందని, మ్యాచ్ కు అరగంట ముందుగా టీమ్ వివరాలను నిర్వాహకులకు అందజేయాలన్నారు.ఏ కారణం చేతనైనా సమయానికి టీమ్ హాజరు కాని పక్షంలో అరగంట సమయం ఇచ్చి వాకవర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతీ మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ మ్యాచ్ ఇవ్వనున్నామని తెలిపారు.టోర్నీ విన్నర్కు ట్రోఫీతో పాటు రూ.60 వేలు ప్రైస్ మనీ,రన్నర్సుకు రూ. 40వేలు, ట్రోఫీ, సెమీ ఫైనలిస్టుకు రూ.10వేలు, బెస్ట్ బ్యాట్సమ్యాన్కు రూ.5 వేలు, మ్యాన్ ఆఫ్ ద సీరీస్ కు రూ.5వేలు, బెస్ట్ బౌలర్కు రూ.5 వేలు నగదును అందజేయనున్నామన్నారు. టోర్నీలో పాల్గొనే జట్టు రూ.2,500లు ఎంట్రీ ఫీజు చెల్లించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రతి అర్హుడి ఓటు జాబితాలో ఉండేలా కృషి చేయాలి

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి-

రావులపాలెంలో వైసీపీ ఎస్.ఐ.ఆర్ సమావేశం

రావులపాలెం, మే 29, (ప్రభాతవార్త): ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని టి.ఎస్.ఎన్.బి ఫంక్షన్ హాల్లో శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై పార్టీ శ్రేణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఈ కార్యక్రమం ద్వారా ఓటర్ల వివరాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై నాయకులకు సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేయాలని, రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని సూచించారు.డీఎస్సీ అవకతవకలపై సిబిఐ విచారణ వేసే దమ్ము ఉందా :అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీలో మంత్రి లోకేష్ అవినీతికి పాల్పడ్డారని, దీనిపై సిబిఐ విచారణకు ఆదేశించే దమ్ము చంద్రబాబు ప్రభుత్వానికి ఉందా అని సవాల్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకుండా మహానాడు పేరుతో చంద్రబాబు, లోకేష్ ఆడంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాజమండ్రి పర్యటనలో గోదావరి నది కలుషితం అవుతోందని చెప్పిన సంబంధిత మంత్రి పవన్ కళ్యాణ్ ఎంత మందిపై చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. గతంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పబ్లిసిటీ పిచ్చితో చంద్రబాబు ఎందరో ప్రాణాలు తీసారని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి, వైసిపి నాయకుడు నాగార్జున యాదవ్, గన్నవరం,ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ లు పాముల రాజేశ్వరి,పితాని బాలకృష్ణ,సీనియర్ నాయకులు కర్రి నాగిరెడ్డి,గొల్లపల్లి డేవిడ్ రాజ్,సాకా ప్రసన్నకుమార్, జడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, బోణం సాయిబాబా,గూడపాటి రమాదేవి,ఎంపిపి లు మార్గాని గంగాధర్,తోరాటి లక్ష్మణరావు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవరాయుని పేట సిసి డ్రైన్ పనులు వెంటనే ప్రారంభించాలి.

తాళ్లరేవు, మే 29(ప్రభాతవార్త): తాళ్లరేవు గ్రామం మాధవ రాయుడు పేట ప్రాంతంలో నిర్మితమవుతున్న సీసీ డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తాళ్లరేవు మాధవరాయుని పేట ప్రాంతంలో నిర్మాణం చేపట్టి నిలిపివేసిన సీసీ డ్రైన్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. నిర్మాణ జాప్యం తో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. మురుగునీరు పారక, రాకపోకలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే ఒక దశలో ప్రజలు ఆందోళన చేపట్టి వారం రోజులు గడిచిన తిరిగి నిర్మాణం మొదలు పెడతామని నాయకులు హామీ ఇచ్చినా, నేటికీ ప్రారంభం కాలేదన్నారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించక పోతే ప్రజల అందరిని కలుపుకుని సిపిఎం పార్టీ ఆందోళన చేస్తుందని అన్నారు. వర్షాలు పడితే నిర్మాణ పనులకు ఆటంకం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఈశ్వరరావు డిమాండ్ చేశారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది...

సఖినేటిపల్లి, మే 29 ప్రభాత వార్త: రాష్ట్ర విద్యాశాఖ పిలుపుమేరకు బడి పిలుస్తుంది లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా సఖినేటిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి, పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో లంక గ్రామంలోని భూమి దగ్గర నుండి రేవు వరకు ఇంటింటికి తిరిగి ఎన్రోల్మెంటరీ చేయడమైనది. గ్రామ పరిధిలో ఉన్నటువంటి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు విద్యార్థినీ విద్యార్థులను సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ బడల్లోని విద్యా బోధన విధానం ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. కార్పొరేట్ పాఠశాలలో కన్నా ప్రభుత్వ బడుల్లో నాణ్యమే ఎడ్యుకేషన్ అందించబడుతున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మద్దాల వెంకటేశ్వరావు, ప్రధానోపాధ్యాయులు ఎం జె కె శ్రీనివాస్ రావు, కోలా వీరస్వామి, బస్టాండ్ రమేష్, జనసేన నాయకులు ముచ్చర్ల వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి కోసం. అల్లాడుతున్న గిరిజనం..

-5 నెలలుగా చోద్యం చూస్తున్న అధికారగణం విద్యుత్ సమస్య కూడా..

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామంలో త్రాగునీటి పథకం పనిచేయక చేతిపంపులు మరమ్మత్తులకు గురై త్రాగునీటి కోసం గిరిజనులు అల్లాడుతున్నారు. ఐదు నెలలుగా సమస్య ఉన్నా అధికారులు చోద్యం చూస్తున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే కరుదేవపాలెం గ్రామంలో 130 గృహాల్లో 445 మంది జనాభా ఉంటున్నారు. గ్రామంలో రెండు త్రాగునీటి పథకాలు, నాలుగు చేతి పంపులు ఉన్నాయి. ఒక త్రాగునీటి పథకం పూర్తిగా పని చేయడం లేదు. ఇంకో త్రాగునీటి పథకం ఒక కొళాయికి మాత్రమే నీరు వస్తోందని బచ్చలి చిన మంగ, కాళ్ళ సత్యవతి, కోసూరి పద్మావతి అన్నారు. మూడు చేతిపంపులు మరమ్మత్తులకు గురి కావడంతో ఒక చేతి పంపు వద్ద త్రాగునీరు, నిత్యావసరాల నీటి కోసం గంటలు తరబడి ఎండలో బారులు తీరి నిలబడుతున్నారు. తెల్లవారు జామున నుండే మహిళలు నీటి కోసం పడిగాపులు పడుతున్నామని బచ్చలి గౌరీ అన్నారు. నీటి సమస్యపై చికిలింత సచివాలయం కు వెళ్లగా పంచాయితీ కార్యదర్శి సెలవులో ఉన్నారని వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు. ఫోన్ లో వివరణ కోరగా చేతి పంపులు మారమ్మత్తులు చేయించానని, త్రాగునీటి పథకానికి విద్యుత్ సమస్య అని అన్నారు. ఒక ట్రాన్స్ పార్మర్ అవసరమని విద్యుత్ అధికారులకు తెలుపామన్నారు.

విద్యార్థుల ప్రతిభకు శ్రీ వరద ఫౌండేషన్ ప్రోత్సాహం

కడియం, మే 29 (ప్రభాతవార్త) గత నాలుగేళ్లుగా మండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలతో ప్రోత్సహిస్తున్న శ్రీ వరద ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయమని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖాధికారి కె. వాసుదేవరావు అన్నారు. మండల కేంద్రం కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 50 మందిని పది, ఇంటర్ విద్యార్థులను వారి తల్లిదండ్రులతో కలిసి ఘనంగా సత్కరించారు.డిఆర్ఓ టి. సీతారామమూర్తి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాదని, ప్రతిభ ఉంటే సమాజంలో దాతలు సహకరిస్తారని తెలిపారు. డిఇఓ వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు పోటీగా ఫలితాలు సాధిస్తున్నాయని చెప్పారు.శ్రీ వరద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డిప్యూటీ కలెక్టర్ వరద సుబ్బారావు మాట్లాడుతూ తాను పేదరికంలో పెరిగానని, అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు కోలా సత్యనారాయణ వరద కుటుంబ సేవలను అభినందించారు.మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన టి. చంద్రశేఖర్ (585), ఎ. భార్గవి (582), కె. సంధ్య (581)లను ప్రత్యేకంగా సత్కరించారు. ప్రథమ స్థానంలో నిలిచిన 10 మందికి రూ.1500, మిగిలిన 40 మందికి రూ.1000 చొప్పున నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఎం. మణికుమార్, వై. నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నారుమడుల నిర్వహణపై రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు

కడియం, మే 29 (ప్రభాతవార్త) ఖరీఫ్ వరి సాగుకు రైతులు నారుమడులను సిద్ధం చేసుకుంటున్నారని కడియం మండల వ్యవసాయ అధికారి పి.వి. శ్రీనివాస్ తెలిపారు. కడియం మండలం, మాధవరాయుడు పాలెం గ్రామంలో వరి నారుమడులను సందర్శించి రైతులతో మాట్లాడారు. నారుమడిలో మొలక శాతం బాగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఒక ఎకరం వరి నారుమడికి అర టన్ను పశువుల ఎరువు లేదా కంపోస్టు వేయాలని సూచించారు. అలాగే తొలి దశలో 4.5 కిలోల యూరియా, 6 కిలోల డీఏపీ లేదా 12 కిలోల ఎస్ఎస్పీ, 1.5 కిలోల ఎంఓపీ ఉపయోగించాలని రైతులకు వివరించారు. పంట పసుపు రంగులోకి మారకుండా ఉండేందుకు ఒక కిలో జింక్ సల్ఫేట్‌ను అదనంగా వేయాలని సూచించారు.మండలంలోని కడియం సహకార సంఘంలో స్వర్ణ రకానికి చెందిన వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రత్యూష, ప్రేమ్ చంద్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

విద్యా, భవిష్యత్ లపై మార్గదర్శకత్వం....



సఖినేటిపల్లి, మే 29 ప్రభాత వార్త: అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం మోరీ సెక్టర్ పరిధిలో కేశవదాసుపాలెం గ్రామంలో కిశోర వికాశం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజోలు ఐ సి డి ఎస్ సి డి పి ఓ సిహెచ్ ఇందిర పాల్గొని, కిషోర్ బాలికల విద్యా ప్రాముఖ్యత, అభివృద్ధి, నైపుణ్యతల పై అవగాహన సదస్సు జరిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, ఆయాలు పాల్గొన్నారు.

విద్యతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

-గోపాలపురంలో కిశోరి వికాసం



రావులపాలెం, మే 29 (ప్రభాతవార్త): మండలంలోని గోపాలపురంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ ఎ. గజలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ నాగమణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా సమగ్ర వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. విద్యతో పాటు నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు.ప్రభుత్వం వేసవి శిక్షణలో భాగంగా 11 నుంచి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఈ నెల 1 నుంచి జూన్ 9 వరకు కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ వీధుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.

శరవేగంగా గోపాలస్వామి రాజగోపురం నిర్మాణ పనులు ..

-పరిశీలించిన ఈఓ, చైర్మన్,-నిత్యాన్నదానానికి వంట సామాగ్రి అందజేత...

ఆత్రేయపురం, మే ,29,(ప్రభాత వార్త). ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న స్వయంభు క్షేత్రం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి ,గోపాల స్వామి వారి క్షేత్రపాలకులు శ్రీ గోపాల స్వామి వారి ఆలయ నూతన రాజగోపురం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని సిబ్బందికి సూచించారు. విజయవాడ చెందిన పోదూరి బాబు రాజేంద్ర ప్రసాద్, వరలక్ష్మి దంపతులు, స్వామి వారి దర్శించుకుని నిత్యాన్నదానానికి ఉపయోగించే స్టీలు వంట సామాగ్రి విరాళంగా అందించారు. దాతలకు ఆలయ అర్చకులు వేద పండితులు స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించగా. ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, జూనియర్ అసిస్టెంట్లు మేడిద శ్రీను, దత్తు, శ్రీ స్వామి వారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

మరిన్ని వార్తలు 6లో

గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్యం

• మౌలిక వసతులు అభివృద్ధి, సేవలు బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం • రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

పాడేరు, మే 29 ప్రభాతవార్త: జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందడమే లక్ష్యంగా జిల్లా అధికారులు, వైద్య బృందం పనిచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. శుక్రవారం పాడేరు ప్రభుత్వ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ ద్వారా రాష్ట్ర ప్రజలు అందిస్తున్న సేవలపై మంత్రి వివరించారు. గతంతో పోలిస్తే వైద్య సేవలు గణనీయంగా పెరిగాయని, దాదాపు 130శాతం వృద్ధి నమోదైందని తెలిపారు. గతంలో నెలకు 1.5 లక్షల మంది రోగులు వస్తుండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.5 లక్షలకు చేరిందని వివరించారు. గతంలో నెలకు సుమారు 600 మందిని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నానికి రిఫర్ చేసేవారని, ఇప్పుడు అది 250కి తగ్గిందం శుభపరిణామన్నారు. భవిష్యత్తులో ఒక్క పేషెంట్ కూడా విశాఖపట్నం వెళ్లాల్సిన అవసరం రాకుండా, స్థానికంగానే (పాడేరు లాంటి ప్రాంతాల్లో) అత్యుత్తమ వైద్యం అందేలా చేయడమే తమ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ప్రభుత్వానికి కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ, ఎదురయ్యే సవాళ్లను అధిగమించి ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. భౌగోళిక సవాళ్లు ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంతాలకు కూడా మెరుగైన వైద్య సేవలను అందించడమే తమ ఉద్దేశమని తెలిపారు. 108, 102 (తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్) ఫీడర్ అంబులెన్స్‌ల మధ్య మెరుగైన సమన్వయం ఉంటే ప్రజలకు ఇంకా నాణ్యమైన సేవలు అందించవచ్చని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులు తమ కుటుంబాలను, పిల్లలను, తల్లిదండ్రులను వదిలి చేస్తున్న సేవలను మంత్రి కొనియాడారు.

డిజిటల్ హెల్త్ రికార్డులు: ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం దేశంలోనే ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల సృష్టిలో నెంబర్ 1 స్థానంలో ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 4.96 కోట్ల ఆభా రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. సుమారు 11.96 కోట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు (ఇహెచ్ ఆర్) సృష్టించబడ్డాయని ఈ విషయంలో ఉత్తరప్రదేశ్ కంటే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. ఇంటింటికీ వెళ్లి 42 రకాల పరీక్షలు నిర్వహించి, రోగుల రిస్క్ స్థాయిని (నార్మల్, మీడియం, హై రిస్క్) వర్గీకరిస్తున్నామని, వ్యక్తిగత ఆరోగ్య సంరక్ష డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రోగులకు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ, ఆహారపు అలవాట్లపై సలహాలు, నిరంతర పర్యవేక్షణ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఆర్‌బిఎస్‌కె (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం) వంటి పథకాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల లోపాలను (4డీస్ డిఫెక్ట్స్, డెఫిషన్సీస్, డీజీసెస్, డెవలప్మెంటల్ డిలేస్) గుర్తించడం జరుగుతోందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత (అనీమియా) సమస్య ఎక్కువగా ఉందని, అరికట్టేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ నిశాంతి. టి మాట్లాడుతూ కొత్త మెడికల్ కాలేజీలు రావడంతో, కెజిహెచ్ పై తగ్గిన భారం తగ్గిందని, సాధారణ చికిత్సలు స్థానిక మెడికల్ కాలేజీల్లోనే అందుతున్నాయన్నారు. కేవలం సూపర్ స్పెషాలిటీ సేవల కోసం మాత్రమే కేజీహెచ్‌కి పంపిస్తున్నామన్నారు. మాతృ మరణాల రేటును జిల్లాలో ఎంఎంఆర్ ఐఎంఆర్ (శిశు మరణాల రేటు)ను సున్నాకు తగ్గించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తోందన్నారు. ప్రతి గర్భిణీని ట్రాక్ చేయడానికి ఏఎన్ఎంలతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని వారి పోషకాహారం, వైద్య పరీక్షలు (4 విజిట్స్), మరియు స్కాన్ల గురించి రోజూ ఆరా తీస్తున్నామన్నారు. జీరో ఎన్ఎంఆర్ సాధించేందుకు చింతపల్లి క్లస్టర్‌లో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టామని అది విజయవంత మైందన్నారు. ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను జిల్లాలో అన్ని ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్ వైద్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ తిరుమాని పూజ, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింగరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కృష్ణ మూర్తి నాయక్, డిసిహెచ్ఎస్ నీలవేణి, ఏపిఎంఎస్ ఐడిసి ఎస్ఇ, ఇఇ, డిఇలు విజయ భాస్కర్, అక్షం నాయుడు, వర్మ, ఎన్‌సిసి సీనియర్ ఇంజనీర్లు, మేనేజర్లు, ట్రైకార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, మఠం మాజీ సర్పంచ్ శాంతకుమారి, స్థానిక ప్రజాప్రతినిధి పాంగి రాజారావు, పాడేరు మార్కెటింగ్ చైర్మన్ మంగతల్లి, మార్కెట్ కమిటీ సభ్యుడు ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

పులి సంచారంపై నిరంతర పర్యవేక్షణ

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతంలో పెద్ద పులి సంచారం పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అటవీ శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పులి కదలికలపై ఆధునిక సాంకేతికతతో కూడిన పర్యవేక్షణ వ్యవస్థలను అందుబాటులో ఉంచాలని సూచించారు. అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు ఎప్పటికప్పుడు పులి కదలికల సమాచారం చేరవేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. బుధవారం రాత్రి అటవీ సరిహద్దు చికిలింత పంచాయతీ పరిధిలోని పశువుల కొట్టాల్లో దూడలపై పులి దాడి చేసిన సంఘటనపై పవన్ కళ్యాణ్, అటవీ అధికారులతో సమీక్షించారు. పులి దాడిలో తొమ్మిది దూడలు మృతి చెందడం పట్ల విచారం వ్యక్తం చేశారు. పోలవరం జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతంలో పులి సంచారం ఉన్నట్టు ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్‌లో పులి కదలికలను గుర్తించినట్టు, ప్రస్తుతం అటవీ ప్రాంతంలో సంచరిస్తూనే, గ్రామాలకు సమీపంగా వస్తున్నట్టు అధికారులు పవన్ కళ్యాణ్ వివరించారు. అలాంటి పరిస్థితుల్లోనే అడవికి కేవలం 300 మీటర్ల దూరంలోని ఆయిల్ ఫాం తోటలో ఉన్న పశువుల పాకపై దాడి చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ"పులి కదలికలపై క్షేత్ర స్థాయి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి. ఎప్పటికప్పుడు సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి. మనుషులు, పశువుల ప్రాణాలకు ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గతంలో పులి జనారణ్యంలోకి వచ్చిన సందర్భంగా అటవీ సిబ్బంది ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు.

ధరల స్థిరీకరణకు ప్రభుత్వం చొరవ

విజయవాడ, మే 29 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఖరీఫ్ 2026 సీజన్‌కు ముందస్తు సన్నద్ధత:

రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ, పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టపరమైన వారసులుకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీ శర్వాణి పౌల్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి కోటసత్య భారతి మద్దిపాటి, డోర్ నెం 268/1, ముత్యాలపుంత వీధి, చంద్రవరం, మల్లవరం 534342.
ప్రొప్రయిటర్: శ్రీమతి మద్దిపాటి కోట సత్య భారతి, భర్త: వెంకటరావు, 1-58, ఇ-సేవ దగ్గర, చంద్రవరం, మల్లవరం 534342.
హామీదారు: శ్రీ మద్దిపాటి వెంకటరావు, తండ్రి: నారాయణరావు, 1-58, ఇ-సేవ దగ్గర, చంద్రవరం, మల్లవరం 534342.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, కొవ్వూరు బ్రాంచ్ నుండి శ్రీ శర్వాణి పౌల్ట్రీస్, ప్రొప్రయిటర్: కోటసత్య భారతి మద్దిపాటి, శ్రీమతి మద్దిపాటి కోట సత్య భారతి, భర్త: వెంకటరావు మరియు శ్రీ మద్దిపాటి వెంకటరావు, తండ్రి: నారాయణరావు వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
టర్మ్‌లోన్ అకౌంట్ నెం. 184002859138	తేదీ 26.05.2023 న రూ. 10,00,000/-	రూ. 7,64,449.00/- తేది. 17.04.2026 నాటికి	(MCLR+0.25 %) per annum (At present MCLR being 8.70%) so at present 8.95% per annum along with penal interest of 2%
OD/OCC అకౌంట్ నెం. 128001339844	తేదీ 12.09.2023 న రూ. 22,00,000/-	రూ. 22,14,186/- తేది. 30.04.2026 నాటికి	(MCLR +0.25 %) per annum (At present MCLR being 8.70%) so at present 8.95 % per annum along with penal interest of 0.25%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 31-03-2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన బకాయి తేది.17.04.2026 నాటికి అకౌంట్ ...

... చంద్రవరం గ్రామం, ఆర్.యస్.నెం. 268/1, 269/1 లో ఎ. 0.84 సెంట్లు లేదా 4068.76 చ॥గ॥ల భూమి నందు బ్రాయిలర్ పౌల్ట్రీ ఎసి రూఫ్ షెడ్డు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: కుంచ సత్యనారాయణ యొక్క భూమి, దక్షిణం: దేవుని మాన్యం, పడమర: లంకాసాని సూరమ్మ యొక్క భూమి, ఉత్తరం: పుంత. పైన తెలిపిన హద్దుల లోపల 4068.76 చ॥గ॥ల విస్తీర్ణం అన్ని ఈజీమెంటరీ హక్కులతో.
టైటిల్ హోల్డర్: శ్రీమతి మద్దిపాటి కోట సత్య భారతి, భర్త: వెంకటరావు.
తేది: 08-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టపరమైన వారసులుకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: M/s కడియాల ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి కడియాల విజయలక్ష్మి కృష్ణ వేణి పండిట్ & శ్రీమతి కడియాల రేఖా రాణి, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101.
పార్టనర్స్: 1. శ్రీమతి కడియాల విజయలక్ష్మి కృష్ణ వేణి పండిట్, భర్త: కడియాల వెంకట రమణ, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101. 2. శ్రీమతి కడియాల రేఖా రాణి, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101.
హామీదారులు: 1. శ్రీ కడియాల గోపాల కృష్ణ, తండ్రి: కడియాల వెంకట రమణ, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101. 2. శ్రీ కడియాల రఘు వెంకట నాగేశ్వర జగన్నాథ శ్రీనివాస్, తండ్రి: కడియాల వెంకట రమణ, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101. 3. శ్రీ చిన్మైనంద వినయవాసుదేవ కడియాల, డి.నెం. 17-2-47/1, రెవెన్యూ వార్డ్ నెం 11, సీతంపేట, రాజమండ్రి-533101.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, రాజమండ్రి దేవి చౌక్ బ్రాంచ్ నుండి M/s కడియాల ఏజెన్సీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి కడియాల విజయలక్ష్మి కృష్ణ వేణి పండిట్ & శ్రీమతి కడియాల రేఖా రాణి వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
MSME OD/ OCC అకౌంట్ నెం. 125007077150	తేదీ 27.11.2024 రూ. 1,50,00,000/-	రూ. 1,51,49,669.90/- తేది. 30.04.2026 నాటికి	(RLLR+2.30%) per annum (At present RLLR being 8.25%) so at present 10.55% per annum along with penal interest of 2%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 31-03-2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన బకాయి తేది.30.04.2026 నాటికి మొత్తం రూ. 1,51,49,669.90/- ...

తేది: 08-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టపరమైన వారసులుకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీమతి పచిమట్ల వానవి కృష్ణ, భర్త : పచ్చిమట్ల కుమార్ రాజా, 103-7-28, AMG స్కూల్ ఎదురుగా, గాయత్రి నగర్, రాజవోలు, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533124.
2. శ్రీ పచిమట్ల కుమార్ రాజా, తండ్రి : పరమనాథం, 4-33/1, AMG స్కూల్ ఎదురుగా, గాయత్రి నగర్, రాజవోలు, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533124.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, రాజమండ్రి బ్రాంచ్ నుండి శ్రీమతి పచిమట్ల వానవి కృష్ణ, భర్త : పచిమట్ల కుమార్ రాజా గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 0642619006190	15-03-2019 తేదీన రూ.20,00,000/-	రూ.19,29,722/-	8.75% per annum

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 29.04.2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తేది.08.04.2026 నాటికి రూ. 19,29,722.00/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును ...

... నందు విస్తీర్ణం 275 చ॥గ॥లులోని ఉత్తరం భాగం వైపున విస్తీర్ణం 137.5 చ॥గ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.17 లోని స్థలం, దక్షిణం : ఈ సర్వే నెంబరులోని సుధ రాజ కుమారి గారికి చెందిన స్థలం మరియు భవనం పడమర : 25 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.16 లోని స్థలం. పైన చెప్పబడిన విస్తీర్ణం 137.5 చ॥గ॥లులోని అన్ని నిర్మాణాలతో గల భవనం మరియు ఏదైనా ప్రతిపాదిత నిర్మాణం అన్ని ఈజిమెంటరీ హక్కులతో సహా యావత్తు. టైటిల్ హోల్డర్ : శ్రీమతి పచిమట్ల వానవి కృష్ణ, భర్త : పచిమట్ల కుమార్ రాజా
తేది: 02-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులుకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీమతి పంపాన శివ జ్యోతి, భర్త: పంపాన సాయి వెంకట రమణ, డి.నెం. 2/148B, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కోరుకొండ రోడ్డు, రాజానగరం. మరొక చిరునామా: శ్రీమతి పంపాన శివ జ్యోతి, భర్త: పంపాన సాయి వెంకటరమణ, 2-57, పంపాన వారి వీధి, వి సావారం గ్రామం, రాయవరం మండలం 533346.
సహ-ఋణగ్రహీత: 1. శ్రీ పంపాన సాయి వెంకట రమణ, తండ్రి: పి సత్యనారాయణ, డి.నెం. 2/148B, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కోరుకొండ రోడ్డు, రాజానగరం. 2. శ్రీ పంపాన రామ కృష్ణ, తండ్రి: పి సత్యనారాయణ, డి.నెం. 2/148B, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కోరుకొండ రోడ్డు, రాజానగరం.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, రాజమండ్రి II బ్రాంచ్ నుండి శ్రీమతి పంపాన శివ జ్యోతి, భర్త: పంపాన సాయి వెంకట రమణ, శ్రీ పంపాన సాయి వెంకట రమణ, తండ్రి: పి సత్యనారాయణ, శ్రీ పంపాన రామ కృష్ణ, తండ్రి: పి సత్యనారాయణ వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
HL SYND NIVAS 32519730000026	తేదీ 02.05.2016 న రూ. 30,00,000/-	తేది 30.04.2026 నాటికి రూ. 29,22,861.20/-	9.00% rate of interest at present along 2% penal int.

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 01.05.2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన బకాయి తేది 30.04.2026 నాటికి మొత్తం రూ. 29,22,861.20 ...

తేది: 05-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టపరమైన వారసులుకు డిమాండ్ నోటీసు

టు:
(1) శ్రీ అనుసూరి సాయి కుమార్ (ఋణగ్రహీత), తండ్రి: అనుసూరి రామకృష్ణ, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, డివివి రాజు స్క్వేర్, ఆనల వెంకట అప్పారావు రోడ్డు, రాజమండ్రి-533103. మరొక చిరునామా: 85-12/11, ఆల్ బ్యాంక్ కాలనీ, J K గార్డెన్స్ దగ్గర, J N రోడ్డు, రాజమండ్రి-533106.
(2) శ్రీ అనుసూరి రామకృష్ణ (సహ-ఋణగ్రహీత), తండ్రి: అనుసూరి సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 46-18-13/1, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, సాయి ఆశీర్వాద్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. G1, దానవాయిపేట, రాజమండ్రి-533103.
(3) శ్రీమతి అనుసూరి ముకుందమాల (హామీదారు), భర్త: అనుసూరి రామకృష్ణ, డోర్ నెం. 54-8-2/1, ఆనల వెంకట అప్పారావు రోడ్డు, రాజమండ్రి-533103. మరొక చిరునామా: డోర్ నెం. 46-18-13/1, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, సాయి ఆశీర్వాద్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. G1, దానవాయిపేట, రాజమండ్రి-533103.
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, రాజమండ్రి ఎ.వి. అప్పారావు రోడ్డు (13264) బ్రాంచ్ నుండి శ్రీ అనుసూరి సాయి కుమార్, తండ్రి: అనుసూరి రామకృష్ణ మరియు శ్రీ అనుసూరి రామకృష్ణ, తండ్రి: అనుసూరి సుబ్రహ్మణ్యం పొందిన ఋణ సౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం వడ్డీతో కలిపి	వడ్డీ రేటు
ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం. 32649780000035	రూ.20,28,000/- తేది: 17-09-2018	రూ. 24,13,832.89 తేది 30.04.2026 నాటికి	(RLLR + 2.10)% – presently 10.10% P.A. along with pen. int. 2%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 01.05.2026 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 24,13,832.89/- ...

... రాజమండ్రి గాంధీపురం కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లి. చేత ప్లాట్లుగా విభజించడమైనది. దానిలో ప్లాట్ నెం.70 లోని 852 చ॥గ॥ లలో ఉత్తరం వైపుగా నున్న 188.66 చ॥గ॥. హద్దులు: తూర్పు: ఈ సర్వే నెం.లో అనుసూరి రామకృష్ణ స్థలం-20 అ॥, దక్షిణం: ఈ సర్వే నెం.లో అనుసూరి రామకృష్ణ స్థలం – 47.4 అ॥, పడమర: స్థలం నెంలు. 71 & 72 – 51.9 అ॥, ఉత్తరం: 40 అ॥ వెడల్పు రోడ్డు – 57 అ॥. టైటిల్ హోల్డర్: శ్రీమతి అనుసూరి ముకుందమాల, భర్త: అనుసూరి రామ కృష్ణ.
తేది: 05-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank — ప్రాంతీయ కార్యాలయం : భీమవరం, 2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు/చట్టపరమైన వారసులుకు డిమాండ్ నోటీసు

టు:
ఋణగ్రహీత: శ్రీ సూర్య దీప్తి ఆక్వా ఫీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ దేవాన నరసింహారావు, యస్.నెం. 231/1A, తోకాడ నుండి రాధియాపాలెం రోడ్డు, కిమిడి ఫ్యాక్టరీ దగ్గర, తోకాడ, రాజానగరం మండలం 533296.
మేనేజింగ్ పార్టనర్: శ్రీ దేవాన నరసింహారావు, తండ్రి: చంద్రరావు, హెచ్.నెం. 1-185/2, ఆంధ్రా బ్యాంక్ వీధి, తోకాడ, రాజానగరం మండలం, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్- 533296.
పార్టనర్: గోలకరం దీప్తి, డి.నెం. 1-2, గోకర్ణ మట్టం, నిజాంపట్నం, గుంటూరు 522314. మరొక చిరునామా: గోలకరం దీప్తి, 4-17, రామాలయం దగ్గర, వెంకన్నపేట వీధి, రాజపురం, రంగంపేట మండలం 533294.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, కొవ్వూరు బ్రాంచ్ నుండి శ్రీ సూర్య దీప్తి ఆక్వా ఫీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ దేవాన నరసింహారావు, శ్రీ దేవాన నరసింహారావు, తండ్రి: చంద్రరావు మరియు గోలకరం దీప్తి వారు పొందిన ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ప్రస్తుత తేది నాటికి బకాయి మొత్తం వడ్డీతో	వడ్డీ రేటు
టర్మ్ లోన్ అకౌంట్ నెం. 184003931781	తేదీ 27.12.2023న రూ. 2,25,00,000/-	రూ. 1,79,11,570.92/- తేది. 08.05.2026 నాటికి	(RLLR+0.25%) per annum (At present RLLR being 8.00%) so at present 8.25% per annum along with penal interest of 2%
OD/OCC అకౌంట్ నెం. 128001585568	తేదీ 27.12.2023 న రూ. 50,00,000/-	రూ. 46,40,394.05/- తేది. 30.04.2026 నాటికి	(RLLR+0.25%) per annum (At present RLLR being 8.00%) so at present 8.25% per annum along with penal interest of 2%

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని 31-03-2026 తేదీన నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన బకాయి తేది.08.05.2026 నాటికి అకౌంట్ నెం. 184003931781 క్రింద మొత్తం రూ.1,79,11,570.92/- (అక్షరాల ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల డెబ్బై రూపాయలు మరియు తొంభై రెండు పైసలు మాత్రమే) మరియు తేది 30-04-2026 నాటికి అకౌంట్ నెం. 128001585568 ...

తేది: 14-05-2026, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్